
# నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

సోమవారం 1, డిసెంబర్ 2025 | 16 పేజీలు

## అభ్యర్థుల వివరాలను క్షుణ్ణంగా పరిశీలించాలి

### జిల్లా కలెక్టర్ హనుమంతరావు

16లో...







# సంగ్రామం

## రెండో విడత నామినేషన్లు ప్రారంభం

సూర్యాపేట జిల్లాలో 181, నల్లగొండ జిల్లాలో 282 గ్రామపంచాయతీలో నామినేషన్ల స్వీకరణ

కేంద్రాలను పరిశీలించిన కలెక్టర్లు

2లో..

- ఉమ్మడి నల్లగొండ జిల్లాలో మహిళా ఓటర్లే అధికం
- గ్రామపంచాయతీ ఎన్నికల్లో నోటా అమలు
- ప్రచారానికి శ్రీకారం చుట్టిన అభ్యర్థులు
- నోడల్ అధికారులు నియామకం
- గ్రామాల్లో వేడెక్కిన రాజకీయాలు

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)





## పత్తి కొనుగోలులో

# ప్రయివేటు దందా

14లో...

- సిసిఐ కొర్రీల తో పత్తి రైతులకు తప్పని ఇక్కట్లు
- దళారులకు దక్కుతున్న మద్దతు
- కపాస్ యాప్ తో తొలగని కర్షకుల కన్నీళ్లు

యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త :

ప్రతి ఏడాది పత్తి సీజన్ మొదలవుతూనే మార్కెట్ల దగ్గర దళారుల ట్రక్కులు ఎక్కవటం, రైతుల క్యూలు లైన్లు పెరగడం, రేట్లపై వాదోపవాదాలు మొదలవటం సహజం. అయితే ఈసారి పరిస్థితి మరింత క్లిష్టం అయ్యింది. పత్తి కొనుగోలు కేంద్రాలు ప్రారంభమవకముందే ప్రైవేటు దందా గట్టెక్కింది.

## ఎన్నికల ప్రవర్తన నియమావళి ప్రతి ఒక్కరూ పాటించాలి.

### జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్.

సూర్యాపేట, నవంబర్30, ప్రభాతవార్త:



16లో...





# పైన ధీమ..లోన గుబులు

## కులపోళ్ల ఓట్లే కీలకం

- అభ్యర్థి ఖరారుపై వీడని చిక్కుముళ్ళు
- ఉప సర్పంచ్ లకు పెరిగిన క్రేజ్
- ఎస్సీ ,ఎస్టీ స్థానాల్లో భారీగా డిమాండ్
- అనుకూలమైన వార్డులకోసం వెతుకులాటలు
- స్థానిక ఎన్నికలపై ప్రధాన పార్టీలన్నీ ఫోకస్
- బరిలో నుంచి తప్పకుంటే పరిషత్, లేదంటే ప్యాకేజీలు
- సింగిల్ నామినేషన్లే దాఖలు కావడంతో ఉమ్మడి జిల్లాలో 4 గ్రామ పంచాయతీలు ఏకగ్రీవమే

యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త :

2లో..

## సంగ్రామం

# రెండో విడత నామినేషన్లు ప్రారంభం

*ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)*

రెండవ విడత గ్రామపంచాయతీ ఎన్నికలకు సంబంధించి నామినేషన్ల స్వీకరణ ఆదివారం ప్రారంభమైంది. సూర్యాపేట జిల్లాలోని అనంతగిరి, చిలుకూరు, చివ్వెంల, కోదాడ, మోతే, మునగాల, నడిగూడెం, పెన్ పహాడ్ మండలాలలోని 181 గ్రామపంచాయతీల, 1628 వార్డు సభ్యుల స్థానాలకు నామినేషన్లను స్వీకరించారు. ఈ మేరకు 49 క్లస్టర్ గ్రామపంచాయతీలలో నామినేషన్లను స్వీకరించారు. నడిగూడెం మండలంలో 16 గ్రామపంచాయతీల సర్పంచ్ల స్థానాలకు మూడు నామినేషన్లు 148 వార్డులకు రెండు నామినేషన్లు దాఖలు అయ్యాయి. కోదాడ మండలంలో 16 సర్పంచ్ల స్థానాలకు ఆరు నామినేషన్లు, 158 వార్డుల స్థానాలకు 8 నామినేషన్లు దాఖలు అయ్యాయి. చిలుకూరు మండలంలో 17 గ్రామ పంచాయతీల సర్పంచుల స్థానాలకు నాలుగు నామినేషన్లు దాఖలయ్యాయి. మునగాల మండలంలోని 22 గ్రామ పంచాయతీల సర్పంచుల స్థానాలకు 10 నామినేషన్లు 210 వార్డుల స్థానాలకు 11 నామినేషన్లు దాఖలయ్యాయి. మోతె మండలంలో 29 గ్రామపంచాయతీ సర్పంచుల స్థానాలకు 9 నామినేషన్లు దాఖలు అయ్యాయి.నల్లగొండ జిల్లాలోని అడవిదేవులపల్లి, అనుమల, దామరచర్ల, మాడుగులపల్లి, మిర్యాలగూడ, నిడమనూరు, పెద్దవూర, తిరుమలగిరి సాగర్, త్రిపురవరం, వేములపల్లి మండలాల పరిధిలోని 282 గ్రామపంచాయతీల సర్పంచుల, 2418 వార్డు సభ్యుల స్థానాలకు నామినేషన్లను స్వీకరించారు. ఆదివారము నామినేషన్లు అభ్యర్థులు ఆశించిన స్థాయిలో వేయలేదు. నేడు పెద్ద సంఖ్యలో నామినేషన్లు దాఖలు చేసేందుకు అభ్యర్థులు సిద్ధమవుతున్నారు. మొదటి విడతలో దాఖలు చేసిన నామినేషన్లను ఆదివారం పరిశీలన చేశారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో మొదటి విడత నామినేషన్ల స్వీకరణ ముగియడంతో వివిధ పార్టీల అభ్యర్థులు ప్రచార పర్వానికి శ్రీకారం చుట్టారు. ఉపసంహరణ సమయం ఉన్నప్పటికీ ఖరారైన అభ్యర్థులు మాత్రం ప్రచారంలోకి దూసుకుపోతున్నారు. మొదటి విడతలో సూర్యాపేట జిల్లాలోని ఎనిమిది మండలాలలో, నల్లగొండ జిల్లాలోని 14 మండలాలలో నామినేషన్ల స్వీకరణ పూర్తయింది. ఈ క్రమంలో ఆయా పార్టీల నాయకులు గ్రామపంచాయతీలను ఏకగ్రీవం చేసేందుకు కసరత్తు చేస్తున్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని 12 నియోజకవర్గాలలో అధికార పార్టీ మంత్రులు, ఎమ్మెల్యేలు ఏకగ్రీవం పై దృష్టి సారించారు. ఏకగ్రీవమైన పంచాయతీలకు 10 లక్షల రూపాయలు నజరానా ఇస్తారు. గత ప్రభుత్వము ఏకగ్రీవ పంచాయతీలకు నజరానా ఇస్తామని చిల్లిగవ్వ కూడా ఇవ్వలేదు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం గ్రామ పంచాయతీలను ఏకగ్రీవం చేసేందుకు కృషి చేస్తుంది. 2019 సంవత్సరంలో గ్రామపంచాయతీ ఎన్నికలు జరిగినప్పుడు సూర్యాపేట జిల్లాలో 475 గ్రామాలకు గాను 54 గ్రామపంచాయతీల సర్పంచులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నల్లగొండ జిల్లాలో 844 గ్రామ పంచాయతీలు ఉండగా 15 గ్రామ పంచాయతీల సర్పంచులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గత ప్రభుత్వ మాత్రం ఎలాంటి ప్రోత్సాహకాలు అందించలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా ఏకగ్రీవ పంచాయతీలకు ఇవ్వాల్సిన నజరానా మంజూరు చేయలేదు. కాగా ఉమ్మడి నల్లగొండ జిల్లాలో మహిళా ఓటర్లే అధికంగా ఉన్నారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 23,00,561 మంది గ్రామీణ ఓటర్లు ఉండగా వీరిలో పురుషులు 11,36,180 మంది ఓటర్లు, మహిళలు 11,64,300 మంది ఓటర్లు ఇతరులు 81 మంది ఉన్నారు. పురుషులకంటే మహిళలు 28,120 మంది ఓటర్లు అధికంగా ఉన్నారు. పంచాయతీ ఎన్నికల పర్యవేక్షణకు నోడల్ అధికారులను కూడా ఉమ్మడి నల్గొండ జిల్లా వ్యాప్తంగా నియమించారు. భద్రత, వ్యక్తిగత సంక్షేమం, సంక్షేమం, నివేదికల సమర్పణ, హెల్ప్ లైన్ ఫిర్యాదులు, మీడియా కమ్యూనికేషన్, బ్యాలెట్ పేపర్లు, పరిశీలకులు, వ్యయ పర్యవేక్షణ, ఎం సీసీ ఖర్చుల ఖాతాలు, సామాగ్రి నిర్వహణ, శిక్షణ, రవాణా, బ్యాలెట్ బాక్సులు, మానవ శక్తి నిర్వహణ కు సంబంధించి నోడల్ అధికారులను నియమించారు. జిల్లాస్థాయిలో ఎన్నికలకు సంబంధించి వివిధ కార్యక్రమాలు వీరు నిర్వహించేలా ఎన్నికల సంఘం ఆదేశాలు జారీ చేసింది. ఇది ఇలా ఉండగా గ్రామపంచాయతీ ఎన్నికలలో 50 శాతం రిజర్వేషన్లు మించకుండా ఉండాలని నిబంధన ఉండటంతో ఎస్సీ, ఎస్టీ, బీసీలకు 50!! లోపు రిజర్వేషన్లు కల్పించారు. ఇందులో 100!! ఎస్టీ ఓటర్లు ఉన్న గ్రామాల్లో వారికే కేటాయించాలని సూచించడంతో ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా ఎస్టీలకే అధిక రిజర్వేషన్లు దక్కాయి. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 1782 గ్రామపంచాయతీలు ఉండగా ఎస్సీలకు 318, బీసీలకు 309 స్థానాలు రిజర్వ్ చేయగా ఎస్టీలకు 352 స్థానాలను రిజర్వ్ చేశారు. మిగిలిన 803 స్థానాలు జనరల్ కేటగిరీలో ఉన్నాయి. మొత్తం స్థానాల్లో 818 గ్రామాలు మహిళలకు కేటాయించారు. ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు పైసలు ఖర్చు పెట్టేందుకు వెనుకంజ వేసే పరిస్థితి కనిపించడం లేదు. పోరులోకి దిగిన తర్వాత వెనకకి వస్తే బాగుండదని ఉద్దేశంతో ముందుకు సాగుతున్నారు. నామినేషన్ల ఉపసంహరణ ముగిసిన తర్వాత ప్రచార గడువు కేవలము వారం రోజుల లోపు ఉంది. ఈ క్రమంలో విస్తృతంగా ప్రచారం చేపట్టి ఓట్లు దండుకునే పనిలో వివిధ పార్టీల అభ్యర్థులు వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నారు. నల్లగొండ జిల్లాలో 869 గ్రామపంచాయతీలు 7494 వార్డులు ఉన్నాయి. సూర్యాపేట జిల్లాలో 486 గ్రామపంచాయతీలు 4388 వార్డులు ఉన్నాయి. యాదాద్రి భువనగిరి జిల్లాలో 427 గ్రామపంచాయతీలు 3,704 వార్డులు ఉన్నాయి. వీటన్నింటికీ మూడు దశల్లో ఎన్నికలు జరుగుతున్నాయి. పోటీ చేసే అభ్యర్థులు పైసలను సిద్ధం చేసుకుంటున్నారు. అభ్యర్థులు అనుకున్న దానికంటే అంచనా పెరగడంతో ఆందోళన చెందుతున్నారు. గెలుపే లక్ష్యంగా ముందుకు సాగుతున్నారు. గ్రామాల్లో ఎన్నికల వాతావరణం రోజుకు వేడెక్కుతుంది. మొదటి విడతలో దాదాపు అభ్యర్థులు ఖరారయ్యారు. ఈ క్రమంలోనే ప్రచార రంగంలోకి దిగుతున్నారు. సర్పంచులుగా పోటీ చేసే అభ్యర్థులు ప్రజలకు హామీలు ఇస్తున్నారు. గెలిపిస్తే సమస్యలన్నీ పరిష్కరించడంతోపాటు ముందుగానే పలు రకాల హామీలు ఇస్తున్నారు. గ్రామపంచాయతీ ఎన్నికల్లో కూడా నోటా అమలుకు శ్రీకారం చుట్టారు. ఎన్నికల సంఘం ఈవీఎంలలో నోట బటన్ అమర్చిన తర్వాత మొదటిసారి ఢిల్లీ, రాజస్థాన్, మిజోరాం, చత్తీస్గఢ్, మధ్యప్రదేశ్ శాసనసభ ఎన్నికల్లో నోటా అమలు చేశారు. అప్పటినుంచి ప్రతి ఎన్నికల్లో నోటా ఉంటుంది. రాష్ట్ర పంచాయతీరాజ్ సంస్థలలో నియమావళి లో కూడా దీన్ని పొందుపరిచారు. బ్యాలెట్ విధానంలో జరిగే పంచాయతీ ఎన్నికల్లో బ్యాలెట్ పత్రంలో చివరి చిహ్నం నోటా ఉంటుంది. పోటీలో ఉన్న అభ్యర్థులు నచ్చకపోతే దీని మీద స్వస్తిక ముద్ర వేయాలని అంతేకానీ పోలింగ్కు దూరంగా ఉండవద్దని ఎన్నికల సంఘం అంటుంది. గ్రామాల్లో ఉండకుండా వలస వెళ్లిన ఓటర్లను కూడా పోలింగ్ రోజున తీసుకొచ్చే ప్రణాళికలను పోటీ చేసే అభ్యర్థులు సిద్ధం చేసుకుంటున్నారు. అందుకు ప్రత్యేకంగా కొంతమందికి బాధ్యతలు అప్పగించి పోలింగ్కు రప్పించే విధంగా చర్యలు తీసుకుంటున్నారు. ఇక మొదటి విడత నామినేషన్ల ఉపసంహరణ డిసెంబర్ మూడున జరుగుతుంది. డిసెంబర్ 11న మొదటి విడత పోలింగ్ నిర్వహిస్తారు. డిసెంబర్ 3 తర్వాత మొదటి విడత ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు తమ ప్రచారాన్ని మరింత ఉధృతం చేయనున్నారు. రెండో విడత నామినేషన్ల ఉపసంహరణ డిసెంబర్ 6న జరుగుతుంది. డిసెంబర్ 14న పోలింగ్ నిర్వహిస్తారు. డిసెంబర్ 6 తర్వాత రెండో విడత ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు ప్రచారాన్ని మరింత ఉతృతం చేసేందుకు ప్రణాళికను రూపొందించుకుంటున్నారు. మూడో విడత నామినేషన్ల ఉపసంహరణ డిసెంబర్ 9న జరుగుతుంది. ఆ తర్వాత పోటీ చేసే అభ్యర్థులు ప్రచారాన్ని ముమ్మరం చేయనున్నారు. మూడో విడత పోలింగ్ డిసెంబర్ 17న జరుగుతుంది. పోలింగ్ కేంద్రాలను సిద్ధం చేశారు. సమస్యాత్మక గ్రామాలపై ప్రత్యేక దృష్టి సారించారు. సదరు గ్రామాలలో అదనపు పోలీసు బలగాలను బందోబస్తు కింద ఏర్పాటు చేసి ప్రశాంతంగా ఎన్నికలు జరిగేలా పోలీస్ శాఖ చర్యలు తీసుకుంటుంది. ఈ మేరకు ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా ఎస్పీల ఆధ్వర్యంలో సమస్యాత్మక గ్రామాల్లో ప్రత్యేక నిఘా ఉంచారు. పోలింగ్ కేంద్రాల్లో అన్ని సౌకర్యాలను కల్పిస్తున్నారు. జిల్లాలోని ఇమాంపేట, మునగాల, నడిగూడెం గ్రామపంచాయతీ కార్యాలయాలలో నామినేషన్ల స్వీకరణ కేంద్రాలను ఆదివారం కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ పరిశీలించారు. జిల్లాలో రెండో విడతలు 181 గ్రామపంచాయతీలు 1628 వార్డు సభ్యులకు నామినేషన్లను స్వీకరిస్తున్నట్లు ఇందుకుగాను 49 నామినేషన్ల స్వీకరణ కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళిని పకడ్బందీగా అమలు చేయాలని సూచించారు. ఎన్నికలు ప్రశాంతంగా జరిగే విధంగా ప్రజలు సహకరించాలని నల్గొండ జిల్లా ఎస్పీ శరత్చంద్ర పవర్ అన్నారు. చిట్యాల పోలీస్ స్టేషన్ పరిధిలోని గుండ్రంపల్లి, సుంకనేపల్లి, ఏపూరి గ్రామాల లో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఓటర్లను ప్రలోభాలకు గురి చేయవద్దని సూచించారు. గ్రామాల్లో డబ్బు మద్యం బహుమతులు పంపిణీ చేయవద్దని ప్రశాంత వాతావరణంలో ప్రజలు ఓటు హక్కు వినియోగించుకునేందుకు సహకరించాలన్నారు. ఎన్నికల నిబంధనలు ఉల్లంఘిస్తే డయల్ 100 కు సమాచారం ఇవ్వాలన్నారు.

జిల్లాలోని గ్రామపంచాయతీల ఎన్నికలకు సంబంధించి రెండో విడతలో 8 మండలాల పరిధిలోని 181 గ్రామపంచాయతీలలో సర్పంచుల స్థానాలకు 67 నామినేషన్లు దాఖలయ్యాయి. చిలుకూరు మండలంలో 16 గ్రామ పంచాయతీలకు 4 నామినేషన్లు, కోదాడ మండలంలో 16 గ్రామ పంచాయతీలకు ఆరు నామినేషన్లు, అనంతగిరి మండలంలో 20 గ్రామాల్లో ఏడు నామినేషన్లు, మునగాల మండలంలో 22 గ్రామాల్లో 10 నామినేషన్లు, నడిగూడ మండలంలో 16 గ్రామాల్లో మూడు నామినేషన్లు, మోతే మండలంలో 29 గ్రామాల్లో 9 నామినేషన్లు, చివ్వెంల మండలంలో 32 గ్రామాల్లో 15 నామినేషన్లు, పెన్పాడు మండలంలో 29 గ్రామాల్లో 13 నామినేషన్లు మొత్తంగా 67 నామినేషన్లు సర్పంచుల స్థానాలకు దాఖలు అయ్యాయి. అదేవిధంగా 8 మండలాల్లోని 181 గ్రామాల్లో 1628 వార్డులు ఉన్నాయి. ఈ వార్డుల స్థానాలకు 38 నామినేషన్లు దాఖలు చేశారు.

## పైన ధీమా ...లోన గుబులు

# కులపోళ్లఓట్లే కీలకం

*యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త :*

గ్రామ పంచాయతీ ఎన్నికలసమయందగ్గరపడుతుండటంతో ఉమ్మడి నల్గొండ జిల్లాలో రాజకీయ వాతావరణం వేడెక్కింది. పర్యవసానంగా గ్రామాల్లో కులపోళ్ల ఆధిపత్యం మరోసారి తలెత్తింది. బయటకు పార్టీలన్నీ ఎన్నికలు పార్టీరహితమైనవేనని చెప్పుకున్నా,లోపల మాత్రం కుల లెక్కలు, సమీకరణాలు, వర్గీకరణలు, గుప్పుమంటున్న అంతర్గత రాజకీయం తెరపైకి వస్తోంది. రిజర్వేషన్లు అనుకూలంగా రాకపోవడంతో ఉమ్మడి నల్లగొండ జిల్లా పరిధిలోని యాదాద్రి భువనగిరి నల్గొండ సూర్యాపేట జిల్లాల పరిధిలోని అనేక గ్రామపంచాయతీల్లో కనీసం ఎస్సీ ఎస్టీ స్థానాలకు కేటాయించిన గ్రామాల్లో అనుకూలమైన వార్డు స్థానాల్లో పోటీ చేసి ఉప సర్పంచ్ పదవులను దక్కించుకోవడానికి కటోర శ్రమ చేస్తున్న దృశ్యాలు కొట్టొచ్చినట్లు క్షేత్రస్థాయిలో కనిపిస్తున్నాయి. ఒకే పార్టీ నుంచి కొన్ని గ్రామాల్లో ఇద్దరు ,ముగ్గురు అభ్యర్థులు పోటీ పడుతుండడంతో బుజ్జగింపులకు ఒకవైపు ప్రయత్నిస్తూనే మరోవైపు బరిలో నుంచి తప్పుకుంటే వచ్చే మండల పరిషత్ ,జిల్లా పరిషత్ ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం కల్పిస్తామని, అలా కుదరదు అంటే ప్యాకేజీలు ఇచ్చి పోటి నుంచి తప్పించే ప్రయత్నాలు కొనసాగుతున్నాయి.

**ఉప సర్పంచ్ పదవులకే పెరిగిన క్రేజ్..**

ఈసారి గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ఉప సర్పంచ్ పదవికి ఊహించని డిమాండ్ పెరిగింది. సర్పంచ్ పదవికి కుల సమీకరణాలు ఎవరికి అనుగుణంగా ఉన్నాయో అంచనా వేసుకున్న పలువురు యువ నాయకులు, వర్గ నాయకులు ఉప సర్పంచ్ గానే సరైన స్థానం సాధించవచ్చని భావిస్తున్నారు. ఎన్నికల అనంతరం గ్రామ పాలనలో కీలక పాత్ర, నిధుల వినియోగం, నిర్ణయాధికారం వంటి అంశాలు ఉప సర్పంచ్ పోస్టుకు విలువను పెంచాయి. రిజర్వేషన్ పరిస్థితులు తమకు అనుకూలంగా కలిసి రాకపోవడంతో తమకు అనుకూలంగా ఉన్న వార్డు స్థానాల నుంచి తొలుత వార్డు సభ్యునిగా ఎన్నికై ఉపసర్పంచ్ పదవిని కైవాసం చేసుకొని పంచాయతీ పాలనలో చక్రం తిప్పేందుకు కొన్ని గ్రామాల్లో విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారు.

**ఎస్సీ,ఎస్టీ రిజర్వేషన్లున్న గ్రామపంచాయతీలో వార్డు ఎన్నికలకు భారీ డిమాండ్..**

ఈసారి రొటేషన్ కారణంగా పలుచోట్ల ఎస్సీ, ఎస్టీ వార్డులు మార్పుకు గురవడంతో ఆ కేటగిరీల్లో అభ్యర్థుల పోటీ భారీగా పెరిగింది. గతంలో అవకాశం రాని చాలా మంది నాయకులు ఇప్పుడు రంగంలోకి దిగడంతోసామాజిక వర్గాల మధ్య పోటీ,గ్రామ పెద్దలతో చర్చలు, ఒప్పందాలు,తెర వెనక బేరసారాలుఅన్నీ పెరిగిపోయాయి. సర్పంచ్ గా పోటీ చేయాలనుకునే అభ్యర్థులకు రిజర్వేషన్లు కలిసి రాకపోవడంతో ఉప సర్పంచ్ స్థానాలపై దృష్టి సారించిన నాయకులు అనుకూల వార్డుల కోసం వెతుకులాటలు ప్రారంభించి నామినేషన్లను దాఖలు చేస్తున్నారు.కొంతమంది అభ్యర్థులు తమ సొంత వాడ కంటే సమీకరణాలు సానుకూలంగా ఉన్న మరో వార్డును టార్గెట్ చేస్తున్నారు. మరికొందరు కుటుంబ సభ్యులను వేర్వేరు వార్డుల్లో పోటీకి దింపి కనీసం ఒక పదవి దక్కించే ప్రయత్నంలో ఉన్నారు.అందుకోసంకుల గణాంకాలు,గత విడత ఓటు లెక్కలు,గ్రామ పెద్దలతో కమిట్మెంట్లుఅన్నీ జరుగుతున్నాయి.

**ప్రధాన పార్టీలన్నీ ఫోకస్..**


బరిలో ఉండాలా? ఉండకూడదా?పార్టీలకు ఈ ఎన్నికలు ప్రత్యక్షంగా ఉండకపోయినా, భవిష్యత్తు అసెంబ్లీ,పార్లమెంట్ సమీకరణలకు గ్రామ స్థాయి నెట్వర్క్ బలపర్చే అవకాశం ఇవే. అందుకే అన్ని పార్టీలు తమ వర్గాలను ఏకం చేస్తూ ఎవరిని నిలబెట్టాలి,ఎవరిని తప్పించాలి,ఏ గ్రామంలో ఏ వర్గానికి టికెట్మద్దతు ఇస్తే ప్రయోజనంఅనేదానిపై లోతైన వ్యూహాలు రచిస్తున్నాయి.

**బరిలో నుంచి తప్పుకుంటే పరిషత్.. లేదంటే ప్యాకేజీలు!..**

కొన్ని గ్రామాల్లో బరిలో నుంచి తప్పుకునే అభ్యర్థులకు సర్దుబాటుఖిపేరుతో ప్యాకేజీలు కూడా ఆఫర్ అవుతున్నాయనేది ఓపెన్ సీక్రెట్.నువ్వు తప్పుకుంటే నీ పనులు చూసుకుంటాం, వచ్చే మండల జిల్లా పరిషత్ ఎన్నికల్లో పోటీ చేయడానికి అవకాశాలు కల్పిస్తామంటూ ఆయా పార్టీల అగ్రనేతలు రంగంలోకి దిగి ప్రస్తుతం పార్టీలో సర్పంచి వార్డు స్థానాలకు పోటీ చేసిన అభ్యర్థులను విరమించేందుకు ఇప్పటికే చర్చలు ప్రారంభించారు.ఈ కార్యకలాపాలు ఎన్నికల రాజకీయాలకు మరింత రంగులు అద్దుతున్నాయి.

**సింగిల్ నామినేషన్లతో 4 పంచాయతీలు ఏకగ్రీవం...**

ఉమ్మడి నల్గొండ జిల్లాలో ఇప్పటికే నాలుగు పంచాయతీల్లో సర్పంచ్, వార్డు సభ్యుల పదవులకు ఒక్కో నామినేషన్ మాత్రమే రావడంతో అవి ఏకగ్రీవంగా ప్రకటించబోతున్నాయి. మరికొన్ని గ్రామాల్లో కూడా ఒత్తిడి,సర్దుబాట్లు కొనసాగుతున్నాయి. స్థానిక పెద్దలు గ్రామాభివృద్ధి పేరిట ఏకగ్రీవాలను ప్రోత్సహిస్తుండగా, ప్రతిపక్ష వర్గాలు మాత్రం ఇది ప్రజాస్వామ్యానికి మంచికాదనిఅభిప్రాయపడుతున్నాయి. ఇదిలా ఉండగా యాదాద్రి భువనగిరి జిల్లా బొమ్మలరామారం మండలంలోని లక్ష్మీ తండా గ్రామ పంచాయతీలో సర్పంచ్ గా ధీరావత్ బిక్షపతి అనే అభ్యర్థి ఒక్కరే నామినేషన్ దాఖలు చేయడంతో ఆయన ఎన్నిక ఏకగ్రీవం కానున్నది. అలాగే అదే మండలంలోని రామస్వామి తండ గ్రామపంచాయతీలో ధీరవత్ సునీత అనే అభ్యర్థి ఒక్కరు మాత్రమే నామినేషన్ దాఖలు చేయడంతో ఇక్కడ కూడా సర్పంచి ఎన్నిక ఏకగ్రీవం కానున్నది. నల్గొండ జిల్లా కనగల్ మండలం తేలకంటి గూడెం సర్పంచ్ గా బైరు నాగమణి, నార్కట్ పల్లి మండలం దాసరి గూడెం గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా సింగిల్ నామినేషన్ లే దాఖలు కావడంతో సర్పంచ్ స్థానాలు ఏకగ్రీవం కానున్నాయి.



# ఆర్యవైశ్య వెంకటాపురం నూతన మండల కమిటీ ఎన్నిక



**వెంకటాపురం అర్బన్ ప్రభాతవార్త:** ములుగు జిల్లా ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో వెంకటాపురం మండల నూతన కమిటీ నీ ఎన్నుకున్నారు అధ్యక్ష కార్యదర్శులు కోశాధికారులను మండల కమిటీ నీ ఎన్నుకున్నారు ముఖ్యఅతిథులు గా ములుగు జిల్లా ఆర్యవైశ్య మహాసభ గౌరవ అధ్యక్షులు సిద్ధం శెట్టి శ్రీనివాసరావు వర్కింగ్ ప్రెసిడెంట్ సిద్ధంశెట్టి లక్ష్మణరావు ..ములుగు జిల్లా మహాసభ ప్రధాన కార్యదర్శి అనంతుల కృష్ణమూర్తి మాడిశెట్టి రాజమౌళి నూతన కమిటీని ఎన్నుకున్నారు మండల అధ్యక్షుడుగా వేల్పూరి లక్ష్మీనారాయణ గారు, ప్రధాన కార్యదర్శి మడుగురి శ్రీనివాస్, కోశాధికారి గా ఎల్లంకి శ్రీనివాస్ రావు, ఉపాధ్యక్షులుగా బచ్చు రవి చందర్, కార్యదర్శి గా తాటి పెళ్లి రాజన్న, మోదాల సంతోష్ ,సహాయ కార్యదర్శి గా అనంతుల సంతోష్, వర్కింగ్ ప్రెసిడెంట్గా సంక హేమసుందర్, ప్రచార కార్యదర్శిగా సోమా చంద్ర శేఖర్, ల తో పాటు పలువురి కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు. మహిళా కమిటీ మహిళ కమిటీని సైతం ఎన్నుకున్నారు అధ్యక్ష కార్యదర్శులు గా బచ్చు జోష్న, మడుగురి సుమతి, కోశాధికారి గా కోట విజయలక్ష్మి, సహాయ కార్యదర్శులుగా, నాళ్ళ.రూప, మిట్టపల్లి రేఖ, ప్రచార కార్య దర్శి గా సంక విమల, ఉపాధ్యాయులు గా కలకోట రమాదేవి, వర్కింగ్ ప్రెసిడెంట్ వేల్పూరీ నళిని, తో పాటు కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు ఈ కార్యక్రమానికి జిల్లా సభ్యులు బచ్చు పూర్ణ చందర్ వేల్పూర్ శ్రీనివాస్ మరియు కమిటీ సభ్యులు సంక శశి కొలిపాక రాజేష్ వేల్పూరి రవి దర్శి వెంకటేష్ దర్శి శ్రీనివాస్ సంక హేమ సుందర్ ఎల్లంకి శ్యామ్ అనంతుల సంతోష్ కలకోట సంతోష్ రాజన్న మాదాల సంతోష్ మణుగూరు సత్యం గారు కోట మల్లికార్జున్ వాజేడు మండలం అధ్యక్షులు మిర్యాల రమణయ్య బచ్చు సత్యనారాయణ బచ్చు నాగరాజు మరియు ఆర్యవైశ్య మహిళలు పాల్గొన్నారు

## సర్పంచ్ ఎన్నికలలో ఆదివాసి యువత బరిలో నిలవాలి

### జి ఎస్ పి రాష్ట్ర కార్యదర్శి పూనెం సాయి.



**వెంకటాపురం అర్బన్ ప్రభాతవార్త:** ఆదివారం నాడు వెంకటాపురం మండలం కొమరం భీం కాలనీలో ఆదివాసీల సమీక్ష సమావేశం లక్ష్మయ్య అధ్యక్షతన ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో జి ఎస్ పి రాష్ట్ర కార్యదర్శి పూనెం సాయి దొర మాట్లాడుతూ స్థానిక సర్పంచ్ ఎన్నికలలో ఆదివాసి యువతే బరిలో నిలవాలని ఆదివాసి యువతకు ఈ సందర్భంగా పిలుపు నిచ్చారు. రాజకీయ పార్టీల మాయ మాటలు నమ్మి 70 ఏళ్లుగా ఆదివాసీలు మోసపోతూనే ఉన్నారని ఆయన మండిపడ్డారు. 1976 సంవత్సరంలో ఓటు బ్యాంకు కోసం లంబాడీలను ఎస్టీ జాబితాలో కలిపి ఆదివాసీలకు తీరని అన్యాయం చేసిన కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేయాలా? లేక పోతే గత ప్రభుత్వం (బి ఆర్ ఎస్) పార్టీ ఏకంగా గిరిజనేతరుల 9 కులాలను ఎస్టీ జాబితాలో కలుపుతామని కెసిఆర్ అసెంబ్లీ తీర్మానం చేసిన బిఆర్ఎస్ పార్టీ కి ఓట్లు వేయాలా? అని ఆయన రాజకీయ పార్టీలను సూటిగా ప్రశ్నించారు.గత ప్రభుత్వం బిఆర్ ఎస్ ఉన్నప్పుడు ఎస్టీ జాబితా లో 9 కులాలను కలుపుతామని తీర్మానం చేసిన తీర్మాణాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు.అందుకే రాజకీయ పార్టీలకు వ్యతిరేకంగా స్వతంత్ర అభ్యర్థులుగా సర్పంచ్ ఎన్నిక లో ఆదివాసి యువత బరిలో నిలవాలని ఆయన అన్నారు.ఎస్టీ జాబితా నుండి లంబాడీలను తొలగిస్తామని రాజకీయ పార్టీల మేనిఫెస్టో చేర్చాలని ఆయన డిమాండ్ చేశారు. కొమరం భీం కాలనీ ఆదివాసీల భూ సమస్యను తక్షణమే పరిష్కరించాలని లేదంటే రాజకీయ పార్టీలను బహిష్కరిస్తామని ఆయన హెచ్చరించారు. ఈ సమావేశంలో తాటి రాజేష్, గోపి, మంగయ్య, భీమయ్య.తదితరులు పాల్గొన్నారు

## నర్సయ్య నివాళులర్పించిన జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు

### కాకులమర్రి లక్ష్మణ్ బాబు.



**మంగపేట నవంబర్ 30, ప్రభాతవార్త.** మంగపేట మండలంలోని మల్లూరు గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు అల్లే జనార్ధన్ తండ్రి అల్లి నరసయ్య ఆకస్మాత్తుగా మరణించగా అల్లే జనార్దన్ కుటుంబాన్ని పరామర్శించి నరసయ్య పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించి వారి ఆత్మ శాంతి చేకూరాలని లక్ష్మణ్ బాబు భగవంతుని ప్రార్థించారు. జనార్దన్ కుటుంబాన్ని ఓదార్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు తాటి కృష్ణయ్య, ఎండి వాలిబాబా, కోనేరు నాగేష్, తుమ్మ మల్లారెడ్డి, పూజారి శ్రీనివాస్, నుతనకంటి ముకుందం, కోరం నరసింహులు,యలవర్తి శ్రీనివాసరావు,కొండూరి నరేష్ వేలమదాసుల నరేష్ నూతనకంటి చందు తదితర బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు.

## నేటి ప్రజావాణి కార్యక్రమం రద్దు

### జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.

**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త.** ములుగు జిల్లాలో గ్రామ పంచాయతీ ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులో ఉన్న నేపథ్యంలో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్య క్రమం రద్దు చేయడం జరుగు తుందని, గ్రామ పంచాయతీ ఎన్నికలు పూర్తయ్యే వరకు ప్రజావాణి కార్యక్రమం నిర్వ హించడం జరగదని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ఒక ప్రకటనలో తెలిపారు.ఈ విషయాన్ని జిల్లాలోని ప్రజలంతా గమనించి సహకరించాలని ఆయన ఆ ప్రకటనలో పేర్కొన్నారు.ఎన్నికల కోడ్ ముగిసిన తర్వాత ప్రజావాణి కార్యక్రమాన్ని యధావిధిగా కొనసాగిస్తామని వెల్లడించారు.

## ప్రజా సేవలో మేము సైతం.

### విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు జ్వాల ట్రస్ట్ బాటలు.

### పాఠశాల విద్యార్థులకు బూట్లు,స్కూల్ బ్యాగులు అందజేత.

**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త.** విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు జ్వాల చారిటబుల్ ట్రస్ట్ బాటలు వేసేందుకు అనేక కార్యక్రమాలు చేపడు తోంది. అణగారిన వర్గా ల పేదలకు సేవ చేయాలనే ఉద్దేశంతో ఏర్పాటైన జ్వాలా చారిటబుల్ ట్రస్ట్ ఎన్నో సేవా కార్యక్రమాలకు పెట్టింది పేరు. ఈ క్రమంలో ములుగు జిల్లా కేంద్రంలోని సిఎస్ఐ ఎడేడ్ పాఠశాలలో విద్యార్థులకు అవసరమైన బూట్లు స్కూల్ బ్యాగులను బిస్కెట్లు పెన్నులు పెన్సిల్లు ఉచితంగా పంపిణీ చేశారు.నిరుపేద కుటుంబాలకు చెందిన పిల్లలు చదువుకున్న పాఠశాలలో పంపిణీ చేశారు.జ్వాలా ట్రస్ట్ చేపడుతున్న కార్యక్రమాలను పాఠశాల ప్రధానోపాధ్యాయులు బలరాం అభినందించారు ఈ కార్యక్రమంలో జ్వాలా చారిటబుల్ ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో పదుచూరి మోహన్ చౌదరి ఉదయగిరి సహకారంతో విద్యార్థులకు వస్తువులను అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జ్వాలా ట్రస్ట్ చైర్మన్ కొడెల నరేష్ ప్రధాన కార్యదర్శి మునిగాలా రాకేష్ ,తేజస్విని,గౌరవసలహాదారు కోలగట్ల నరేష్ రెడ్డి, నరేష్,ఉపాధ్యాయులు రమేష్,రతన్ కుమార్ పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

## సైబర్ క్రైమ్ కేసులో 18 మందికి నోటీసులు

### సైబర్ క్రైమ్ కు అడ్డాగా మారిన వల్లాపురం, సిరిపురం గ్రామాలు విచారణ కొనసాగిస్తున్న పోలీసులు

**నడిగూడెం, నవంబర్ 30, ప్రభాతవార్త :** ఉన్నత చదువులు చదువుకునేందుకు మంచి అవకాశాలు ఉన్నప్పటికీ తప్పుడు మార్గంలో తేలిక పద్ధతిలో డబ్బులు సంపాదించేందుకు యువత పెడ మార్గాలను అవలంబిస్తుంది. పోలీస్ శాఖ ఆధ్వర్యంలో సైబర్ క్రైమ్స్ నిర్మూలనలో భాగంగా ఎన్నో అవేర్నెస్ కార్యక్రమాలను నిర్వహిస్తూ ఒకవైపు యువతను మరోవైపు ప్రజలను చైతన్య పరుస్తున్నప్పటికీ సైబర్ క్రైమ్స్ జరుగుతూనే ఉన్నాయి. పోలీస్ శాఖ వీటి నియంత్రణపై ఉక్కు పాదం మోపుతుంది. ఈ నేపథ్యంలోనే నడిగూడెం మండలంలో సైబర్ క్రైమ్స్ చోటు చేసుకున్న విషయం ఆలస్యంగా వెలుగు చూసింది. మండలంలోని వల్లాపురం, సిరిపురం గ్రామాలు సైబర్ క్రైమ్స్ కు అడ్డాగా మారాయి. స్థానిక పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఈ క్రైమ్ స్కూల్ సంబంధించి పలు ఆసక్తికరమైన విషయాలు బహిర్గతమవుతున్నాయి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని విశాఖపట్నం గాజువాక కు చెందిన చాగంటి సత్యనారాయణ కు మండలంలోని వల్లాపురం గ్రామానికి చెందిన కొప్పెర విష్ణువర్ధన్, సారగండ్ల కృష్ణయ్యలు ఉద్యోగం ఆశ చూపి టెలిగ్రామ్ ద్వారా లింకు పంపారు. ఆ తర్వాత సత్యనారాయణ నుండి వారు బ్యాంకు వివరాలను సేకరించారు. ఇరువురు నిందితులు సత్యనారాయణ బ్యాంకు అకౌంట్ నుంచి కొంత మొత్తంలో పైకాన్ని కొల్లగొట్టారు. బాధితుడు విశాఖపట్నం సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో ఒక్కటొక్కటిగా వెలుగు చూశాయి. అదేవిధంగా మండలంలోని వల్లాపురం, సిరిపురం గ్రామానికి చెందిన 18 మంది యువకులు భారతదేశంలోని పలు రాష్ట్రాలకు చెందిన వ్యక్తుల అకౌంట్ల నుండి కొంత మొత్తంలో డబ్బును కొల్లగొట్టిన విషయాన్ని స్థానిక పోలీసులు తెలిపారు. ట్రేనింగు పేరుతో, ఉద్యోగ , ఉపాధి అవకాశాలు కల్పిస్తామని, ఇన్వెస్ట్మెంట్ చేయమని, షేర్ మార్కెట్లో భాగస్వామ్యం కావాలని మోసపు మాటలు చెప్పి బాధితుల అకౌంట్ల నుండి డబ్బులను కొల్లగొట్టారు. ఆంధ్రప్రదేశ్, గుజరాత్, పశ్చిమ బెంగాల్, కర్ణాటక, ఢిల్లీ, తెలంగాణ రాష్ట్రంలోని వరంగల్, అండమాన్ నికోబార్ దీవుల కు చెందిన పలువురు వ్యక్తుల నుండి మండలంలోని 18 మంది డబ్బులు కొల్లగొట్టిన విషయం బహిర్గతం కావడంతో ఆయా రాష్ట్రాల నుండి సైబర్ క్రైమ్ పోలీసులు సమన్వయ పోర్టల్ ద్వారా నోటీసులు పంపడంతో నడిగూడెం పోలీసులు 18 మంది సైబర్ క్రైమ్ కు పాల్పడ్డ నిందితులకు నోటీసులు అందజేశారు. ఈ నిందితుల్లో 14 మంది వల్లాపురం గ్రామానికి చెందిన వారు కాగా మరో నలుగురు సిరిపురం గ్రామానికి చెందిన వారిగా స్థానిక పోలీసులు గుర్తించి నోటీసులు జారీ చేశారు. జిల్లా వ్యాప్తంగా ఈ విషయము చర్చనీయాంశం కావడంతో పోలీస్ శాఖ ఫోకస్ పెట్టింది. విచారణ కొనసాగిస్తుంది. జిల్లా పోలీస్ ఉన్నతాధికారులు కూడా సైబర్ క్రైమ్స్ కు పాల్పడుతున్న వారి పట్ల కఠినంగా వ్యవహరిస్తున్నారు. చట్టపరంగా చర్యలు తీసుకుంటున్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచిస్తున్నారు. సైబర్ మోసగాళ్ల పట్ల అత్యంత జాగ్రత్తగా ఉండాలని చైతన్య పరుస్తున్నారు. నడిగూడెం మండల పోలీసులు మరింత అలర్ట్ అయ్యారు.

## కేజీబీవీని సందర్శించిన ఎంఈఓ

**కట్టంగూర్, నవంబర్ 30, ప్రభాతవార్త,**



స్థానిక కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయాన్ని ఆదివారం కట్టంగూర్ మండల విద్యాధికారి అంబటి అంజయ్య సందర్శించారు. ఈ సందర్భంగా మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేశారు. విద్యార్థులకు అందిస్తున్న ఆహార పదార్థాలలో నాణ్యత ప్రమాణాలను పాటించాలని తాజా భోజనం అందించాలని సిబ్బందికి సూచించారు. మెనూ ప్రకారంగా ఆహార పదార్థాలను విద్యార్థులకు వడ్డించాలని వంట పాత్రను క్రమం తప్పకుండా శుభ్రం చేసుకోవాలని, వంట పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. పదవ తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులను నిర్వహించాలని, సిలబస్ ను పూర్తి చేసి రివిజన్ తరగతులను నిర్వహించాలని, 100 ఫలితాలు సాధించే దిశగా ఇప్పటినుండే ప్రణాళిక బద్ధంగా కృషి చేయాలని కోరారు.

# మండలంలో 5 నామినేషన్లు దాఖలు



**నడిగూడెం, నవంబర్ 30, ప్రభాతవార్త:**

మండలంలో గ్రామ పంచాయతీ ఎన్నికలకు సంబంధించి ఆదివారం ఐదు నామినేషన్లు దాఖలైనట్లు ఎంపీడీవో మల్సూర్ నాయక్ తెలిపారు. 16 గ్రామ పంచాయతీలకు గాను వేణుగోపాలపురం గ్రామపంచాయతీ సర్పంచ్ కి ఒక నామినేషన్, చెన్నకేశవపురం గ్రామపంచాయతీ సర్పంచ్ కి ఒక నామినేషన్, నారాయణపురం గ్రామపంచాయతీ సర్పంచ్ కి ఒక నామినేషన్ దాఖలైనట్లు తెలిపారు. మండలంలో 148 వార్డులు ఉన్నాయి. వేణుగోపాలపురం గ్రామంలో ఒకటి, నడిగూడెం గ్రామంలో ఒకటి వార్డు సభ్యుల స్థానాలకు నామినేషన్లు దాఖలు అయినట్లు తెలిపారు. మండలంలో నామినేషన్ల స్వీకరణకు ఐదు క్లస్టర్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. నడిగూడెం, కరివిరాల, సిరిపురం, చాకిరాల, ఈకే పేట గ్రామపంచాయతీ కార్యాలయాలలో నామినేషన్ల స్వీకరణ ప్రారంభమైంది. ఆదివారం కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ నడిగూడెంలో నామినేషన్ల స్వీకరణను పరిశీలించారు. అదేవిధంగా ఆర్డీవో సూర్యనారాయణ, తహసిల్దార్ రామకృష్ణారెడ్డి, ఎస్సై అజయ్ కుమార్, ఆర్ ఐ గోపాలకృష్ణ, ఏఎస్ఐ శ్రీనివాస్ రెడ్డి నామినేషన్ల స్వీకరణ కేంద్రాలను పరిశీలించారు. పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## పోచంపల్లి కోపరేటివ్ బ్యాంక్ ప్రారంభం...

**కోదాడ, నవంబర్ 30, ప్రభాతవార్త:**

కోదాడ పట్టణంలో డిసెంబర్ 2 మంగళవారం పోచంపల్లి కోఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ 19 వ శాఖను ప్రారంభిస్తున్నట్లు బ్రాంచ్ మేనేజర్ తుమ్మ క్రాంతి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. స్థానిక శాసన సభ్యురాలు పద్మావతి రెడ్డి బ్యాంక్ శాఖను ప్రారంభించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ బ్యాంక్ హైదరాబాద్, మహబూబ్నగర్, సూర్యాపేట, నల్గొండ, వరంగల్ జిల్లాలలో శాఖలను నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు.

## ఎన్నికల నామినేషన్ కు పటిష్ట బందోబస్తు ఏర్పాటు: ఎస్పీ



**మునగాల , నవంబర్ 30 , ప్రభాతవార్త :**

రెండో విడతలో జరగనున్న సర్పంచ్ ఎన్నికల సందర్భంగా నామినేషన్లు వేస్తున్న మండల పరిధి రేపాల గ్రామంలో నామినేషన్ కేంద్రాలను జిల్లా ఎస్పీ నర్సింహా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికలకు ఐదు అంచల పోలీసు భద్రత ఉండాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. నామినేషన్ కేంద్రాల వద్ద 100 మీటర్ల పరిధి ఆంక్షలు అమలు చేయాలని అనుమతులు ఉన్న వ్యక్తులను మాత్రమే లోపలికి పంపించాలని సూచించారు. నామినేషన్ కేంద్రాల వద్ద పౌరులు గుంపుల చేరకుండా నిషేధ ఆజ్ఞలు ఉన్నాయని తెలిపారు. ప్రజలు ఎన్నికల నియమావళికి లోబడి నడుచుకోవాలని కోరారు. గ్రామాలలో ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. గెలుపు ఓటములు సహజమని అందరూ ఒకే గ్రామం వారు కాబట్టి గొడవలు పెట్టుకోవద్దు అని అన్నారు. సత్ప్రవర్తన కోసం గతంలో నేరాలకు పాల్పడిన వారిని సమస్యలు సృష్టించే వారిని ముందస్తుగా బైండోవర్ చేస్తున్నామని తెలిపారు. బైండవర్ నిబంధనలు ఉల్లంఘిస్తే 2 లక్షల నుండి 5 లక్షల వరకు పూచ్చికత్తు నగదు చెల్లించాల్సి ఉంటుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో కోదాడ డివిజన్ డిఎస్పి శ్రీనివాస్ రెడ్డి, మునగాల సర్కిల్ ఇన్స్పెక్టర్ రామకృష్ణారెడ్డి, ఎస్సై ప్రవీణ్ కుమార్ ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నామినేషన్ స్వీకరణ కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్



**నడిగూడెం, నవంబర్ 30, ప్రభాతవార్త :**

మండల కేంద్రమైన నడిగూడెం గ్రామపంచాయతీ కార్యాలయంలో నామినేషన్ల స్వీకరణ కేంద్రాన్ని ఆదివారం జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఎన్నికల సిబ్బందికి పలు సూచనలు చేశారు. నామినేషన్ల స్వీకరణలో ఎలాంటి పొరపాట్లు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. మండలంలో ఎన్ని నామినేషన్ స్వీకరణ కేంద్రాలను ఏర్పాటు చేశారు అనే విషయమై అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కోదాడ ఆర్డీవో సూర్యనారాయణ, తహసిల్దార్ రామకృష్ణారెడ్డి, ఎంపీడీవో మల్సూర్ నాయక్, ఎస్సై అజయ్ కుమార్ ఎన్నికల అధికారులు శరత్ బాబు, నరేష్, ఆర్ ఐ గోపాలకృష్ణ, పంచాయతీ కార్యదర్శి ఉమారాణి తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల ప్రవర్తన నియమావళి ప్రతి ఒక్కరూ పాటించాలి

## జిల్లా కలెక్టర్ తేజస్ నందు లాల్ పవర్



**మునగాల ,నవంబర్ 30, ప్రభాతవార్త :**

ఎన్నికల ప్రవర్తన నియమావళి ప్రతి ఒక్కరు పాటించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందు లాల్ పవర్ కోరారు. మునగాల గ్రామ పంచాయతీకార్యాలయంలో ఏర్పాటు చేసిన నామినేషన్ కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండో విడత గ్రామ పంచాయతీ సర్పంచులు, వార్డు మెంబర్ల ఎన్నిక నిమిత్తం ఏర్పాటు చేసిననామినేషన్ స్వీకరణ పకడ్బందీగా నిర్వహిం చాలన్నారు. జిల్లాలోని పెనపహాడ్, చివ్వేంల, మోతే, మునగాల, నడిగూడెం, కోదాడ, చిలుకూరు, అనంతగిరి మండలాల్లో లోని 181 గ్రామ పంచాయతీలు, 1628 వార్డు సభ్యులకి నేటి నుండి డిసెంబర్ రెండవ తేదీ వరకు 49 నామినేషన్ కేంద్రాలలో రెండో విడత ద్వారా నామినేషన్ స్వీకరించడం జరుగుతుందని అన్నారు . అధికారులు అన్ని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు .జిల్లాలో ఎన్నికలు పారదర్శకంగా, నిష్పక్షపాతంగా జరిగే విధంగా అధికారులు ప్రజాప్రతినిధులు ప్రజలు సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమం లో కలెక్టర్ ఆర్డీఓ సూర్య నారాయణ, ఎంపిడిఓ లు రమేష్ దీన్ దయాల్, ఆర్ ఓ లు తదితరులు పాల్గొన్నారు.

## నామినేషన్ల పరిశీలన

**ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)**

మొదటి విడత గ్రామపంచాయతీ ఎన్నికలకు సంబంధించి స్వీకరించిన నామినేషన్లను ఆదివారం పరిశీలించారు. సూర్యాపేట జిల్లాలోని ఎనిమిది మండలాల పరిధిలో 159 గ్రామపంచాయతీ సర్పంచుల స్థానాలకు 1387 నామినేషన్లను స్వీకరించారు. 1442 వార్డు సభ్యులకు 3791 నామినేషన్లను స్వీకరించి పరిశీలించారు. పరిశీలన ఆదివారం రాత్రి కూడా కొనసాగుతుంది. నల్లగొండ జిల్లాలోని 14 మండలాల పరిధిలోని 318 గ్రామపంచాయతీల సర్పంచుల స్థానాలకు 2641 నామినేషన్లు దాఖలు చేశారు. 2,870 వార్డుల స్థానాలకు 8,575 నామినేషన్లు దాఖలు చేశారు. పరిశీలన కొనసాగుతుంది. ఒకవైపు మొదటి విడత నామినేషన్ల పరిశీలన కొనసాగుతుండగా మరోవైపు రెండో విడత నామినేషన్లు స్వీకరణ ప్రారంభమైంది.




## దరఖాస్తులు చేసుకోవాలి

**నడిగూడెం, నవంబర్ 30, ప్రభాతవార్త:**

సూర్యాపేట జిల్లా నడిగూడెం సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల కళాశాలలో ఖాళీగా ఉన్న భౌతిక శాస్త్రం జూనియర్ లెక్చరర్ పోస్ట్ కు అర్హులైన మహిళా అభ్యర్థులు దరఖాస్తులు చేసుకోవాలని ప్రిన్సిపాల్ చింతలపాటి వాణి తెలిపారు. ఎమ్మెస్సీ లో భౌతిక శాస్త్రం పూర్తిచేసి బీఈడీ కలిగి ఉన్న మహిళా అభ్యర్థులు దరఖాస్తులు చేసుకునేందుకు అర్హులు అన్నారు. డిసెంబర్ 1వ తేదీ సాయంత్రం వరకు కళాశాల కార్యాలయంలో దరఖాస్తులు చేసుకోవాలని డిసెంబర్ 2న డెమానిస్ట్రేషన్ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు భౌతిక శాస్త్రం బోధించాల్సి ఉంటుందన్నారు. వివరాలకు కళాశాల కార్యాలయంలో సంప్రదించాలన్నారు.

## అభ్యర్థుల గెలుపునకు కృషి చేయాలి




**నడిగూడెం, నవంబర్ 30, ప్రభాతవార్త :**

గ్రామ పంచాయితీ ఎన్నికల్లో సిపిఎం అభ్యర్థులను గెలిపించాలని సిపిఎం మండల కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ అన్నారు. ఆదివారం నడిగూడెం లో జరిగిన మండల కమిటీ సమావేశంలో మాట్లాడుతూ రైతులు, ఆశ అంగనవాడి గ్రామపంచాయతీ, ఆటో కార్మికులు హమాలీ కార్మికులు ఉపాధి హామీ కూలీల సమస్యల పరిష్కారానికి సిపిఎం పార్టీ పనిచేస్తుందని గ్రామాలు అభివృద్ధి జరగాలంటే నీతిగా నిజాయితీగా ప్రజల కోసం పని చేసే అభ్యర్థులను గెలిపించాలని ఆయన కోరారు. రానున్న గ్రామ పంచాయతీ ఎన్నికల్లో మద్యానికి డబ్బుకు లొంగకుండా నీతిగా నిజాయితీగా ప్రజలకు అందుబాటులో ఉండే సిపిఎం అభ్యర్థులని సర్పంచులుగా వార్డు మెంబర్లుగా గెలిపించాలని ఎన్నికల్లో యువత కీలక పాత్ర పోషించాలని కుల మతాలకు అతీతంగా పనిచేసే వారిని గెలిపించాలని కోరారు. బిజెపికి వ్యతిరేకంగా లౌకిక శక్తులను కలుపుకొని ఎన్నికల్లో ముందుకు వెళ్లాలని అన్నారు .గతంలో ఎంపీపీగా, ఎంపీటీసీలుగా, సర్పంచులుగా గ్రామాల్లో సిపిఎం అభ్యర్థులు గెలిచి గ్రామ అభివృద్ధికి నిజాయితీగా పనిచేశారని అన్నారు. రానున్న ఎన్నికల్లో సిపిఎం అభ్యర్థులని గెలిపించాలి అన్నారు. ఈ సమావేశానికి బీరవెల్లి సుధాకర్ రెడ్డి అధ్యక్షత వహించగా మాజీ వైసీపీ కొరట్ల శ్రీనివాస్, మాజీ సర్పంచ్ బెల్లంకొండ హనుమయ్య, దేవయ్య డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు కాసాన్ కిషోర్, బొడ్డు వెంకటనారాయణ, సిఐటియు మండల కన్వీనర్ మల్లెల వెంకన్న, ఎస్కే మస్తాన్, కేశగణి భద్రయ్య, సంపత్ పిచ్చయ్య, రేఖ తిరపయ్య, మాతంగి వీరయ్య, వీరబోయిన సైదులు, పాల్గొన్నారు

## రాష్ట్రస్థాయికి ఎంపికైన తనుశ్రీ

**నడిగూడెం, నవంబర్ 30, ప్రభాతవార్త:**



విద్యార్థి విజ్ఞాన్ మందన్ రాష్ట్రస్థాయి కి మండలంలోని కరివిరాల మోడల్ స్కూల్లో 10వ తరగతి చదువుతున్న తనుశ్రీ అనే విద్యార్థిని ఎంపికైంది. దేశవ్యాప్తంగా నిర్వహించే విద్యార్థి విజ్ఞాన్ మందన్ పరీక్షలో తనుశ్రీ అత్యుత్తమ ప్రతిభ కనబరిచినట్లు ప్రిన్సిపాల్ సాయిశ్వరి తెలిపారు. లెవెల్ 1, లెవెల్2 పరీక్షలలో ఉత్తీర్ణత సాధించి రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు తెలిపారు. ఈ పరీక్షను విజ్ఞాన భారతి, ఎన్సీఈఆర్టీ, నేషనల్ కౌన్సిల్ ఆఫ్ సైన్స్ మ్యూజియం సంయుక్తంగా నిర్వహించినట్లు పేర్కొన్నారు. విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం, పరిశోధన లక్ష్యం, విజ్ఞానం పై ఆసక్తి పెంపొందించే లక్ష్యంగా పరీక్ష నిర్వహించగా రాష్ట్రస్థాయికి తమ పాఠశాల విద్యార్థిని ఎన్నికైనట్లు ఆమె తెలిపారు. తనుశ్రీని ప్రిన్సిపాల్ సాయిశ్వరి, ఉపాధ్యాయులు అభినందించారు. మరిన్ని విజయాలను సాధించాలని ఆకాంక్షించారు.

## పంచాయతీ ఎన్నికల్లో బారాసకే పట్టం కట్టండి

**మాజీ ఎమ్మెల్యే భగత్.**

త్రిపురారం, నవంబర్ 30. ప్రభాతవార్త:.

ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు పరచకుండా ప్రజలను మోసం చేస్తూ 6 గ్యారంటీల హామీని ఆటకెక్కించిన ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం మెడలు ఉంచేందుకు గ్రామపంచాయతీ ఎన్నికల్లో బారాస బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని నాగార్జునసాగర్ మాజీ శాసనసభ్యులు నోముల భగత్ అన్నారు. గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణలో భాగంగా ఆదివారం మండల కేంద్రంతో పాటు పెద్దదేవు లపల్లి గ్రామంలో పార్టీ బలపరిచిన గుండెబోయిన వెంకటేశ్వర్లు యాదవ్, బై రం లక్షీ ్మ నామినేషన్ల కార్యక్రమంలో ట్రై కార్ మాజీ చైర్మన్ ఇస్లావత్ రామచందర్ నాయక్ తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం అనునిత్యం పోరాడుతున్న బారాస అభ్యర్థులను పార్టీ కార్యకర్తలు నాయకులు అభిమానులు సమన్వయంతో పనిచేసి గెలిపించాలన్నారు.



అత్యధిక గ్రామపంచాయతీల్లో గెలుపే లక్ష ్యంగా పనిచేసి తమ సత్తా చాటి 2029 ఎన్నికల్లో బారాస గెలుపుకు నాంది పలకాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అడహాక్ కమిటీ అధ్యక్షులు పామోజు వెంకటాచారి, మండలం పార్టీ మాజీ అధ్యక్షులు అనుముల శ్రీనివాస్ రెడ్డి, గుండెబోయిన కోటేష్ యాదవ్, భైరం కృష్ణ, శ్యామ్ సుందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, జంగిలి శ్రీనివాస్ యాదవ్ తదితరులున్నారు.

## రైతులు అప్రమత్తంగా ఉండాలి

**మోతె, నవంబర్ 30 ప్రభాత వార్త.**



.దిత్వ తుఫాను ప్రభావంతో ఎప్పుడైనా వర్షాలు కురిసే అవకాశాలు ఉన్న నేపథ్యంలో రైతులు అప్రమత్తంగా ఉండాలని స్థానిక ఎస్సై అజయ్ కుమార్ తెలిపారు. ఆదివారం మోతె గ్రామ శివారులోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆదివారం సందర్శించారు. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడతూ వర్షానికి తడవకుండా ధాన్యం పై పట్టాలతో కప్పి ఉంచాలని, గాలికి ఎగిరిపోకుండా బిగించుకోవాలని, అవసరమైతే రక్షణ ఏర్పాట్లు ముందుగానే చేసుకోవాలని సూచించారు.

# నామినేషన్ల స్వీకరణ ప్రక్రియను పారదర్శకంగా చేపట్టాలి

**జడ్పీ సీఈవో శ్రీనివాసరావు.**

త్రిపురారం,నవంబర్ 30. ప్రభాతవార్త:.

రెండవ విడత గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణలో భాగంగా మండలంలోని 32 గ్రామపంచాయతీలో నిర్దేశించిన 9 క్లస్టర్లలో రిటర్నింగ్,సహాయ రిటర్నింగ్ అధికారులు సర్పంచ్,వార్డు సభ్యుల పదవులకు ఆదివారము నామినేషన్లను స్వీకరించారు. మండలంలోని పెద్దదేవు లపల్లి గ్రామంలో నామినేషన్ల స్వీకరణ ప్రక్రియను జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణాధికారి శ్రీనివాసరావు పరిశీలించారు. నామినేషన్ల స్వీకరణ కేంద్రంలో గల ఏర్పాట్లు పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిర్ణీత సమయములో వేసిన దరఖాస్తులను ఎప్పటికప్పుడు టీ పోల్ యాప్ ద్వారా అంతర్జాలం చేసి నిర్ణీత సమయానికి నివేదికలు ఉన్నతాధికారులకు సమర్పించాలన్నారు. నామినేషన్ స్వీకరణ ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లు జరగకుండా ఎన్నికల కమిషన్ నియమావాళి ప్రకారం అధికారులు పనిచేయాలని, నామినేషన్ కేంద్రానికి అభ్యర్థి, ప్రతిపాద కులను మాత్రమే అనుమతించాలన్నారు. స్థానికంగా ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్ ద్వారా అభ్యర్థుల సందేహాలను నివృత్తి



చేయాలన్నారు. ఆయన వెంట ఎంపీడీవో కున్ రె డ్డి విజయ కుమారి తదితరులున్నారు. అదేవిధంగా పలు నామినేషన్ స్వీకరణ కేంద్రాలను తహశీ ల్దార్ గాజుల ప్రమీల పరిశీలించి అధికారులకు సిబ్బందికి పలు సూచనలు చేశారు. అభ్యర్థులకు నామినేషన్ దాఖలు సమయంలో ఎలాంటి అసౌకర్యం కలగకుండా హెల్ప్ డెస్క్ ద్వారా అవసరమైన సహాయం అందించాలన్నారు. ఎన్నికల నిబంధనలను పాటించి నామినేషన్లను నిర్ణిత సమయంలోగా స్వీకరించాలన్నారు.

## మొదటి రోజు 37 నామినేషన్లు

**త్రిపురారం, నవంబర్ 30, ప్రభాతవార్త:.**

గ్రామపంచాయతీ రెండవ సాధారణ ఎన్నికలు 2025 లో భాగంగా డిసెంబర్ 14న నిర్వహించనున్న రెండో విడత గ్రామ పంచాయతీ ఎన్నికల నామినేషన్ ప్రక్రియ ఆదివారం ప్రారంభమైంది. మండలంలోని 9 నామినేషన్ స్వీకరణ కేంద్రాల ద్వారా 32 గ్రామపంచాయతీలలో తొలి రోజు సర్పంచ్ పదవులకు19, వార్డు సభ్యుల పదవులకు 18 నామినేషన్లు దాఖలు అయినట్లు అధికారులు తెలిపారు. నామినేషన్ దాఖలుకు అవసరమైన దృవ పత్రాలతో అభ్యర్థులు నిర్ణిత నమూ నాలో నామినేషన్లు సమర్పించాలని అభ్యర్థులకు నామినేషన్లను పూర్తిచేసేందుకు సమస్యలుంటే స్థానిక హెల్ప్ డెస్క్ ద్వారా సహాయం పొందాలన్నారు.



## సాగర్ సందర్శించిన రంగారెడ్డి అడిషనల్ కలెక్టర్

**నాగార్జునసాగర్ ప్రభాతవ్తా,నవంబర్,30:**

అంతర్జాతీయ పర్యాటక కేంద్రం నాగార్జునసాగర్ ను ఆదివారం రంగారెడ్డి జిల్లా అడిషనల్ కలెక్టర్ కందుల చంద్రారెడ్డి కుటుంబ సమేతంగా సందర్శించారు. సాగర్ సందర్శనలో భాగంగా నాగార్జునకొండ మ్యూజియాన్ని, అక్కడ పునర్మించిన సింహాల విహారం, మహాస్తూపము, అశ్వమేధ యజ్ఞశాల మొదలగు వాటిని వీక్షి ంచారు. అనంతరం నాగార్జునసాగర్ ప్రధాన డ్యామ్ ను, బుద్ధవనాన్ని సందర్శించారు. బుద్ధ వనములోని ధ్యాన మందిరంలో బుద్ధ జ్యోతులను వెలిగించిన అనంతరం బుద్ధ వనం కందువాల, బ్రోచర్లతో తో బుద్దవనం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్



శాసన సత్కరించారు. వీరికి స్థానిక టూరిజం గైడ్ సత్యనారాయణ నాగార్జునకొండ చారిత్రక విశేషాలను, బుద్ధవనం వివరాలను తెలియజేశారు. వీరితోపాటు రెవెన్యూ ప్రోటోకాల్ ఆర్ఐ దండ శ్రీనివాస్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## ముందస్తు అనుమతితో ప్రచారాలు నిర్వహించుకోవాలి

**ఎస్సై సాయి ప్రశాంత్**

**హాలియా, ప్రభాతవార్త, నవంబర్ 30:**

గ్రామ పంచాయతి ఎన్నికల నేపథ్యంలో మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమల్లో ఉన్నందున నామినేషన్ దాఖలు, ప్రచార కార్యక్రమాలు, ఊరేగింపులు, ర్యాలీలు, సమావేశాలు నిర్వహించే ముందు తప్పనిసరిగా అనుముల మండల తహసీల్దార్ అనుమతి పొందాలని హాలియా ఎస్ఐ సాయి ప్రశాంత్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. అనుమతి లేకుండా కార్యక్రమాలు నిర్వహి ంచినట్లయితే మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ మరియు పంచాయతీరాజ్ చట్టం-2018 నిబంధనల ప్రకారం కేసులు నమోదు చేయనున్నట్లు తెలిపారు. అన్ని రాజకీయ పార్టీలు, అభ్యర్థులు, మరియు గ్రామస్తులు ముందస్తుగా అనుమతి తీసుకుని మాత్రమే ప్రచారాలు, ఊరేగింపులు, ర్యాలీలు నిర్వహించుకోవాలని పేర్కొన్నారు.




# ప్రారంభమైన నామినేషన్ల ప్రక్రియ

**హాలియా ప్రభాతవార్త నవంబర్ 30**

గ్రామపంచాయతీ రెండో విడత ఎన్నికల ప్రక్రియ భాగంగా నల్గొండ జిల్లా నాగార్జునసాగర్ నియోజకవర్గంలో ఆదివారం మొదటి రోజు నామినేషన్ల పర్వం ప్రారంభమైంది. ఇందులో భాగంగా 148 గ్రామ పంచాయతీలకు గాను, 92 మంది సర్పంచ్ స్థానాలకు నామినేషన్లు వేయగా, 1260 వార్డులకు గాను 77 నామినేషన్లు దాఖలు అయ్యాయి. ఇందులో అనుముల మండలంలో 24 గ్రామ పంచాయతీలకు 11మంది సర్పంచ్ అభ్యర్థులు నామినేషన్ వేయగా, 202 వార్డులగాను 10 మంది అభ్యర్థులు నామినేషన్లను దాఖలు చేశారు. త్రిపురారం మండలంలో 32 గ్రామ పంచాయతీలకు గాను 19 మంది నామినేషన్లు వేయగా, 270 వార్డులకు 18 మంది నామినేషన్లను దాఖలు చేశారు. తిరుమలగిరి (సాగర్) మండలంలో 35 సర్పంచ్ స్థానాలకు గాను, 26 మంది అభ్యర్థులు నామినేషన్లు వేయగా, 288 వార్డులకు గాను 17 మంది అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు, పెద్దవూర మండలంలో 28 గ్రామపంచాయతీలో గాను 17 మంది సర్పంచ్ అభ్యర్థులు నామినేషన్ వేయగా, 244 వార్డులకు గాను 21 మంది అభ్యర్థులు నామినేషన్లను దాఖలు చేశారు. నిడమనూరు మండలంలో 29 గ్రామపంచాయతీలో గాను 19 మంది అభ్యర్థులు నామినేషన్లు వేయగా, 256 వార్డులకు గాను 11 మంది అభ్యర్థులు తమ నామినేషన్లను దాఖలు చేశారు. తొలిరోజు ఆదివారం నామినేషన్ల ప్రక్రియ కొంత మేరకు మందకొండిగా జరగగా సోమ, మంగళవారాల్లో సర్పంచ్, వార్డ్ మెంబర్ల స్థానాలకు మరిన్ని నామినేషన్లు ను దాఖలు చేసే అవకాశం ఉంది.



## సర్పంచ్ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలి :

**గుర్రంపోడు, ప్రభాతవార్త, నవంబర్ 30 :**

సర్పంచ్ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పాశం గోపాల్ రెడ్డి అన్నారు. ఆదివారం గుర్రంపోడు మండలంలోని మక్కపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ కార్యకర్తలు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు పాశం గోపాల్ రెడ్డి వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రజల్లో విశ్వాసం కోల్పోయిందన్నారు. కాంగ్రెస్ పార్టీ వైఫల్యాలను ప్రజలకు వివరించి బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. పార్టీలో చేరిన వారిలో అందుగుల శ్రీనయ్య, కోరే సంజీవ, తదితరులు ఉన్నారు. స్థానిక ఎన్నికల నేపథ్యంలో ఈ చేరికలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి. ఈ కార్యక్రమంలో మునుకుంట్ల రాజేష్ రెడ్డి, మేక రఘుపతి రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి కోమటిరెడ్డి ఫోటో దగ్ధం



**నేరేడుచర్ల నవంబర్ 30 ప్రభాతవార్త**

నల్లగొండ జిల్లా తిపర్తి మండలం ఎల్లమ్మగూడెం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు మామిడి యాదగిరిని కిడ్నప్ చేసి కత్తితో దాడి చేసి బెదిరించడాన్ని నిరసిస్తూ ఆదివారం నేరడుచర్లలో మంత్రి కోమటిరెడ్డి వెంక్ రెడ్డి ఫోటోలు దగ్ధం చేశారు, ఈ సందర్భంగా బి ఆర్ఎస్ నియోజకవర్గ నాయకులు రాపొలు నవీన్ కుమార్ మాట్లాడుతూ బీసీలకు న్యాయం చేస్తామని గొప్పులు చెబుతున్న కాంగ్రెస్ పార్టీ బీసీలను అనగదొక్కే ప్రయత్నం చేస్తుందన్నారు. బీసీ సామాజిక వర్గానికి చెందిన మామిడి నాగలక్ష్మి నామినేషన్ వేయడానికి సిద్ధం కాగా కోమటిరెడ్డి వెంకటరెడ్డి అనచరులు నాగలక్ష్మీ భర్త యాదగిరిని కిడ్నప్ దాడి చేశారని ఆరోపించారు, వెంటనే దాడి చేసిన వారిని అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో మైనార్టీ నాయకులు హుస్సేన్, జిలకర రామస్వామి, పిల్లలమర్రి పుల్లారావు, రవి, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## దరఖాస్తుల పరిశీలనలో అడిషనల్ కలెక్టర్ సూచనలు

**రాజాపేట, నవంబర్ 30, ప్రభాతవార్త :**



రాజపేట మండలంలో సర్పంచ్ వార్డు సభ్యుల ఎన్నికల సందర్భంగా ఆదివారం జరిగిన నామినేషన్ల పరిశీలన కేంద్రాలను అడిషనల్ కలెక్టర్ వీరారెడ్డి సందర్శించి పలు సూచనలు ఇచ్చారు. నామినేషన్ల పరిశీలన అనంతరం ఎంపీడీవో నాగవేణి వివరాలు చెప్పారు. మొత్తం 23 గ్రామ పంచాయతీలకు 123 దరఖాస్తులు రాగా, 206 వార్డులకు 531 దరఖాస్తులు వచ్చినట్లు అందులో ఒకటి కూడా తిరస్కరణ జరగలేదని, అన్ని దరఖాస్తులు సక్రమంగానే ఉండగా చెల్లుబాటైన నామినేటెడ్ అభ్యర్థుల జాబితాను వెల్లడించారు డిసెంబర్ ఒకటవ తేదీ సోమవారం అప్పీలు చేసుకునే అవకాశం ఉందని ఆమె చెప్పారు. ఎంపీ ఓ ఆవుల కిషన్, సూపరింటెండెంట్ ఇన్నారెడ్డి, స్టేజ్ వన్ ఆఫీసర్లు పాల్గొన్నారు.

## ఎన్నికల్లో బిఆర్ఎస్‌పార్టీ అభ్యర్థుల గెలుపు ఖాయం..



**కొండమల్లేపల్లి, 30నవంబర్, ప్రభాతవార్త:**

స్థానిక ఎన్నికల్లో బిఆర్ఎస్‌పార్టీ అభ్యర్థుల గెలుపు ఖాయమని, గత పదేళ్లలో కెసిఆర్ చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలే బిఆర్ఎస్ అభ్యర్థులను గెలిపిస్తాయని బిఆర్ఎస్ పార్టీ నల్లగొండ జిల్లా అధ్యక్షుడు, దేవరకొండ మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. ఆదివారం కొండమల్లేపల్లి మాజీ ఎంపిటిసి చెనగొని శివగౌడ్‌తోపాటు పలువురు బిఆర్ఎస్‌పార్టీలో చేరారు. పార్టీలో చేరినవారికి రవీంద్రకుమార్ గులాబి కండువాలు కప్పి తమ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్‌పార్టీ చేసిన అభివృద్ధి పథకాలే మన అభ్యర్థులను గెలిపిస్తాయని అన్నారు. గ్రామాలలో బిఆర్ఎస్ సానుభూతిపరులను, కెసిఆర్ అభిమానులను ఏకం చేయాలని ఆయన కోరారు. రెండేళ్ల నుండి కాంగ్రెస్ పాలనలో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. కాంగ్రెస్ చేసిన మోసాలు బిఆర్ఎస్‌పార్టీ చేసిన సంక్షేమాన్ని గుర్తు చేస్తూ, ప్రజలవద్దకు వెళ్లాలని నాయకులు, కార్యకర్తలకు సూచించారు. కాంగ్రెస్ నాయకుల మాయమాటలు నమ్మి మోసపోయామని ప్రజలు స్పష్టమైన అవగాహనతో ఉన్నారని తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని సర్వేలలో బిఆర్ఎస్‌పార్టీదే హవా అన్నారు. కాంగ్రెస్‌పార్టీకి స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించే ధైర్యం లేక ఇన్నిరోజులు కాలయాపన చేసిందని గుర్తు చేశారు. అతి తక్కువ సమయంలో ఎక్కువ వ్యతివరేకత మూటగట్టుకున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో కడారి అంజయ్య, కేతావత్ బిల్యానాయక్, రమావత్ దస్రునాయక్, కసాని లింగారెడ్డి, దాచాపల్లి నరేందర్, పెద్దిశెట్టి సత్యం, తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల కాలంలో సోషల్ మీడియా దుర్వినియోగంపై హెచ్చరిక

**ఘట్టుప్పల్, 30 నవంబర్ : ప్రభాతవార్త**



మండల ప్రజలకు, గ్రామపంచాయతీ ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులకు గట్టుప్పల్ ఎస్సై ఎం. సంజీవరెడ్డి గమనిక జారీ చేశారు. ఎన్నికల నియమావళి (ఎన్నికల కోడ్) అమల్లో ఉన్నందున, ప్రత్యక్షంగా గానీ, పరోక్షంగా గానీ, సామాజిక మాధ్యమాల వేదికల ద్వారా గానీ ప్రజా శాంతి భంగం కలిగించేలా ఎలాంటి రెచ్చగొట్టే వ్యాఖ్యలు దుషిహించే పోస్టులు, రాజకీయ దూషణలు చేసిన పక్షంలో ఎలాంటి రాయిమర్యాదలు లేకుండా చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరగడం ప్రతి పౌరుడి కర్తవ్యమని, ఎవరైనా నిబంధనలు ఉల్లంఘించినట్లయితే వెంటనే కేసులు నమోదు చేసి చర్యలు చేపడతామని స్పష్టం చేశారు. ప్రజలు, అభ్యర్థులు, పార్టీ కార్యకర్తలు పరస్పరం గౌరవంతో, ఎన్నికల నిబంధనలు పాటిస్తూ వ్యవహరించాలని ఎస్సై సంజీవరెడ్డి సూచించారు.

## రాంరెడ్డిపల్లి కాంగ్రెస్‌లో వర్గ విభేదాలు. . బిఆర్ఎస్‌కు కలిసొస్తాయా?

**గట్టుప్పల్ / మర్రిగూడ 30 నవంబర్ ప్రభాతవా**

మర్రిగూడ మండలంలోని రాంరెడ్డిపల్లి గ్రామంలో సర్పంచ్ ఎన్నికల సందడిలో రాజకీయ గాలులు కొత్త మలుపు తీసుకున్నాయి. గ్రామంలో మొత్తం తొమ్మిది మంది అభ్యర్థులు బరిలో ఉన్నట్టు సమాచారం. వీరిలో ఐదుగురు కాంగ్రెస్ పార్టీ నాయకులే ఉండటం, అలాగే వారు వేర్వేరు వర్గాలకు చెందినవారవడం గ్రామ రాజకీయాల్లో కొత్త చర్చలకు దారి తీస్తోంది. కాంగ్రెస్‌లో కోమటిరెడ్డి వర్గం – చెలమల్ల వర్గంగా స్పష్టమైన విభేదాలు ఉన్నాయనే విషయం తెలిసిందే. ఈ వర్గాలకు చెందిన నేతలు తలా తమ అభ్యర్థులను ప్రోత్సహించడంతో, పార్టీ ఓటు బ్యాంక్ చీలిపోతుందా? అన్న సందేహాలు గ్రామ ప్రజల్లో వ్యక్తమవుతున్నాయి. ఇలా వర్గాల మధ్య పోటీ తీవ్రంగా కొనసాగితే "కాంగ్రెస్ ఓట్లు ఒక్కటవ్వవు.. చివరికి బీఆర్ఎస్ పార్టీ వైపు మొగ్గు చూపే పరిస్థితి రావచ్చు" అని గ్రామస్థులలో చర్చనీయాంశంగా మారింది. అంతర్గత విభేదాలు కొనసాగితే ప్రయోజనం బీఆర్ఎస్‌కు చేరే అవకాశాలు ఉన్నాయనే అభిప్రాయం బలపడుతోంది. గ్రామ రాజకీయాలు మరింత రసవత్తరంగా మారిన నేపథ్యంలో, చివరకు కాంగ్రెస్ ఒకే అభ్యర్థిపై అంగీకారానికి వస్తుందా? లేక బీఆర్ఎస్ ఈ పరిస్థితిని క్యాష్ చేసుకుంటుందా? అన్నది రాబోయే రోజుల్లో తేలనుంది

## గ్రామంలో ఓటు అమ్మకూడదని సందేశం

### అభ్యర్థుల చేత పగిళ్ల రామచంద్రం దంపతులకు సన్మానం

**గట్టుప్పల్/మర్రిగూడ 30 నవంబర్ ప్రభాతవా**

మర్రిగూడ మండలం మేటి చందాపురం గ్రామంలో ప్రస్తుతం జరుగుతున్న గ్రామపంచాయతీ ఎన్నికల్లో ఓటును డబ్బుకు, మద్యానికి అమ్ముకోవద్దని ప్రజలకు సందేశమివ్వడానికి పగిళ్ల రామచంద్రం–జ్యోతి దంపతులు ఒక వినూత్నంగా ముందుకొచ్చారు. తమ ఇంటి ప్రహరి గోడపై "మా ఓటును డబ్బుకు, మద్యానికి అమ్ముకోము – అభ్యర్థులు బోర్డు చదివి వెళ్లాలి" అని స్పష్టంగా హెచ్చరిక బోర్డు పెట్టి గ్రామంలో చర్చనీయాంశమయ్యారు. గ్రామ ప్రజలకు మంచి కనువిప్పు కలగాలని, ఒక్క ఓటు విలువను అర్థం చేసుకుని ..500, ..1000, బిర్యానీ వంటి ప్రలోభాలకు లోనుకాకుండా బాధ్యతగా వ్యవహరించాలని రామచంద్రం దంపతులు పిలుపునిచ్చారు. "మన ఓటు–మన ఇష్టం–మన భవిష్యత్.. ప్రతి ఓటరు ఆలోచించి ఓటు వేయాలి" అని వారు తెలిపారు. ఈ అద్భుతమైన సందేశాన్ని గ్రామంలో వ్యాప్తి చేసినందుకు గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థులైన ఏర్పుల యాదయ్య, ఏరుకొండ అబ్బాయిలు రామచంద్రం దంపతులను సాల్వాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో జోగు గణేష్, లపంగి సాయి, గుయ్యని రాములు, బొల్లోజు రామాచారి, మాడుగుల సాయి, పగిళ్ల కవిత, సరిత, ఎల్లయ్య, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికలు సజావుగా నిర్వహించాలి...


**నాంపల్లి, 30నవంబర్, ప్రభాతవార్త:**

నామినేషన్ల ప్రక్రియను ఎన్నికల రిటర్నింగ్ అధికారులు సజావుగా నిర్వహించాలని చండూరు ఆర్డీవో శ్రీదేవి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ ఆర్వో అభ్యర్థుల ధరఖాస్తుల స్క్రూట్నీ ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎన్నికల బరిలో నిలిచిన అభ్యర్థుల నామినేషన్ పత్రాలను క్షణ్ణంగా పరిశీలించాలని అధికారులకు సూచించారు. ఆమె వెంట ఎన్నికల జిల్లా సహాయ అధికారి రామకృష్ణ, తహసీల్దార్ దేవసింగ్, ఆర్వో అధికారులు భాగ్యలక్ష్మి, సిబ్బంది, తదితరులు ఉన్నారు.

# మునుగోడు వార్త

## గట్టుప్పల్ సర్పంచ్ నామినేషన్‌పై అభ్యంతరం

### చండూర్ మాజీ జెడ్పిటిసి కర్నాటివెంకటేశం





**గట్టుప్పల్, 30 నవంబర్ : ప్రభాతవా**

గట్టుప్పల్ గ్రామ పంచాయితీ సర్పంచ్ పదవికి పోటీ చేస్తున్న అభ్యర్థి నామని జగన్నాథం నామినేషన్‌పై అభ్యంతరం వ్యక్తమైంది. ఈ మేరకు మండలంలోని సంబంధిత అధికారులు చండూరు ఆర్‌డీవోకి వినతిపత్రం అందజేశారు. వినతిపత్రంలో పేర్కొన్న వివరాల ప్రకారం అభ్యర్థి నామినేషన్ పత్రంలో అనేక ఖాళీలు ఉంచడమే కాకుండా, కుటుంబ సభ్యుల ఆస్తుల వివరాలు, అలాగే అభ్యర్థి పేరున వ్యవసాయ భూముల వివరాలు వెల్లడించలేదని తెలిపారు. ఈ విషయాలపై ఆధారాలతో సహా రిటర్నింగ్ అధికారి దృష్టికి తీసుకెళ్లినప్పటికీ, వాటిని పరిశీలించకుండా ఏకపక్షంగా వ్యవహరించి నామినేషన్‌ను స్వీకరించారని మాజీ జెడ్పిటిసి కర్నాటి వెంకటేశం పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో నామినేషన్ ప్రక్రియలో జరిగిన లోపాలను పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని చండూరు రెవిన్యూ డివిజన్ అధికారులను వినతిలో కోరినట్లు చండూరు మాజీ జెడ్పిటిసి కర్నాటి వెంకటేశం తెలియజేశారు. సంబంధిత ఆధారాలు వినతిపత్రంతో పాటు జతపరచినట్లు అభ్యర్థనలు పేర్కొన్నారు. ఈ వినతిని గట్టుప్పల్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, మండల సహాయ ఎన్నికల అధికారికి కూడా పంపించినట్లు సమాచారం.

## సేవే లక్ష్యంగా దిశ సర్పంచ్ అభ్యర్థి సుజాత ప్రచారం

**గట్టుప్పల్/మర్రిగూడ 30 నవంబర్ ప్రభాతవా**



మర్రిగూడ మండలం కుదభక్షపల్లి గ్రామంలో స్థానిక సంస్థల ఎన్నికల ప్రచారం వేడెక్కుతోంది. భారత కమ్యూనిస్టు పార్టీ (దిశ) తరఫున సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న మన గ్రామ ముద్దు బిడ్డ ఎరుజాల సుజాత (మహేందర్) ప్రజల్లో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. గ్రామ అభివృద్ధికే ప్రాధాన్యతనిస్తూ, నిత్యం ప్రజలతో కలిసి వారి సమస్యలను తెలుసుకుని పరిష్కరించేందుకు కృషి చేస్తానని ఆమె ప్రచారంలో హామీ ఇచ్చారు. గ్రామంలో నీటి సమస్య, వీధి లైట్లు, రహదారులు, పారిశుధ్యం, పేద కుటుంబాల సంక్షేమం వంటి అంశాలను ప్రత్యేకంగా ప్రస్తావిస్తూ, గెలుపు సాధించిన వెంటనే అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేస్తానని ఆమె పేర్కొన్నారు. ప్రచారంలో గ్రామ పెద్దలు, మహిళలు, యువత, దిశ నేతలు పాల్గొని ఎరుజాల సుజాతకు మద్దతు తెలుపుతూ ఆమెను గెలిపించాల్సిన అవసరాన్ని ప్రజలకు తెలియజేశారు. గ్రామ అభివృద్ధి పథంలో సుజాతను ముందుకు నడిపించి విజయం సాధింపజేయాలని దిశ నాయకత్వం గ్రామ ప్రజలను కోరింది.






# దైవచింతనతోనే మానసిక ప్రశాంతత

నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం





**కట్టంగూర్, నవంబర్ 30, ప్రభాతవార్త,** దైవచింతన, ఆధ్యాత్మిక చింతనతోనే ప్రతి ఒక్కరిలో మానసిక ప్రశాంతత చేకూరుతుందని నకిరేకల్ శాసన సభ్యులు వేముల వీరేశం పేర్కొన్నారు. ఆదివారం కట్టంగూర్ మండలం కేంద్రం లోని శ్రీ శివాంజనేయస్వామి దేవస్థానంలో నిర్వహించిన మహా మండల పూజ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు దైవభక్తిని కలిగి ఉండాలన్నాలన్నారు. ఆలయ పూజారి పెండ్యాల శివప్రసాద్ శర్మ ఘనంగా స్వాగతం పలికి ఎమ్మెల్యేను శాలువాలతో సన్మానించారు. అనంతరం అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే వీరేశం ప్రారంభించారు. ఈకార్యక్రమం లో కట్టంగూర్ మాజీ జెడ్పిటిసి మాద యాదగిరి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పెద్ది సుక్కయ్యగౌడ్, మాజీ సర్పంచ్ గద్దపాటి దానయ్య, కట్టంగూర్ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిని బుచ్చాల నాగలక్ష్మివెంకన్నగౌడ్, నకిరేకల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు గుండు పరమేష్ గౌడ్, బండారు కృష్ణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు మిట్టపల్లి శివశంకర్, ఐతగోని నర్సింహగౌడ్, కొంపెల్లి యాదయ్యగౌడ్, గోశిక అంజన్ కుమార్ స్వామి, రెడ్డిపల్లి వీరస్వామి, సోమగాని రామకృష్ణగౌడ్, కానుగు శ్రీను, బొడ్డుపల్లి రమేష్, గంటెకంపు లింగయ్య, తేలు వసంత, ఐతగోని సైదులుగౌడ్ స్వామి, అంతటి రామకృష్ణగౌడ్, యర్కల శేఖర్ గౌడ్, మద్దెల గణేష్, ఐతగోని మల్లికార్జున్ గౌడ్, మైనం అంబేద్కర్, పెద్ద ఎత్తున శివ మాలధారణ భక్తులు, అయ్యప్ప మాల ధారణ భక్తులు, హనుమాన్ మాల ధారణ భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే వీరేశం సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిక

**కట్టంగూర్, నవంబర్ 30, ప్రభాతవార్త,**



మండల కేంద్రానికి చెందిన బిఆర్ఎస్ నాయకుడు, కట్టంగూర్ 9వ వార్డు మాజీ వార్డు సభ్యులు పొడిచేటి సైదులుగౌడ్ ఆదివారం టిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీరేశం సైదులుగౌడ్ కు కాంగ్రెస్ పార్టీ కండువాను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. త్వరలో జరగనున్న సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కట్టంగూర్ మాజీ జెడ్పిటిసి మాద యాదగిరి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పెద్ది సుక్కయ్యగౌడ్, మాజీ సర్పంచ్ గద్దపాటి దానయ్య, కట్టంగూర్ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిని బుచ్చాల నాగలక్ష్మి వెంకన్న గౌడ్, నకిరేకల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు గుండు పరమేష్ గౌడ్, బండారు కృష్ణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు మిట్టపల్లి శివ శంకర్, ఐతగోని నర్సింహగౌడ్, మర్రి రాజరత్నం, కొంపెల్లి యాదయ్య గౌడ్, గోశిక అంజన్ కుమార్, రెడ్డిపల్లి వీరస్వామి, సోమగాని రామకృష్ణగౌడ్, కానుగు శ్రీను, బొడ్డుపల్లి రమేష్, ఐతగోని సైదులుగౌడ్, అంతటి రామకృష్ణ గౌడ్, యర్కల శేఖర్ గౌడ్, మద్దెల గణేష్, ఐతగోని మల్లికార్జున్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ వార్డు పాల్గొన్నారు.

## వార్డు సభ్యులుగా నామినేషన్లు దాఖలు చేసిన సిపిఐ(ఎం) అభ్యర్థులు

**నార్కెట్పల్లి ప్రభాతవార్త నవంబర్ 30**



స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా ఈనెల 11న జరగనున్న మొదటి విడత ఎన్నికలలో పోటీ చేసేందుకు మండలంలోని ఎల్లారెడ్డిగూడెం గ్రామంలో సిపిఐ(ఎం) పార్టీ అభ్యర్థులుగా ఆరుగురు అభ్యర్థులు వార్డు సభ్యులుగా నామినేషన్ దాఖలు చేశారు. 4వ వార్డుకి కుమ్మరి పద్మశంకర్, 6వ వార్డు కల్లూరి యాదమ్మ,7వ వార్డు దండు సరస్వతి నాగరాజు, 8వ వార్డు దండు శంకరయ్య, 9వవార్డు దండు సుమలత రవి, 11వ వార్డు దండు శంకర్ నామినేషన్ దాఖలు చేయడం జరిగింది . ఈ సందర్భంగా చింతపల్లి బయన్న మాట్లాడుతూ నిరంతరం ప్రజల కోసం పోరాటాలు ఉద్యమాలు చేసే సిపిఎం పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. మోసపూరిత పార్టీల డబ్బులకు,మందులకు, ప్రజలు మోసపోవద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో కల్లూరి సుందరయ, కుమ్మరి శంకర్, అంతటి సత్యనారాయణ,దండు శ్రీను,మాడగోని సైదులు,దండు శంకరయ్య,బొంగు లింగయ్య, గంధం కృష్ణ,తదితరులు పాల్గొన్నారు.

## కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం

**నార్కెట్పల్లి ప్రభాతవార్త నవంబర్ 30** దీక్షా దివస్ సందర్భంగా మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం ప్రధాన గేటు వద్ద విద్యార్థులు తెలంగాణ ఉద్యమ నాయకుడు కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేసి కే సీ ఆర్ ఉద్యమ భావజాలాన్ని మరొకసారి గుర్తు చేసుకున్నారు.ఈ సందర్భంగా మాట్లాడి న మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం బి.ఆర్.ఎస్.వి అధ్యక్షులు వాడపల్లి నవీన్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావంలో దీక్షా దివస్ కీలకమైన మలుపు అని, ఉద్యమానికి ఆది బీజం వేసింది విద్యార్థులే అని, విద్యార్థి శక్తి, కే సీ ఆర్ లేకపోతే ఈ రోజు తెలంగాణ సాధ్యం కాలేదని స్పష్టం చేశారు. విద్యార్థులలో స్ఫూర్తి జ్వాల రగిలిస్తూ ప్రతి విప్లవం విద్యార్థుల నుంచే ప్రారంభమవుతుందని తెలంగాణ భవిష్యత్తు మళ్లీ విద్యార్థుల చేతుల్లోనే ఉంది" అని సందేశం ఇచ్చారు.ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ విద్యార్థి నాయకులు శివ, లోకేష్, మహేష్, లల్లో, శ్రావణి, అలేఖ్య, పావని, మానస, చందన తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులకు అవగాహన కార్యక్రమం

**నార్కెట్పల్లి ప్రభాతవార్త నవంబర్ 30**



మహాత్మా గాంధీ విశ్వ విద్యాలయం, విద్యార్థుల మానసిక ఆరోగ్య సంరక్షణకు సహాయం పేరుతో ఏర్పాటు చేసిన కౌన్సిలింగ్ సెంటర్ ఆధ్వర్యంలో కృష్ణవేణి బాలికల హాస్టల్ లో విద్యార్థు లకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రధాన వక్తగా ప్రభుత్వ మెడికల్ కళాశాల అసోసియేట్ ప్రొఫెసర్ డా శ్రీ వాణి గాయత్రి మహిళల ఆరోగ్యం పై ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పౌష్టికాహారం ప్రధానమైన ఆరోగ్య సంరక్షణ సూత్రంగా మరియు విద్యార్థులు సోషల్ మీడియాకు దూరంగా ఉంటూ మానసిక ఆరోగ్యాన్ని సంరక్షించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సహాయం కౌన్సిలింగ్ సెంటర్ కోఆర్డినేటర్ డా శ్వేత, డా హైమావతి, డా జి లక్ష్మీప్రభ పాల్గొన్నారు.

## నామినేషన్ లో అన్ని పత్రాలు ఉంటేనే.. ముందడుగు

**చిట్యాల రూరల్, నవంబర్ 30, ప్రభాతవార్త :**

పంచాయతీ ఎన్నికల్లో మొదటి విడత ప్రక్రియలో ఒక కీలక ఘట్టం ముగిసింది. అభ్యర్థులు తమ నామపత్రాలను దాఖలు చేశారు. రిటర్నింగ్ అధికారి ఆధ్వర్యంలో వాటిని క్షుణ్ణంగా పరిశీలించనున్నారు. నిర్దేశించిన ధ్రువపత్రాలన్నీ సమర్పించారా.. లేదా అనే అంశాలను ఒక్కొక్కటిగా పరిశీలిస్తారు.

### అభ్యంతరాలు ఉంటే..

నామినేషన్‌పై ఎవరైనా అభ్యంతరాలు తెలుపితే.. వాటికి అనుగుణంగా ఆధారాలు సమర్పించాలి. సమర్పించిన ఆధారాలను, నిబంధనలను పరిశీలించిన తర్వాతే రిటర్నింగ్ అధికారి నిర్ణయం తీసుకుంటారు. అన్ని పత్రాలు సరిగా ఉంటే నామినేషన్‌ను ఆమోదిస్తారు. ఏదైనా లోటు, తప్పు ఉంటే తిరస్కరిస్తారు.

### అప్పీలు చేసే అవకాశం..

ఒకవేళ నామినేషన్ తిరస్కరించబడితే, సదరు అభ్యర్థికి అప్పీల్ చేసే అవకాశం ఉంటుంది. ఆ నిర్ణయంపై ఆర్డీఓ వద్ద అర్జీ పెట్టుకోవచ్చు. అప్పీల్‌పై నిర్ణీత గడువు రెండు రోజులలోగా విచారణ పూర్తయి తుది నిర్ణయం రావాలి.

## భారీగా నామినేషన్లు

**సర్పంచ్ స్థానాలకు 172, వార్డు స్థానాలకు 673 నామినేషన్లు దాఖలు**

**కట్టంగూర్, నవంబర్ 30, ప్రభాతవార్త** పంచాయతీ ఎన్నికల్లో భాగంగా ఈనెల 27 నుండి 29 వరకు నామినేషన్ల స్వీకరణ పూర్తయింది 29వ తేదీ భారీగా నామినేషన్లు దాఖలు అయ్యాయి రాత్రి 8 గంటల వరకు నామినేషన్ కేంద్రాలలో అభ్యర్థులు బారులు తీరారు. మండలంలో 22 గ్రామ పంచాయతీ లకు 172 నామినేషన్లు సర్పంచ్ స్థానాలకు దాఖలయ్యాయి. 206 వార్డు స్థానాలకు 673 నామినేషన్లు దాఖలు అయ్యాయి. శనివారం రాత్రి పొద్దుపోయే వరకు నామినేషన్ల పర్వం కొనసాగింది. చివరి రోజు కావడంతో నామినేషన్లు వేసేందుకు అభ్యర్థులు ఆయా కేంద్రాల వద్ద భారీగా బారులు తీరారు. సాయంత్రం ఐదు గంటల వరకు నామినేషన్ కేంద్రాలకు చేరుకున్న వారికి అవకాశం కల్పించారు. అత్యధికంగా మునుకుంట్ల గ్రామ సర్పంచ్ స్థానానికి 13 మంది, అత్యల్పంగా మల్లారం గ్రామ సర్పంచ్ స్థానానికి ఇద్దరు, నారగూడెం స్థానానికి పదిమంది, కట్టంగూరు గ్రామానికి 8 మంది, ఐటి పాముల స్థానానికి నలుగురు, భాస్కర్లబాయి స్థానానికి నలుగురు బొల్లెపల్లి స్థానానికి 8 మంది, చెరువు అన్నారం స్థానానికి 8 మంది, దుగనెల్లి స్థానానికి నలుగురు, ఈదులూరు స్థానానికి ఏడుగురు, ఎరసానిగూడెం స్థానానికి ఐదుగురు, గార్లబాయిగూడెం నలుగురు, ఇస్మాయిల్పల్లి కి 8 మంది, కలిమెర కు ఐదుగురు, కురుమర్తి కి నలుగురు, ముత్యాలమ్మ గూడెంకు నలుగురు, నల్లకుంటబోలు స్థానానికి నలుగురు, నారెగూడెం కి పదిమంది, పామనగుండ్ల స్థానానికి ముగ్గురు, పందనపల్లి కి ఆరుగురు, పరడ కు 8 మంది, పిట్టంపల్లి స్థానానికి ఏడుగురు, రామచంద్రపురం స్థానానికి 8 మంది సర్పంచ్ అభ్యర్థులుగా నామినేషన్లు దాఖలు చేశారు. పలువురు అభ్యర్థులు రెండు సెట్లు నామినేషన్లు దాఖలు చేశారు.

## రామప్పలో పర్యాటకుల సందడి

**వెంకటాపూర్ (రామప్ప) ప్రభాతవార్త :**

ప్రపంచ ప్రసిద్ధిగాంచిన ప్రముఖ శైవక్షేత్రం పాలంపేట గ్రామంలోని రామప్ప దేవాలయం వద్ద పర్యాటకులతో సందడిగా మారింది. ఆదివారం ప్రభుత్వ సెలవు రోజు కావడంతో రాష్ట్రవ్యాప్తంగా నలుమూలల నుండి విద్యార్థులతో పాటు పర్యాటకులు, భక్తులు, వేలాదిగా తరలివచ్చారు. పూజారులు ప్రత్యేక పూజలు చేసి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. అద్భుతమైన రామప్ప రమణీయ శిల్పాల గురించి గైడ్ విజయ్ కుమార్ వివరిస్తూ పర్యాటకులను ఆనందింపజేశారు. దేవాలయం శిల్పసంపదను చూసి విద్యార్థులు భక్తులు మంత్రముగ్ధులయ్యారు. తదనంతరం రామప్ప సరస్సు లో బోటింగ్ చేస్తూ ఆనందంతో కేరింతలు కొట్టారు. పర్యాటకుల సౌకర్యార్థం రామప్ప దేవాలయం సిబ్బందితోపాటు కేంద్ర పురావస్తు శాఖ, పర్యాటక పోలీసులు, భక్తులకు పలు సౌకర్యాలు కల్పించారు.

నల్లగొండ వార్త

# ఆపరేషన్ కగార్ రాజ్యాంగ విరుద్ధం

**ఎన్ కౌంటర్లన్ని ప్రభుత్వ హత్యాలే**

**పౌర హక్కుల సంఘం (సీఎల్ సీ) రాష్ట్ర అధ్యక్షులు ప్రొ: గడ్డం లక్ష్మణ్**





**నల్గొండ టౌన్ నవంబర్ 30, ప్రభాతవార్త:** ఆపరేషన్ కగారు పేరుతో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం డెడ్ లైన్ పెట్టిమరీ ఆది వాసీలను, మావోయిస్టులను చెప్పడం కోర్ట్ దిక్కారనే అవుతుందని, ఇది పూర్తిగా రాజ్యాంగాన్ని ఉల్లంగించడమేనని పౌర హక్కుల సంఘం (సీ ఎల్ సీ) రాష్ట్ర అధ్యక్షులు ప్రొ,, గడ్డం లక్ష్మణ్ అన్నారు. ఆదివారం నల్లగొండ జిల్లా కేంద్రంలోని లయన్స్ క్లబ్ లో వామపక్ష పార్టీలు, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ప్రముఖ అడ్వకెట్ దర్శనం నర్సింహా అధ్యక్షతన మారేడుమిల్లి, రంపచోడవరం బూటకపు ఎన్ కౌంటర్స్ పై సుప్రీం కోర్ట్ జడ్జిచే విచారణ జర్పించాలని, ఆపరేషన్ కగారు ను విరమించాలని "నిరసన సభ " జరిగింది. ఈసభలో ప్రొ,, గడ్డం లక్ష్మణ్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ.. దేశంలో ఆర్ ఎస్ ఎస్ నేతృత్వంలో మూడవసారి అధికారం లోకి వచ్చిన బీజేపీ ప్రభుత్వం అత్యంత పాశవికంగా ఆదివాసులను, మావోయిస్టులను పట్టుకొని ఎన్ కౌంటర్స్ పేరిట హత్యలు చేస్తున్నదని అన్నారు. డెడ్ లైన్ పెట్టి అంత మొందిస్తామని బహిరంగంగా ప్రకటించి మానవ హననం చేయడం కోర్ట్ దిక్కారనే అవుతుందని అన్నారు. కోర్ట్ లు, చట్టాలు ఈ విషయంలో జోక్యం చేసుకోకుండా అన్ని వ్యవస్థలను బీజేపీ ప్రభుత్వం విధ్వంసం చేసిందని తెలిపారు. దేశంలో జరిగిన ఎన్కౌంటర్స్ అన్ని రాజ్యాంగ విరుద్ధంగా జరుగు తున్నవేనని తెలిపారు. హిడ్మా ఆదివాసులకు హీరో అని, 20 కోట్ల ప్రజల హృద యాలలో చెరగని ముద్ర వేసుకున్నాడని అన్నారు. మారేడుమిల్లి ఘటనపై విచారణ జరపాలని అన్నారు. బీజేపీ ప్రభుత్వం కొనసాగిస్తున్న మానవ హననంపై ప్రజలు నిరసన తెలపాలని పిలుపు నిచ్చారు. విద్యావంతుల వేదిక రాష్ట్ర అధ్యక్షులు అంబటి నాగయ్య, సిపిఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి, సీపీఐ (యంయల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకులు ఆర్. జనార్దన్, బీసీపీ రాష్ట్ర కార్యదర్శి కె. పర్వతాలు మాట్లాడుతూ.. ఫాసిస్ట్ బీజేపీ ప్రభుత్వం తన సొంత అజెండాను అమలు చేయడానికి దేశ సంపదను విదేశీ కార్పొరేట్ కంపెనీలకు కట్టబెట్టడానికి దేశభక్తి ముసుగులో ప్రజా ఉద్యమాలను అణిచి వేస్తుందన్నారు. అభివృద్ధి ముసుగులో సహజ వనరులను విధ్వంసం చేస్తుందన్నారు. దేశ ప్రజలను ప్రేమించలేని బీజేపీ దేశభక్తి గురించి మాట్లాడడం అస్యాస్పదం అన్నారు. కార్పొరేట్ అభివృద్ధి దేశ అభివృద్ధి అనే భ్రమల్లో ప్రజలను ఉంచడానికి దేశభక్తి ముసుగును తగిలించిన మేకవన్నే పులి అన్నారు. అడవి హక్కుల చట్టం, పిసా చట్టం, ఆదివాసి హక్కుల చట్టాలను తుంగలో తొక్కి అడవులను అదానీ, అంబానిలకు అప్పగించి ఆదివాసులను నిర్వాసితులను చేస్తుందని మండిపడ్డారు. కేంద్ర ప్రభుత్వం హిట్లర్ పాలనకు మించి దేశ పౌరులను బూటకపు ఎన్ కౌంటర్ లో చంపివేస్తుందని, న్యాయ వ్యవస్థ, ఆదివాసీ, పౌర, మానవ హక్కుల కమీషన్లు జోక్యం చేసుకొని మానవ హననాన్ని ఆపాలని అన్నారు. అడవుల కొల్లగొట్టి పర్యావరణాన్ని దెబ్బ తీస్తున్న బీజేపీ విధానాలను ప్రజలు ప్రతిఘటించాలని పిలుపు నిచ్చారు. రాజ్యాంగ విరుద్ధంగా తీసుకొచ్చిన ఆపరేషన్ కగార్ విరమించు కోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎం.ఎల్ నర్సిరెడ్డి. సీపీఐ యంయల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకులు అనంత రెడ్డి, ప్రజా ఫ్రంట్ జిల్లా కన్వీనర్ సీహెచ్ సుధాకర్ రెడ్డి, కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి పాలడుగు నాగార్జున, టీ జె. ఎస్ జిల్లా కార్యదర్శి నాగేశ్వర్ రావు, సీపీఐ పట్టణ కార్యదర్శి కె. ఎస్ రెడ్డి, హెచ్ఆర్ఎఫ్ నాయకులు గురూజీ, ఆదివాసీ పోరాట సంఘీభావ వేదిక నాయకులు రాములు, ఇందూరు సాగర్, రైతు కూలీ సంఘం రాష్ట్ర నాయకులు బొమ్మకంటి కొమరయ్య, మట్టి మనిషి పాండు రంగారావు, అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా కార్యదర్శి చిరంజీవి, విద్య పరిరక్షణ కమిటీ గౌరవ అధ్యక్షులు ఆర్ విజయ్ కుమార్, బట్టు రామ చంద్రయ్య, పివైఎల్ జిల్లా కార్యదర్శి బి వి చారి, ఐఎఫ్టీయూ అధ్యక్షులు బొంగురాల నర్సింహ, సీఐటీయూ నాయకులు సత్తయ్య, ఏఐఎస్ఎఫ్ నాయకులు మురళి, పీడీ ఎస్ యూ నాయకులు లోకేష్, రైతు కూలీ సంఘం నాయకులు దుర్గం సైదులు, సీపీఐ లెనిన్, యాదగిరి రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## మొహమ్మద్ లతీఫ్ బిఆర్ఎస్ లో చేరిక

**నల్గొండ రూరల్ నవంబర్ 30, ప్రభాత వార్త:**



నల్గొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ వికలాంగుల విభాగం జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ లతీఫ్ భారత రాష్ట్ర సమితి పార్టీలో మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి సమక్షంలో పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి గులాబీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. మహమ్మద్ లతీఫ్ మాట్లాడుతూ.. గత 25 సంవత్స రాలుగా కాంగ్రెస్ పార్టీలో వుంటూ పార్టీలో 12 సంవత్సరాలుగా విక లాంగుల అధ్యక్షులుగా వుంటూ పార్టీ కోసం పనిచేశానని తెలిపారు. పార్టీ అధికారంలోకి వచ్చాక వికలాంగుడైన తనకు కనీసం ఇందిరమ్మ ఇళ్లు కూడా కేటాయించే స్థితిలో కాంగ్రెస్ పార్టీ లేదంటూ వాపోయారు. ఏదేమైనా ఇన్ని ఎండ్లుగా పార్టీకి సేవ చేసిన ఎలాంటి ఉపయోగం లేదంటూ పార్టీ మారా నని, వికలాంగులు ఎవరు కూడా కాంగ్రెస్ పార్టీ చెప్పే మాటలు నమ్మొద్దని అన్నారు. ప్రస్తుతము జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో వికలాంగులు అందరూ తీకిలీ పార్టీ సర్పంచ్ అభ్యర్థులకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని వేడుకున్నారు. అదేవిధంగా పార్టీ ఇచ్చే కార్యక్రమాల్లో ముందు ఉంటూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు సుంకరి శ్రీనివాస్, సీనియర్ నేతలు పాలకూరి దశరథ పేరుపెల్లి జానయ్య, గుంటూరు అశోక్, సల్వాది సైదులు తదితరులున్నారు.

## తన ధర్మం పట్ల హిందువులు బాధ్యతతో మెలగాలి

**ఓయూ పూర్వ తెలుగుశాఖ విభాగాధిపతి ఆచార్య కసిరెడ్డి వెంకటరెడ్డి**



**నార్కట్పల్లి ప్రభాతవార్త నవంబర్ 30** సనాతన ధర్మం పట్ల, హిందువులు బాధ్యతతో మెలగాలని ప్రముఖ సాహితీవేత్త, ఉస్మానియా యూనివర్సిటీ పూర్వ తెలుగు విభాగాధిపతి ఆచార్య కసిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. భగవద్గీతను ప్రతీ ఒక్కరూ తమ నిజ జీవితంతో అన్వయించుకోవాలని సూచించారు. నల్లగొండ జిల్లా నార్కట్పల్లి మండలంలోని చెర్వుగట్టులో ప్రముఖ అధ్యాత్మిక వేత్త రేగట్టె గోపాల్ రెడ్డి శ్రీ గోపాల గీతా సమితి ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన ఆధ్యాత్మిక సమ్మేళనానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. హిందూ మతం కేవలం విశ్వాస మతమే కాదని అది సమాజానికి జ్ఞాన విజ్ఞానాన్ని అందించే సమున్నత సాధనమన్నారు. భగవద్గీతను ప్రతీ వ్యక్తి తమ నిత్యజీవితంలో ఎలా అన్వయించుకోవాలో ఆయన భక్తులకు వివరించారు. హిందూ మతం గొప్పదని పురాణ కాలం నుంచే సమాజానికి ఎన్నో జీవిత సత్యాలకు దిక్సూచిగా నిలిచిన రామాయణం, భగవద్గీత లాంటి కావ్యాలను ప్రతీ హిందువు తప్పనిసరిగా చదవడమే కాకుండా ఆచరణలో పెట్టాలని వెంకట్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ సమ్మేళనంలో సినీగేయ రచయిత వెనిగళ్ల రాంబాబు,కవి, రచయిత నలవోలు నర్సింహారెడ్డి, పసునూరి జనాబాయి, రేగట్టె జగదీష్ రెడ్డి దామోదర్రెడ్డి, జీనుకల చంద్రయ్య గంట మల్లేశం, గుంటోజు శ్రీధర్, మీలా కిషోర్ కుమార్, ఆందోజు నర్సింహాచారి, చొల్లేటి శ్రీనివాసాచారి, జక్కల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## త్రైత సిద్ధాంత భగవద్గీత ప్రచారం... కులాలు అహేతుకం మతాలు నిషిద్ధం

**పెద్ద అడిశర్లపల్లి, 30 నవంబర్ ప్రభాతవార్త:**



త్రైత సిద్ధాంత ప్రబోధ సేవా సమితి ఇందూ జ్ఞాన వేదిక నల్గొండ కమిటీ" సభ్యుల ఆధ్వర్యంలో నల్గొండ జిల్లా గుడిపల్లి మండల గ్రామంలో త్రైత సిద్ధాంత భగవద్గీత, అనుబంధ త్రైత సిద్ధాంత జ్ఞాన గ్రంథాల ప్రచారం నిర్వహించారు. దైవ జ్ఞానం ప్రకారం కులాలు అహేతుకం అని, మతాలు నిషిద్ధం అని ప్రతి ఒక్కరు తెలుసుకోవాలి అన్నారు.త్రైత సిద్ధాంత భగవద్గీత గ్రంథం శ్రీకృష్ణుడి అసలైన జ్ఞానం ను తెలియజేస్తుంది., ప్రతి ఒక్కరూ కర్మ యోగం విశిష్టత, త్రైత సిద్ధాంత జ్ఞానం తెలుసుకోవాలి అనే ముఖ్య ఉద్దేశంతో భగవద్గీత ప్రచారం చేస్తున్నాము అని , మన శరీరంలో దేవుడు మూడు ఆత్మలు గా విభజింపబడి ఉన్నాడని జీవాత్మ, ఆత్మ, పరమాత్మ ల గురించి తెలుసుకోవడమే త్రైత సిద్ధాంతం అని తెలిపారు, భగవద్గీత లో కర్మయోగం, బ్రహ్మయోగం, భక్తియోగం అనేవి దైవ ధర్మాలు అని వాటి ప్రకారం నడుచుకుంటే కర్మ నుండి బయట పడేసి మనిషికి ముక్తిని ఇస్తాయి అని తెలిపారు.కార్యక్రమంలో త్రైతసిద్ధాంతప్రబోధ సేవాసమితి ఇందూ జ్ఞాన వేదికనల్గొండ కమిటీ అధ్యక్షుడు, సభ్యులు పగిడిమర్రి వెంకటేశం గారు, మేకల శ్రీనివాసులు,మేకల చక్రధర్, చంద్రమోళి, రంగారెడ్డి, కమలాకర్, లింగస్వామి, శంకర్, వెంకటమ్మ, కవిత, సరిత లు పాల్గొన్నారు.

## ఘనంగా మట్టి కవి బెల్లి యాదయ్య సాహిత్య మహోత్సవం

**నార్కట్పల్లి ప్రభాతవార్త నవంబర్ 30**

మట్టికవి, ప్రొఫెసర్ డాక్టర్ బెల్లి యాదయ్య సాహిత్య మహోత్సవం ఆదివారం నల్గొండ మహాత్మాగాంధీ యూనివర్సిటీ లో ఘనంగా జరిగింది. కలవస్తే బాగుండును కవితా పుస్తకాన్ని ప్రకృతి కవి జయరాజు ఆవిష్క రించారు. బెల్లి యాదయ్య కవిత్వంపై వచ్చిన విమర్శల సంకలనం శూద్రకవి పుస్తకాన్ని ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కాలేజీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కాశీం ఆవిష్కరించారు. డాక్టర్ బెల్లి యాదయ్య సాహిత్యంపై పరిశోధకుడు , హైకోర్టు న్యాయవాది విప్లవ్ కుమార్ చేసిన ఎంఫిల్ గ్రంథం అవుట్ లుక్ ను సినీ రచయిత, జాతీయ అవార్డు గ్రహీత సుద్దాల అశోక్ తేజ ఆవిష్క రించారు. ఎంజీ యూనివర్సిటీ వైస్ చాన్సలర్ డాక్టర్ ఖాజా అల్తాఫ్ హుస్సేన్ ఈ కార్యక్రమం లో పాల్గొని ప్రసంగించారు. ఉదయం పది గంటల నుంచి రాత్రి ఏడున్నర గంటల దాకా మూడు సెషన్స్ గా కార్యక్రమం జరిగింది. యూనివర్సిటీ తెలుగు ఎంఎ విద్యార్థులు పాల్గొన్నారు. హైదరాబాద్, నల్గొండ ప్రాంతాల నుంచి సభికులు హాజరయ్యారు. బహుజన సాహిత్యం గురించి ముఖ్య అతిథులు ప్రసంగించారు. ఇంకా ఈ కార్యక్రమంలో.. రచయిత బెల్లి యాదయ్య, కుటుంబ సభ్యులు, బంధువులు, యూనివర్సిటీ అసిస్టెంట్ ప్రొఫెసర్లు ఆనందం, అనితా రాణి, తెలంగాణ వాగ్గేయకారుడు చింతల యాదగిరి, ఆచార్యులు కృష్ణ కౌండిన్య, పగడాల నాగేందర్, కవి మునాస వెంకట్, పాల్గొన్నారు.



## జర్నలిస్టుల సమస్యలు పరిష్కారించాలి

3న జర్నలిస్టుల మహాధర్నాను విజయవంతం చేయాలి

జిల్లా అధ్యక్ష కార్యదర్శులు నరసింహ, కరుణాకర్

భువనగిరి రూరల్ నవంబర్ 30 ప్రభాతవార్త

:జర్నలిస్టుల సమస్యల పరిష్కారంలో రాష్ట్ర ప్రభుత్వం నిరక్ష్యం చూపుతున్నదని టి యు డబ్ల్యూ జె (ఐజేయు) జిల్లా అధ్యక్ష కార్యదర్శులు యంబ నరసింహులు, పోతంశెట్టి కరుణాకర్ అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలో నిర్వహించిన యూనియన్ సమావేశంలో వారు మాట్లాడారు. తెలంగాణ ఉద్యమంలో కీలక భూమిక పోషించిన జర్నలిస్టులు స్వరాష్ట్రంలో పాలకుల వివక్షకు గురవుతున్నారని అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో అందిన భీమా నేడు ఆదుకోని పరిస్థితి నెలకొన్నదని,అక్రిడేషన్ కార్డులు,సమస్యలపరిష్కారం, ఆరోగ్య భీమా పథకం, అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు తదితర డిమాండ్లతో డిసెంబర్ 3న



హైదరాబాద్ లోని రాష్ట్ర సమాచార కమిషనర్ కార్యాలయం ఎదుట తలపెట్టిన మహా ధర్నాలో జిల్లా జర్నలిస్టులందరూ పాల్గొని విజయవంతం చేయాలన్నారు. సమావేశంలో యూనియన్ ప్రింట్ మీడియా పట్టణ అధ్యక్ష కార్యదర్శులు మడికొండ మల్లేశం, కందుల శ్రీనివాస్, ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్ష కార్యదర్శులు పి లక్ష్మీ నారాయణ చారి, వరుణ్,ఎం చెన్నయ్య, జి శ్రీధర్, నల్ల వేణు, ఎండి జమాల్, ముద్ర శివ, శంకర్, దిలీప్, బుగ్గ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## చెక్ పోస్ట్ ల వద్ద ప్రతి వాహనాన్ని తనిఖీ చేయాలి

..జిల్లా కలెక్టర్ హనుమంతరావు.

వలిగొండ నవంబర్ 30 ప్రభాతవార్త

:గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో చెక్ పోస్ట్ ల వద్ద ప్రతి వాహనాన్ని ఆపి తనిఖీ చేయాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు.ఆదివారం మండల శివారు ప్రాంతంలో ఎస్ ఎస్ టి, ఎఫ్ ఎస్ టి చెక్ పోస్ట్ ను ఆకస్మిక తనిఖీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ టీం చెక్ పోస్ట్ వద్ద ఎంతమంది సిబ్బంది విధులు నిర్వహిస్తున్నారని సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు.వచ్చే ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా పరిశీలించాలన్నారు. ఇప్పటివరకు ప్రతిరోజు ఎన్ని వాహనాలు తనిఖీ చేశారని అడిగి తెలుసుకున్నారు. తనిఖీ చేసిన వాహనాల వివరాలు ఎప్పటికప్పుడు రిజిస్టర్లో నమోదు చేయాలన్నారు. 24/7 చెక్



పోస్ట్ వద్ద విధులు నిర్వహించాలన్నారు.పోలీస్, రెవిన్యూ సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ ప్రతి వాహనాన్ని ఆపి వీడియో రికార్డ్ చేస్తూ క్షుణ్ణంగా తనిఖీ చేయాలన్నారు.ఎట్టి పరిస్థితుల్లో విధుల్లో నిరక్ష్యం చేయడానికి వీలులేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ దశరథ, సీనియర్ అసిస్టెంట్ మనోహర్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## టెట్ నుండి మినహాయింపు ఇవ్వాలని ఎంపీకి వినతి

భువనగిరి రూరల్ నవంబర్ 30 ప్రభాతవార్త



:సీనియర్ ఉపాధ్యాయులకు, 2010కి పూర్వం నియామకమైన సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్ నిబంధన నుండి మినహాహింపు ఇవ్వాలని తపస్ జిల్లా అధ్యక్షులు రేపాక ఉమా అన్నారు.టిపియూఎస్ రాష్ట్ర శాఖ పిలుపులో భాగంగా ఆదివారము భువనగిరి లోక్ సభ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డికి హైదరాబాదులోని ఆయన నివాసములో కలిసి పార్లమెంటులో చట్ట సవరణ ద్వారా సీనియర్ ఉపాధ్యాయులకు టెట్ నుండి మినహాయింపు ఇచ్చి వారి ఉద్యోగాలకు రక్షణ కల్పించాలని వినతి పత్రం అందజేశారు. సానుకూలంగా స్పందించిన ఆయన మాట్లాడుతూ పార్లమెంటు సమావేశంలో జీరో అవర్లో ఈ విషయాన్ని ప్రస్తావిస్తానని కేంద్ర మంత్రులతో చర్చించి మినహాయింపుకు తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తపస్ యాదాద్రి జిల్లా అధ్యక్షులు రేపాక ఉమా,గౌరవాధ్యక్షులు పి రామకృష్ణారెడ్డి, యాదగిరిగుట్ట మండల అధ్యక్షులు జి సైదారావు, రాజపేట మండల అధ్యక్షులు డి జానయ్య, తుర్కపల్లి మండల అధ్యక్షులు బి మంజుల పాల్గొన్నారు.

## రెండో విడత గ్రామపంచాయతీ ఎన్నికలకు ప్రారంభమైన సర్పంచుల నామినేషన్ల ప్రక్రియ

వలిగొండ నవంబర్ 30 ప్రభాతవార్త



: రెండో విడత గ్రామపంచాయతీలో ఎన్నికల నిర్వహణకు సర్పంచుల నామినేషన్ ప్రక్రియ ఆదివారం మండలంలో ప్రారంభమైంది. మండలంలోని మొత్తం 37 గ్రామపంచాయతీలు, 330 వార్డు నెంబర్లకు ఎన్నికలు నిర్వహించవలసి ఉంది. 37 గ్రామపంచాయతీలకు 11 క్లస్టర్ గా విభజించి నామినేషన్ల ప్రక్రియ ప్రారంభించారు. ఆదివారం 37 గ్రామపంచాయతీలో 14 నామినేషన్లు దాఖలు అయ్యాయి. 330 వార్డులకు గాను 4 నామినేషన్లు దాఖలయ్యాయి. సర్పంచ్ అభ్యర్థుల నామినేషన్ వివరాలు వెంకటాపురం 1, జంగారెడ్డిపల్లి 3, నరసయ్య గూడెం 2, మొగిలి పాక 2, టేకుల సోమవారం 1, లోతుకుంట 2, రెడ్ల రేపాక 1, పైల్వాన్ పురం 1, గొల్లెపల్లి 1. వార్డు మెంబర్ల నామినేషన్ వివరాలు గుర్నాథ్ పల్లి 1, జంగారెడ్డిపల్లి 3 సభ్యులు నామినేషన్ దాఖలు చేశారు.

## నామినేషన్ల ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించాలి

భువనగిరి రూరల్ నవంబర్ 30 ప్రభాతవార్త



:గ్రామపంచాయతీ ఎన్నికలలో భాగంగా రెండవ విడత ఎన్నికల నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు.ఆదివారం గ్రామపంచాయతీ ఎన్నికల ఫేస్ ॥ నామినేషన్ల స్వీకరణ లో భాగంగా భువనగిరి మండల పరిధిలోని చందుపట్ల,బండ సోమారం క్లస్టర్ ల పరిధిలో నామినేషన్ల స్వీకరణ ప్రక్రియను పరిశీలించిన జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.గ్రామ సర్పంచులు, వార్డుల వారీగా వివరాలు క్లుప్తంగా పరిశీలించి నామినేషన్ పత్రాలు తీసుకోవాలని అన్నారు.అభ్యర్థులకు కల్పిస్తున్న సేవలు,భద్రత ఏర్పాట్లను పరిశీలించారు. ప్రతి కేంద్రంలో క్రమశిక్షణ, నిబంధనలు కచ్చితంగా పాటించాలని, రిజర్వేషన్లను కల్పించిన వారికి కుల ధ్రువీకరణ పత్రాల పరిశీలన ,అభ్యర్థులు కరెంట్ బ్యాంకు ఖాతా సమర్పించాల్సి ఉంటుందని తెలిపారు. నామినేషన్లు వేసే వ్యక్తులు సమయమనం పాటించాలని,గుంపులుగా ఉండకూడదన్నారు. పోలీస్ అధికారులు ప్రత్యేక నిఘా పెట్టి నామినేషన్ల స్వీకరణ సజావుగా జరిగేలా చూడాలన్నారు. అధికారులు ఎన్నికల నియమాలు పాటిస్తూ ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా విధులు నిర్వహించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు




## నామినేషన్ల పర్వం షురూ

బీబీనగర్, నవంబర్ 30 ప్రభాతవార్త

:స్థానిక ఎన్నికల్లో భాగంగా మండల పరిధిలోని 34 గ్రామపంచాయతీ పరిధిలో నామినేషన్ల పర్వం ఆదివారం మొదలైనది. 34 గ్రామ పంచాయతీల సర్పంచ్ స్థానాలకు, 284 వార్డ్ సభ్యుల స్థానాలకు డిసెంబర్ 14న ఎన్నికలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో ఆదివారం వివిధ గ్రామాల సర్పంచ్ స్థానాలకు వార్డు సభ్యులకు నామినేషన్లు వివిధ పార్టీల అభ్యర్థులు తమ నామినేషన్లు దాఖలు చేశారు. 34 గ్రామపంచాయతీలకు గాను 24 మంది తమ నామినేషన్లు దాఖలు చేశారు. 53 వార్డు సభ్యుల నామినేషన్లు దాఖలు అయ్యాయి. బీబీనగర్ సర్పంచ్ స్థానానికి 2, రహీంఖాన్ గూడెం 1, వెంకిర్యాల. 1, పల్లెగూడెం 1, బ్రాహ్మణపల్లి. 1, లక్ష్మీ దేవి గూడెం. 1, రాఘవపురం 1, కొండమడుగు. 3, నెమురు గొమ్ముల 1, గూడూరు. 2, ఎర్రబెల్లి తండా. 1, గుర్రాల దండి 1, పెద్ద పలుగు తండా. 1, చిన్న రావుల పల్లి. 1, మగ్దూంపల్లి. 2, గొల్లగూడెం. 2, మాదారం. 1, రాయి పహాడ్ 1 సభ్యులు తమ నామినేషన్ దాఖలు చేశారు. ఇంకా కొన్ని గ్రామాల్లో ఆదివారం నామినేషన్లు దాఖలు కాలేదు.

## రెండవ విడత నామినేషన్ల పర్వం షురూ

భువనగిరి రూరల్ నవంబర్ 30 ప్రభాతవార్త

:స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా భువనగిరి మండలంలోని 34 గ్రామ పంచాయతీల పరిధిలో 11 క్లస్టర్లు నామినేషన్ల ప్రక్రియకు ఏర్పాటు చేశారు. ఆదివారం 34 గ్రామపంచాయతీలకు మొదటిరోజు సర్పంచ్ అభ్యర్థులుగా 31 మంది నామినేషన్లు దాఖలు చేయగా 294 వార్డులకు 64 మంది వార్డు మెంబర్లుగా నామినేషన్లు దాఖలు చేసినట్లు సంబంధిత అధికారులు తెలిపారు.

## బిజెపి ఆధ్వర్యంలో ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం

యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త:



ఓబీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని ఎన్నికల ముందు చేసిన హామీని కాంగ్రెస్ ప్రభుత్వం నిలబెట్టుకోలేదని ఆరోస్తూ, భారతీయ జనతా పార్టీ పట్టణ అధ్యక్షులు రత్నపురం బలరాం ఆధ్వర్యంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి వ్యతిరేకంగా దిష్టిబొమ్మ ను దగ్ధం చేశారు.ఈ సందర్భంగా ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు డి.లక్ష్మీ నారాయణ మాట్లాడుతూ డిక్లరేషన్ పేరుతో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇస్తామని ఇచ్చిన హామీని కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విస్మరించిందని ఆరోపించారు .అధికారంలోకి వచ్చిన తరువాత హామీలన్నీ తుంగలో తొక్కుతూ, స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా బీసీలను తీవ్రంగా నష్టపరిచే విధంగా నిర్ణయాలు తీసుకుంటోందని విమర్శించారు.రిజర్వేషన్ల అంశంలో కాంగ్రెస్ వెనక్కి తగ్గడాన్ని బీజేపీ తీవ్రంగా వ్యతిరేకిస్తున్నదని, బీసీలకు న్యాయం జరిగే వరకు పార్టీ కార్యకర్తలు ఉద్యమాన్ని కొనసాగిస్తారని ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు:సుర్వి శ్రీనివాస్ గౌడ్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ మాయా దశరథ, తంగళ్లపల్లి గిరిధరాచారి, ఓబీసీ మోర్చా పట్టణ అధ్యక్షులు కట్కు మోజు ఉషా కిరణ్, పట్టణ ప్రధాన కార్యదర్శి రాళ్లబండి కృష్ణచారి, ఉడుత భాస్కర్, కొల్లోజు సతీష్, యాట వెంకటేష్, తిరుమలేష్, కొలిచెలిమ మల్లికార్జున, నరాల రమేష్, కనుకుంట్ల రమేష్, ఎదగని సంతోష్, తెల్జురి శివలింగం, తాడూరి రాజు, గీస కొండల్, వస నర్సింగ్, రాజు చారి, ఎరుపుల శివ, దుబ్బాసి అజయ్, బరిగ సాయి, మేడ సాయి తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయంపై వచ్చిన ఆరోపణలు అవాస్తవం

సూర్యాపేట టౌన్, నవంబర్ 30, (ప్రభాతవార్త):
విద్యానగర్ రామలింగేశ్వర స్వామి దేవాలయంపై సోషల్ మీడియాలో వచ్చిన వార్తలలో వాస్తవం లేదని, కొందరు కావాలనే వీడియోలు తీసి ఆలయ ప్రతిష్ఠ దెబ్బ తినే విధంగా దుష్ప్రచారం చేస్తున్నారని ఆలయ కమిటీ చైర్మన్ అనంతుల గణేష్ రామలింగయ్య అన్నారు.ఆదివారం రాత్రి దేవాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆలయంలో నిత్యం అర్చనలు, అభిషేకాలు, హోమాలు జరుగుతున్నాయని తెలిపారు. కార్తీకమాసంలో జరిగిన పూజలలో పెద్ద ఎత్తున అయ్యప్ప స్వాములు, శివ స్వాములు, ఇతర స్వాములు, భక్తులు పాల్గొన్నారని అన్నారు.ఇటీవల సుబ్రహ్మణ్య స్వామి కళ్యాణం జరిగిన రోజున ఊరేగింపులో భక్తులు సంతోషంగా నృత్యాలు చేస్తూ ఆలయంలోకి రావడం జరిగిందని అన్నారు.అనంతరం ఆలయ ప్రధాన అర్చకులు రెంటాల సతీష్ శర్మ మాట్లాడుతూ తాను గత 11 సంవత్సరాలనుండి దేవాలయంలో పూజలు చేస్తున్నానని అన్నారు. రామలింగేశ్వర స్వామి దేవాలయం ఈ ప్రాంతంలో ఎంతగానో ప్రసిద్ధి చెందిందని, స్వాములు ఇక్కడికి వస్తున్నారని, తాము ఆలయ పవిత్రతను పెంచుతున్నామే తప్ప దెబ్బతినే కార్యక్రమాలు చేయడం



లేదని అన్నారు.ఆలయంలో మహిళా భక్తులు నిత్యము సేవకు వస్తున్నారని, వారి మనోభావాలు దెబ్బతినే విధంగా ప్రచారం చేయడం మంచిది కాదన్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు అనంతుల సూర్యనారాయణ,అనంతుల సందీప్ కుమార్ ,అనంతల దుర్గాప్రసాద్, కమిటీ సభ్యులు వాసా కృష్ణ, తెల్ల ప్రభాకర్ రావు,భరత్, వెంకటేశ్వర్లు, భక్తులు పాల్గొన్నారు.

# బ్యాలట్ బాక్సులొచ్చేసాయ్

గూడూరు, నవంబర్ 30, ప్రభాతవార్త
మండలంలో పంచాయతీ ఎన్నికల నిర్వహణకు సంబంధించి పనులన్నీ నిర్దేశిత కార్యాచరణ ప్రకారం చకచకా కొనసాగుతున్నాయి. రాష్ట్రంలో గ్రామపంచాయతీ ఎన్నికలు మూడు దశల్లో నిర్వహించేందుకు రాష్ట్ర ఎన్నికల కమీషన్ షెడ్యూలు విడుదల చేసిన విషయం తెలిసిందే. మహబూబాబాద్ జిల్లాలో మొదటి దశలో నిర్వహించే మండలాల జాబితాల్లో గూడూరును కూడా చేర్చడంతో నవంబర్ 27న నోటిఫికేషన్ జారీ చేసి ఆరోజు నుండే మండలంలో నామినేషన్ల ప్రక్రియ చేపట్టి మూడు రోజుల్లో పూర్తి చేసారు. మొదటి దశ ఎన్నికల పోలింగ్ ఈనెల 11న (డిసెంబర్) జరగనుంది. మండలంలోని 41 గ్రామపంచాయతీలకు ఈ ఎన్నికల ప్రక్రియ కొనసాగుతుండగా 41 సర్పంచ్, 354 వార్డు స్థానాలకు పోలింగ్ జరగనుంది. ఇందుకొరకు ఆయా గ్రామపంచాయతీల పరిధిలో వార్డుకొక పోలింగ్ కేంద్రం చొప్పున మొత్తం 354 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయనున్నారు. కాగా పోలింగ్‌కు అవసరమైన బ్యాలట్ బాక్సులు ఆదివారం మండల పరిషత్ కార్యాలయానికి చేరుకున్నాయి. మొత్తం 467 బ్యాలట్ బాక్సులను అందుబాటులోకి తెచ్చి సిద్ధంగా ఉంచారు. సర్పంచ్, వార్డు సభ్యులకు వేరువేరు రంగులలో ఉండే బ్యాలట్ పేపర్లను పోలింగ్‌కు ఉపయోగించనున్నారు. పోలింగ్ అవసరాన్ని బట్టి మండలానికి 354 బ్యాలెట్ బాక్సుల అవసరం ఉండగా కొన్ని అదనంగా అందుబాటులో ఉంచేందుకు ఎక్కువ బ్యాలెట్ బాక్సులు మండలానికి తరలించినట్లు సమాచారం.

# నామినేషన్ల పరిశీలన ప్రక్రియ పూర్తి

గూడూరు, నవంబర్ 30, ప్రభాతవార్త
మొదటి దశ పంచాయతీ ఎన్నికలు జరుగుతున్న గూడూరు మండలంలో ఆదివారం నామినేషన్ల పరిశీలన ప్రక్రియ ప్రశాంతంగా ముగిసింది. పంచాయతీ ఎన్నికల షెడ్యూల్‌లో భాగంగా నవంబర్ 27 నుండి మూడు రోజుల పాటు నామినేషన్ల స్వీకరణ చేపట్టారు. మండలంలోని 41 గ్రామపంచాయతీల సర్పంచ్, వార్డుల స్థానలకు నామినేషన్లు స్వీకరించేందుకు గాను 12 క్లస్టర్లు ఏర్పాటు చేసి ఆయా క్లస్టర్ కేంద్రాల్లో అభ్యర్థుల నుండి నామినేషన్లు స్వీకరించారు. మండల వ్యాప్తంగా సర్పంచ్ స్థానాలకు 329, వార్డు స్థానాలకు 1048 నామినేషన్లు దాఖలయ్యాయి. కాగా ఆదివారం సదరు నామినేషన్ల పరిశీలన ప్రక్రియను ఆయా క్లస్టర్ కేంద్రాల్లో ఆదివారం ఉదయం నుండి రాత్రి 9 గంటల వరకు సంబంధిత ఆర్వోల ఆధ్వర్యంలో పూర్తి చేసారు. మండలంలోని బొల్లెపెల్లి క్లస్టర్ పరిధిలోని మూడు గ్రామపంచాయతీల వార్డు స్థానాలకు దాఖలు చేసిన మూడు నామినేషన్లు తిరస్కరణకు గురైనట్లు తెలిసింది. ఇక్కడ మినహా దాదాపు అన్ని క్లస్టర్ కేంద్రాల్లో ఒక్క నామినేషన్ కూడా తిరస్కరణకు గురి కాలేదని తెలిసింది. నోటిఫికేషన్ కార్యాచరణ ప్రకారం డిసెంబర్ 1న అభ్యంతరాల స్వీకరణ, 2న అభ్యంతరాల పరిష్కారం, 3న నామినేషన్ల ఉపసంహరణ తర్వాత అదే రోజు సాయంత్రం అంతిమంగా బరిలో నిలిచే అభ్యర్థులను ప్రకటించి వారికి ఎన్నికల గుర్తులు కేటాయించనున్నారు. ఆ మరుసటి రోజు నుండి పోటీలో ఉన్న అభ్యర్థుల ఎన్నికల ప్రచారం తర్వాత 11న పోలింగ్ నిర్వహించనున్నారు. నామినేషన్ల పరిశీలన సందర్భంగా మండలంలో ఏర్పాటు చేసిన క్లస్టర్ కేంద్రాలు ఆదివారం అభ్యర్థులతో మరోమారు కిటకిటలాడిపోయాయి.

# ఉచిత వైద్య శిబిరం

నవంబర్30(ప్రభాతవార్త)



కాజీపేట్ మండల్ ధన్వంతరి మెడికల్ క్యాంపు బాపూజీ నగర్ ఎస్.ఎం క్లినిక్ ఆవరణలో అరుంధతి మాదిగ కుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు.50మంది రోగులకు పైగా పరీక్షి ంచారు.నడుము నొప్పి,కండరాల,నొప్పులు,మెడనొప్పి,కీళ్లనొప్పులు.తదితర వ్యాధులు కలిగిన వారు వచ్చి ఈ క్యాంప్ నందు డాక్టర్ చేత పరీక్షలు చేయించుకున్నారు.ఇలాంటి క్యాంపులను సంక్షేమ సంఘం ద్వారా ఇంకా అనేక నిర్వహిస్తామని ప్రజలకు అందుబాటులో ఉంటామని, ప్రజల ఆరోగ్యమే మహాభాగ్యంగా భావిస్తామని వారు తెలియజేశారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే,కేఆర్.నాగరాజు



నవంబర్30(ప్రభాతవార్త)
కాజీపేట్ మండల్ మడికొండ సుశీల్ గార్డెన్స్ నందు మెట్టుగుట్ట ఆలయ కమిటీ చైర్మన్,పైడిపాల. రఘుచందర్,బంధువులు తాండూరి,అఖిల, దిలీప్ ల వివాహ మహోత్సవంలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే,విశ్రాంత ఐపీఎస్ అధికారి,కేఆర్.నాగరాజు ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీనాయకులు,కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.




# 200304 పదవ తరగతి బ్యాచ్ విద్యార్థుల అపూర్వ కలయిక.

.కేసముద్రం,నవంబర్ 30, ప్రభాతవార్త...



... కేసముద్రం మున్సిపాలిటీలోని విలేజ్ కేసముద్రం జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో 200304 విద్యా సంవత్సరంలో 10వ తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థులు పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక వేడుకను అదే పాఠశాలలో ఆదివారం ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక కు విద్యార్థులు ఉపాధ్యాయులు హాజరైనారు.ఈ సందర్భంగా కలుసుకున్న విద్యార్థులు మాట్లాడుతూ... ప్రస్తుత పరిచయం చేసుకుంటూ చిన్ననాటి మరుపురాని జ్ఞాపకాలను మర్చిపోని అనుభూతులుగా చెప్పుకుంటూ మధుర జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. ఉపాధ్యాయులు చెప్పిన పాఠాలతో మేము ప్రస్తుతం మంచి స్థానాల్లో ఉన్నామని తెలిపారు.అదేవిధంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ... ఆనాటి విషయాలను విద్యార్థులతో పంచుకున్నారు. విద్యార్థులు ఇంకా ఉన్నత స్థానాలను అధిరోహించాలని అభిలాషించారు. అనంతరం ఉపాధ్యాయులు నారాయణ రావు, జగన్మోహన్ రెడ్డి, శ్రీనివాస్,వెంకన్న, మమతా,సురేష్, పుష్పలీల,లక్ష్మ ణ్, నరేందర్ రెడ్డి,వసంత లను విద్యార్థులు గౌరవంగా శాలువాలతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు సుభాష్, గాజగోని వీరన్న,మేకల సురేష్,దురేష్,నరేష్, అనిల్,రమేష్,సుదీర్, పరమేశ్వర్,నాగేష్,సరిత,మనీషా, యాకమ్మ,కవిత, ఉమారాణి తదితరులు పాల్గొన్నారు.

# మాజీ జెడ్పిటిసి కి మాతృ వియోగం

గూడూరు, నవంబర్ 30,ప్రభాతవార్త...
గూడూరు మాజీ జెడ్పిటిసి, మహబూబాబాద్ జెడ్పి మాజీ కోఆప్షన్ సభ్యుడు ఎండి కాసిం మాతృవియోగానికి గురయ్యారు. మండలంలోని మట్టెవాడ గ్రామంలో నివాసముంటున్న ఆయన తల్లి ఎండి దౌలత్ బి (87) అస్వస్థత గురికాగా శనివారం మహబూబాబాద్ లోని ఒక ప్రైవేటు ఆసుపత్రికి తరలించి చికిత్స చేయిస్తుండగా ఆదివారం రాత్రి ఆమె తుది శ్వాస విడిచారు. ఈ విషయం తెలుసుకున్న పలువురు తమ సంతాపాన్ని వ్యక్తం చేశారు.

# 62వ డివిజన్ కార్పొరేటర్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరికలు

నవంబర్30(ప్రభాతవార్త)
కాజీపేట్ మండల్ కాజీపేట్ సోమిడి 62వ డివిజన్,మంతుర్తి. ఐలయ్య నగర్ కాలనీ వాసులు,జక్కుల.రవీందర్ యాదవ్,62వ డివిజన్ కార్పొరేటర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో కాలనీ ప్రజల విశ్వాసానికి కృతజ్ఞతలు తెలియజేస్తూ,వారి సేవలో ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో,63వ డివిజన్ కార్పొరేటర్ విజయశ్రీరా జాలి,కాంగ్రెస్ పార్టీలో చేరిన,సభ్య లు,ఉండ్రా తి.రమేష్,మా మిడి.రాజయ్య,,ఐలయ్య,భిక్షపతి,సుధాకర్,సమ్మయ్య,కిరణ్,సందీప్,రవి,య ాకయ్య,సంజీవ్,రాములు,మంగ,మమత తదితరులు పాల్గొన్నారు.



## పార్టీ ప్రతిష్టకు భంగం కలిగిస్తే కఠిన చర్యలు



హుజూర్ నగర్ రూరల్, నవంబరు 30 , ప్రభాతవార్త :

కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టకు భంగం వాటిల్లేగా ఎవరైనా పనిచేస్తే వారిని పార్టీ నుండి సస్పెండ్ చేసి చర్యలు తీసుకొనున్నట్లు ఆ పార్టీ మండల అధ్యక్షుడు చక్కర వీరారెడ్డి అన్నారు .ఆదివారం మండలంలోని గోపాలపురం గ్రామంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ సమావేశం మాజీ సర్పంచ్ శాసనాల నాగ సైదయ్య అద్యక్షతన నిర్వహించారు . ఈ సమావేశంలో వెలిశెట్టి బ్రహ్మం కొన్నాళ్లుగా పార్టీవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నాడని పలు మార్లు పిర్యాదులు తమ దృష్టికి వచ్చినట్లు చెప్పారు. క్రమ శిక్షణా చర్యలలో బాగంగా బ్రహ్మంను ఆ పదవి నుంచి తొలగిస్తున్నట్లు పేర్కొన్నారు . గ్రామ శాఖ అధ్యక్షుడి గా గ్రామానికి చెందిన చీకూరి అంజయ్య ను నియమించినట్లు వీరారెడ్డి ప్రకటించి నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు కృషి చేయాలన్నారు. ఆలాగే పార్టిలో ఉండి పార్టీకి ద్రోహం చేస్తే సహించేది లేదని ,కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఈ సందర్భంగా అంజయ్య మాట్లాడుతూ తన పై నమ్మకము ఉంచి గ్రామ శాఖ భాద్యతలు అప్పజెప్పినందుకు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి , రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఈడ్పుగంటి సుబ్బారావు, ఐ ఎన్ టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యరగాని నాగన్న గౌడ్,పీసీసీ మెంబర్ దొంగరి వెంకటేశ్వర్లు,బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అరుణ్ కుమార్ దేశ్ ముఖ్ లకు కృతజ్ఞతలు తెలిపారు . క్రమ శిక్షణ తో పార్టీ ని బలోపేతం చేసి రానున్న ఎన్నికల్లో పార్టీని బలపరిచి అన్నీ ఎన్నికల్లో తమ అబ్యర్థులను గెలిపించుకోవటానికి కృషి చేయన్నున్నట్లు చెప్పారు . ఈ సమావేశంలో మాజీ ఎంపిపి గూడెపు శ్రీనివాస్, మాజీ కోప్షన్ సభ్యులు షేక్ దస్తగిరి, చీకూరి సోమయ్య, యంగళ్ రెడ్డి రాంచంద్రారెడ్డి, ఐ ఎన్ టియుసి నియోజకవర్గ అధ్యక్షులు బెల్లంకొండ గురువయ్య, కాల్వ పెద్ద వెంకటేశ్వరావు, షేక్ బందేల్లి, మాసంపల్లి సైదులు, చీకూరి మల్లిఖార్జున్, వెలిశెట్టి ఆంజనేయులు, చీకూరి రామయ్య,యర్రబోలు అనిల్, చీకూరి గోవింద రావు, వెలిశెట్టి నాగేశ్వరరావు, నందిగామ సుందరయ్య,రెమిడాల నర్సింహారావు,నిడిగోండ భూషయ్య, హుస్సేన్,షేక్ నాగుల్ మీరా తదితరులు పాల్గొన్నారు.

## సిఎస్ఎం 19 వ ప్రోవిన్స్ గేమ్స్ లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులు



హుజూర్ నగర్ రూరల్ , నవంబర్ 30 , ప్రభాతవార్త :

హుజూర్ నగర్ మండలం వేపల సింగారం గ్రామంలోని ఆర్సిఎం స్కూల్ విద్యార్థులు కోదాడ లోని జోసెఫ్ సీసీ రెడ్డి కాన్వెంట్లో నిర్వహించిన 19వ సిఎస్ఏ గేమ్స్ లో అత్యుత్తమ ప్రతిభ కనపరిచినట్లు పాఠశాల హెచ్ఎం ఉష ఆదివారం తెలిపారు. ఈ నెల 26 నుండి 28 వరకు నిర్వహించిన 19 వ ప్రోవిన్స్ గేమ్స్ లో కోకో లో బాలురు, బాలికలు ప్రథమ బహుమతి గెలుచుకున్నట్లు తెలిపారు . కబడ్డీ లో బాలుర విభాగంలో ద్వితీయ బహుమతి, 100 మీటర్ రన్నింగ్ లో బాలుర విభాగంలో ప్రథమ, తృతీయ బహుమతులు ,బాలికల విభాగంలో ప్రథమ స్థానంలో విజేతలుగా నిలిచారు . 200 మీటర్స్ రన్నింగ్ లో బాలురు ప్రథమ , తృతీయ , బాలికలు ప్రథమ బహుమతి గెలుచుకున్నారని పేర్కొన్నారు . 400 మీటర్లు రిలే రన్నింగ్ పోటీలో బాలురు తృతీయ స్థానం సాధించారు. విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఆటల పోటీలలో విజేతలైన వారిని పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు ఉష అభినందించారు . కార్యక్రమంలో పిఈటి పులిచర్ల రవీందర్ రెడ్డి, స్కూల్ ఉపాధ్యాయులు , విద్యార్థులు పాల్గొన్నారు.

## సిపిఎం బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులను గెలిపించండి



పాలకవీడు,నవంబర్,30, ప్రభాతవార్త

పాలక వీడు మండల కేంద్రంలో సిపిఎం పార్టీ మండల కమిటీ సమావేశం ముషం నరసింహ అధ్యక్షతన జరిగినది. ఈ సమావేశంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పారేపల్లి శేఖర్ రావు సిపిఎం మండల కార్యదర్శి కందగట్ల అనంత ప్రకాష్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడుతున్న సిపిఎం పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు ఈ దేశంలో బిజెపి మతతత్వ రాజకీయాలు చేస్తున్నదని ఆయన విమర్శించారు ప్రశాంతంగా జరగవలసిన పంచాయతీ ఎన్నికల్లో మద్యం ప్రభావం డబ్బు ప్రభావం విపరీతంగా పెరిగిందని ప్రజలు నిస్వార్ధంగా ప్రజల పక్షాన పోరాడే సిపిఎం పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు ఈ సమావేశంలో పిఎసిఎస్ వైస్ చైర్మన్ పగడాల మట్టేష్ మాజీ ఎంపీటీసీ దొంగల వెంకటయ్య మాజీ సర్పంచ్ గుర్రం ధనమూర్తి వడ్డే సైదయ్య దిద్దకుంట్ల పురుషోత్తంరెడ్డి ఎర్రెడ్ల మల్లారెడ్డి తురికొండ వెంకటేశ్వర్లు ఆర్లపూడి వీరభద్రం మాతంగి ఏసురత్నం పరంగి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## చట్టసభల్లో బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలి



హుజూర్ నగర్ టౌన్, నవంబర్ 30, ప్రభాతవార్త :


చట్టసభల్లో బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు ఇచ్చేవరకు ఉద్య మాన్ని కొనసాగిస్తామని బీసీ హక్కుల సాధన సమితి తెలంగా ణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళి పాళ ధనుంజయ నాయుడు స్పష్టం చేశారు. ఆదివారం ఆయ న హుజూర్ నగర్ పట్టణం లో అను మాల లింగయ్య భవన్ లో బిసి ముఖ్య నాయకుల సమావే శంలో మాట్లాడుతూ జనగణల లో కులగణన చేపట్ట కుండా గత 11 సంవత్సరాలుగా కేంద్ర ప్రభు త్వం చేస్తున్న నిర్లక్ష్యవైఖరి కి నిరసనగా దేశవ్యాప్తంగా వెల్లు వెత్తిన ఉద్యమాలకు ఎట్టకేలకు కేంద్ర ప్రభుత్వం దిగివచ్చి కులగ ణన చేసేందుకు ముందుకు వచ్చి ఆర్డినెన్స్ జారీ చేయడమే బీసీల మొదటి విజయమని అన్నారు. అంతే కాకుండా బీసీలకు రాజ్యా గ బద్ధమైన హక్కులు న్యాయమై న డిమాండ్లు కూడా పరిష్కరించే వరకు ఉద్యమాలను కొనసాగిం చాలని బీసీ లకు పిలుపు నిచ్చా రు. కులగణన లెక్కలు రాగానే విద్య ఉద్యోగ, ఆర్థిక, రాజకీయ రంగాలలో బీసీల వాటా దక్కిం చుకోవడం ఖాయం అన్నారు. మన దేశం ప్రపంచంలో అగ్ర దే శంగా అభివృద్ధి చెందుతుందని పాలకులు పేర్కొంటున్న దేశంలో 56 బీసీలు వివక్షతకు గురవు తుంటే దేశం ఎలా అగ్రరాజ్యం అవుతుందని ప్రశ్నించారు. కేంద్రంలో అధికారంలో ఉన్న ఎన్డీఏ ప్రభుత్వానికి బీసీల పట్ల చిత్తశుద్ధి ఉంటే తక్షణమే చట్టస భల్లో బీసీలకు 50 రాజకీయ రిజర్వేషన్ కల్పించాలని కోరారు. కేంన్ద్రలో బీసీలకు ప్రత్యేక మంత్రి త్వ శాఖ ఏర్పాటు చేయాలన్నా రు. బీసీల కు విద్యా ఉద్యోగ రిజ ర్వేషన్లపై విధించి ఉన్న ఉన్న క్రిమిలేయర్ ఎత్తివేయాలని ఎస్సీ ఎస్టీ అట్రా సిటీ కేసుల్లో బీసీలకు మినహా యింపు ఇవ్వాలని అ న్నారు. ఈ సమావేశంలో కౌలు రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్య దర్శి కొప్పోజు సూర్యనారాయణ తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కంబాల శ్రీనివాస్ మఠంపల్లి మండల సిపి ఐ కార్యదర్శి అమరారపు పున్న య్య పాల్గొన్నారు






## డబ్బు ప్రామాణికంగా ఎన్నికలలో పోటీ చేయవద్దు

నేరేడుచర్ల నవంబర్ 30 ప్రభాత వా ర్త



సర్పంచ్ అభ్యర్థులు డబ్బు ప్రామాణికంగా ఎన్నికల్లో పోటీ చేయొద్దని మాజీ సర్పంచ్ లసంఘం జిల్లా నాయకులు మాజీ సర్పంచ్ సుంకర క్రాంతి కుమార్ ఆదివారం సూచించారు, రాజకీయాల మీద ఆసక్తితో, పుట్టిన గ్రామానికి సేవ చేయాలనే ఆలోచన రావడం ఆనందమేఅయినా ప్రస్తుతరాజకీయాలు డబ్బు చుట్టూ తిరుగుతున్న నేపథ్యంలో ఎన్నికల్లో విచ్చలవిడిగా డబ్బు ఖర్చు చేసి అప్పుల పాలు కావద్దని, అతిగా ఊహించుకొని డబ్బును వృధా చేయొద్దని కోరారు అభిమానిస్తున్నామని మన చుట్టూ ఉన్న మనవారే మనకు ఇబ్బందులు కలగ చేస్తారని, అండగా ఉండాల్సిన నాయకులు ప్రజాప్రతినిధులు ఏదో చేస్తారన్న అత్యాశతో ఉండవద్దని, జనం బాధలు తెలిసి జనంలో ఒకడిగా ఉంటూ సాధ్యమైనంత మేర ప్రభుత్వ నిధులతోపాటు , గ్రామాభివృద్ధిని కాంక్షించే వారి సలహా సూచనలతో ముందుకెళ్లాలనుకోవాలి తప్ప అన్ని సజావుగా జరిగిపోతాయని అనుకోవడంఅత్యాశఅవుతుందన్నారు. ఇప్పటికీ రాష్ట్రస్థాయిలో ఎంతోమంది సర్పంచులు చేసిన పనులకు బిల్లులు రాక ఆస్తుల అమ్ముకొని వీధిన పడిన పరిస్థితులు గమనించాలన్నారు. ఓటర్లు కూడా నిజాయితీగల అభ్యర్థులను, అందుబాటులో ఉండి సేవ చేసే వారిని ఎన్నుకునేలా నిర్ణయం తీసుకోవాలని కోరారు.

## వైభవంగా గోమాతకు పూజలు



మేళ్ళచెర్వు నవంబర్ 30 ప్రభాత వా ర్త

స్థానిక శ్రీఇష్ట కామేశ్వరి సమేత శ్రీస్వయంభు శంభులింగేశ్వర స్వామి, శ్రీగోదా భూనీల సమేత శ్రీవేంకటేశ్వరస్వామి శ్రీనగర్ కాలని శ్రీదేవి భూదేవి సమేత శ్రీ కళ్యాణ వేంకటేశ్వరస్వామి ప్రియానగర్ శ్రీకొదండరామ స్వామి ఆలయాలలో ఆదివారం గోమాతకు పూజలు సూర్యనమస్కారములు, సూర్యఅర్చనలు. శ్రీవిష్ణుసహస్ర నామ పారాయణములు అభిషేకములు, మంగళహారతులు, దైవనామ స్మరణ భజనలు, గుడిసేవలు, అనేక ఆరాధనలు, విశేష పూజలు వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో నాగెళ్ళ శంభిరెడ్డి, చాగంరెడ్డి, శంభిరెడ్డి, కొంకపాక శివవిష్ణువర్ధన శర్మ, శివధనుంజయ శర్మ, సుదర్శనం ప్రసాదాచార్యులు, మోహన కృష్ణమా చార్యులు, నల్లాన్ చక్రవర్తుల వెంకట ప్రసాదాచార్యులు, చెట్లూరి వాసుదే వాచార్యులు, భట్టర్ శేషు, స్వర్ణయాజి వెంకటనారాయణ, వామదేవ శివా చార్య, మారేపల్లి పవన్ కుమారాచార్యులుతో పాటు భక్తులు పాల్గొన్నారు.

## మండలంలో 6 నామినేషన్ల స్వీకరణ కేంద్రాలు

నేరేడుచర్ల నవంబర్ 30 ప్రభాతవార్త

స్థానిక ఎన్నికల నేపథ్యంలో మండలంలో మూడో విడతలో నిర్వహించనున్న గ్రామ పంచాయతీ ఎన్నికలకు సంబంధించిన నామినేషన్ల దాఖలు చేసే కేంద్రాల వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలో 19 గ్రామ పంచాయతీలు 168 వార్డులు ఉండగా 22,142 మంది ఓటర్లు ఉన్నారు. మూడో విడత ఎన్నికల్లో భాగంగా సర్పంచ్, వార్డులకు పోటీ చేసే అభ్యర్థులు ఈనెల 3 నుంచి నామినేషన్లు వేయడానికి ఆరు క్లస్టర్లుగా ఏర్పాటు చేశారు. మండలంలోని దిర్శించర్ల, రోళ్ళవారిగూడెం, కందులవారిగూడెం గ్రామాలకు చెందిన అభ్యర్థులు దిర్శించర్ల జీపీలో, చిల్లేపల్లి, బోడల్ దిన్న, పులగంబండ తండా, బూర్గులతండా అభ్యర్థులు చిల్లేపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయంలో, పెంచికల్ దిన్న వైకుంఠాపురం, జానల్ దిన్న అభ్యర్థులు పెంచికల్ దిన్న జీపీలో, ఫత్తెపురం, బక్కయ్యగూడెం, లాల్లక్ష్మీపురం, మేడారం అభ్యర్థులు ఫత్తెపురం గ్రామ పంచాయతీలో, ముకుందాపురం, దాచారం, యల్లారం అభ్యర్థులు ముకుందాపురం జీపీలో, సోమారం, కల్లూరు అభ్యర్థులు సోమారం గ్రామ పంచాయతీలో నామినేషన్లు వేసే విధంగా అధికారులు అన్నీ ఏర్పాట్లు సిద్ధం చేశారు




# యాదగిరిగుట్టలో నూతన అన్న ప్రసాద భవనం ప్రారంభం.

యాదగిరిగుట్ట,నవంబర్ 30,ప్రభాతవార్త :ప్రసిద్ధ పుణ్యక్షేత్రం యాదగిరి లక్ష్మీనరసింహస్వామి వారి దేవస్థానం సన్నిధిలో కొండ కింద విశాలమైన నూతన అన్న ప్రసాద భవనాన్ని ఆదివారం వెంకట్రావ్, భవన దాత అనంత కోటి రాజ్ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నూతన భవనం అందుబాటులోకి రావడంతో ప్రతినిత్యం సుమారు 2000 మంది భక్తులకు అన్నప్రసాదాన్ని నిరాటంకంగా పంపిణీ చేయనున్నామని అన్నారు.ఈ భవనాన్ని అన్ని హంగులతో సకల సౌకర్యాలతో నిర్మించామని తెలిపారు. ఈ భవనం అందుబాటులోకి రావడంతో యాదగిరిగుట్టకు వచ్చే భక్తులందరికీ స్వామి వారి అన్నప్రసాదాన్ని అందించే వెసులుబాటు కలుగుతుందని అన్నారు.ఇందుకు



సహకరించిన డోనర్ అనంతరాజు కోటిని అభినందిస్తున్నామని ఈవో అన్నారు. ఇలాంటి దాతలు మరింత మంది ముందుకు వచ్చి దేవస్థాన అభివృద్ధిలో భాగస్వాములు కావాలని దేవస్థానం వంశపారంపర్య ధర్మకర్త నరసింహమూర్తి అన్నారు. ఈ సందర్భంగా నూతన భవనంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నప్రసాద భవనాన్ని ప్రారంభించారు.



అనంతరం భక్తులకు పెద్ద ఎత్తున స్వామివారి అన్న ప్రసాదాన్ని పంపిణీ చేశారు. దేవస్థానం అధికారులు సిబ్బంది వివిధ విభాగాల వారు, జర్నలిస్టులు అన్న ప్రసాదం స్వీకరించారు అనంతరం దాతను ఆలయ అధికారులు పూలమాలలు శాలువాలతో సత్కరించారు కార్యక్రమంలో ఆలయ అధికారులు సిబ్బంది పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దివ్య కళ్యాణ మహోత్సవం

.. రాజాపేట, నవంబర్ 30, ప్రభాతవార్త : మహిమాన్విత సుమారు 400 సంవత్సరాల చరిత్ర గల అతి పురాతన శ్రీ వేంకటేశ్వర స్వామి మఠం దేవాలయం జీర్ణోద్ధరణ మహా సంప్రోక్షణ, శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామివారి కల్యాణ మహోత్సవం అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా జరిగింది. ఆలయ వంశ పారంపర్య అర్చక స్వాములు మహంతు సత్యనారాయణ దాస్ వైష్ణవ్ రామేశ్వర్ దాస్ వైష్ణవ్, గౌరవ్ కార్యక్రమ నిర్వహణ అద్భుతంగా చేపట్టారు. కార్యనిర్వాకులు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ ఆధ్వర్యంలో అర్చక బృందం కళ్యాణ తంతు కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో సాంప్రదాయంగా నిర్వహించగా వేలాదిమంది భక్తులు పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమం సందర్భంగా ఆలయాన్ని కల్యాణం మంటప ప్రదేశాన్ని పూలమాలలు పచ్చని తోరణాలతో అందంగా అలంకరించారు.

మొదటగా వంశపారంపర్య అర్చక స్వాముల నివాస గృహం నుండి శ్రీ స్వామివారి ఎదుర్కోలు మహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. గోల్కొండకు చెందిన మహిళా బృందం ఏకరూప దుస్తులతో కోలాట భజన చేస్తూ స్వామివారి పల్లకముందు నృత్యం చేసి స్వాగతం పలుకగా, ప్రత్యేక నాదస్వర బృందం స్వామివారికి కీర్తనలతో కార్యక్రమంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. స్వామివారి పల్లకిని మోస్తున్న భక్తజనం భజనలు చేస్తూ సంకీర్తనలతో తమ భక్తిని చాటుకున్నారు. ఈ సందర్భంగా శ్రీ వెంకటేశ్వర స్వామి వారి నామ



జపంతో గ్రామమంతా మార్మోగింది. ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన మంటపంలో స్వామి అమ్మవార్ల కళ్యాణాన్ని అద్భుతంగా నిర్వహించగా వేలాదిమంది భక్తులు పాల్గొని జన్మ ధన్యమైందని సంతోషం వ్యక్తం చేశారు. కార్యక్రమం సందర్భంగా ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య దాతలు పలువురు ప్రముఖులు మహిళలు భక్తులు, జై శ్రీమన్నారాయణ భక్త బృందం పాల్గొన్నారు.

స్వామివారి కళ్యాణ తంతు లో అతి ముఖ్య ఘట్టాలైన పాణిగ్రహణం, జంధ్యోపవేతం, జీలకర్ర బెల్లం, మాంగల్య ధారణ, తలంబ్రాలు, వడి బియ్యం కార్యక్రమాలను అర్చకులు రామన్న వంతులు భక్తులకు వివరించారు. అనంతరం మహదాశీర్వచనం తీర్థప్రసాద వితరణ జరిగింది. వేలాదిమంది భక్తులకు అన్నప్రసాద్ వితరణ కార్యక్రమాన్ని ఆలయ వంశపారంపర్య అర్చక స్వాములు నిర్వహించారు. ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యను పూర్ణకుంభంతో స్వాగతం పలికి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో గోత్రనామార్చనలు చేసిన రామకృష్ణ శర్మ ఎమ్మెల్యే ను ఆశీర్వచనం చేశారు. దాతలకు కృతజ్ఞతలు చెప్పిన ఆలయ



నిర్వాహకులు శాలువాతో అభిషేక లడ్డు ప్రసాదంతో సత్కరించారు. ఆలయ చరిత్రలో మునుపెన్నడు జరగని విధంగా శ్రీ స్వామి వారి కళ్యాణ మహోత్సవం రమనీయంగా జరగడం వేలాదిమంది అధిక సంఖ్యలో భక్తులు పాల్గొనడం విశేషం.

సరిగ్గా 300 రోజులు మూడు నామాల స్వామివారి ఆలయ జీర్ణోద్ధరణ పునర్నిర్మాణం కావడం స్వామివారి సంకల్పం మేనని వారి ఆశీస్సులతోనే మరో నాలుగు తరాలపాటు ఆలయం మరింత దేదీప్యమానంగా వెలిగేలా నిర్మాణం జరిగిందని పాల్గొన్న భక్తులు సంతోషం వ్యక్తం చేశారు. ఆలయ పునర్నిర్మాణ కార్యక్రమంలో రాజాపేటకు చెందిన మహంత్ సత్యనారాయణ దాస్ చిన్ననాటి ప్రాణ స్నేహితులు ముఖ్యంగా బుడమ సత్యనారాయణ, బీర్ల శ్రీనివాసులు, గాండ్ల నర్సింగరావు లు కృషి చేశారు. గ్రామ అభివృద్ధి ప్రజల ఆరోగ్యం సంక్షేమం కోసం కార్యక్రమాలను నిర్వహిస్తూ ఆలయ పునర్నిర్మాణం చేసినట్లు సత్యనారాయణ దాస్ మహంత్ చెప్పారు.

# ఆలేరులో జోరుగా నామినేషన్లు

## ఆలేరు లో సర్పంచ్ కు 112.... వార్డులకు 379.



...ఆలేరు, నవంబర్ 30,ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర 2వ సాధారణ గ్రామపంచాయతీ ఎన్నికల్లో భాగంగా ఆలేరు మండలంలో 16 గ్రామపంచాయతీలో గాను, 140 వార్డు సభ్యుల గాను జోరుగా నామినేషన్లు దాఖలు అయ్యాయి. మూడు రోజుల నామినేషన్ల స్వీకరణ ప్రక్రియలో చివరి రోజు శనివారం రాత్రి వరకు నామినేషన్ల స్వీకరణ సాగింది. 112 సర్పంచ్ స్థానాలకు నామినేషన్లు రాగా 379 వార్డు స్థానాలకు దరఖాస్తులు వచ్చాయని రిటర్నింగ్ అధికారులు తెలిపారు. నామినేషన్ల స్వీకరణ కోసం నాలుగు క్లస్టర్లను ఏర్పాటు చేశారు. నాలుగు క్లస్టర్లలో పోటాపోటీగా సర్పంచ్ స్థానాలకు, వార్డు సభ్యుల స్థానాలకు, నామినేషన్ దాఖలు చేశారు. గుండ్లగూడెం క్లస్టర్లో శ్రీనివాస పురం సర్పంచ్ 5,వార్డు సభ్యులు 19,గుండ్ల గూడెం సర్పంచ్ 5,వార్డు సభ్యులు 28,పటేల్ గూడెం సర్పంచ్ 12,వార్డు సభ్యులు 24,కంది కడ్డ తండా సర్పంచ్ 7,వార్డు సభ్యులు 15,శారజీపేట క్లస్టర్ లో శారజీపేట సర్పంచ్ 9,వార్డు సభ్యులు 30,గొలనుకొండ సర్పంచ్ 11,వార్డు సభ్యులు 25,టంగుటూరు సర్పంచ్ 8,వార్డు సభ్యులు 27,తూర్పుగూడెం 4,వార్డు సభ్యులు 23,కొల్లూరు క్లస్టర్ లో కొల్లూరు సర్పంచ్ 5,వార్డు సభ్యులు 23,మందనపల్లి సర్పంచ్ 2,వార్డు సభ్యులు 17,సాయిగూడెం సర్పంచ్ 5,వార్డు సభ్యులు 21,శర్బన పురం సర్పంచ్ 8,వార్డు సభ్యులు 13,కొలనుపాక క్లస్టర్ లో కొలనుపాక 9,వార్డు సభ్యులు 57,రాఘవాపురం సర్పంచ్ 8,వార్డు సభ్యులు 23,భైరాంనగర్ సర్పంచ్ 5,వార్డు సభ్యులు 16, అర్ధరాత్రి 11 గంటల వరకు జోరుగా నామినేషన్ దాఖలు చేశారు. వివరాలను ఎంపీడీవో సత్య ఆంజనేయ ప్రసాద్ తెలిపారు

# తుర్కపల్లి మండలంలో 901 నామినేషన్ల దాఖలు

తుర్కపల్లి, నవంబర్ 30 ప్రభాతవార్త

తుర్కపల్లి మండలంలో రెండవ సాధారణ గ్రామపంచాయతీ ఎన్నికల్లో భాగంగా 27 ,28,29 తేదీల్లో మూడు రోజులు పాటు 91 నామినేషన్లు దాఖలైనట్లు ఎన్నికల మండల అధికారి, అడిషనల్ డీఆర్డీఓ గుర్రం సురేష్ ఆదివారం తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో 33 గ్రామపంచాయతీ సర్పంచులకు గాను 227 నామినేషన్లు ,266 వార్డు మెంబర్లకు గాను 674 నామినేషన్లు వచ్చినట్లు తెలిపారు.ఆదివారం రోజున అన్ని గ్రామాల్లో నామినేషన్ల పరిశీలన నిర్వహిస్తున్నట్లు తెలిపారు

# యాదగిరిగుట్ట పరిధిలో వాహనాల తనిఖీ

యాదగిరిగుట్ట, నవంబర్ 30,ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న గ్రామపంచాయతీ ఎలక్షన్ ల సందర్భంగా ఎలక్షన్ కోడ్ సంబంధించి, యాదగిరిగుట్ట పోలీస్ స్టేషన్ పరిధిలో ఏసిపి శ్రీనివాస్ నాయుడు



ఆధ్వర్యంలో వాహనాల తనిఖీ లు నిర్వహించారు. అదేవిధంగా పోలీసు సిబ్బంది ప్రతి ఒక్క వాహనాని క్షుణ్ణంగా తనిఖీ చేసారు. ఈ తనిఖీ లో ఏసిపి శ్రీనివాస్ నాయుడు, సీ ఐ భాస్కర్,ఇతర పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మద్యం విక్రయిస్తున్న వ్యక్తి పై కేసు

రాజాపేట నవంబర్ 30 ప్రభాతవార్త

రాజాపేటకు చెందిన ఓ వ్యక్తి ఎన్నికల కోడ్ ను ఉల్లంఘిస్తూ ఇంటి ముందు మద్యం విక్రయిస్తుండగా పట్టుకున్న పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు. అతని నుండి12మద్యం బాటిల్లను స్వాధీనం చేసుకున్నారు.

# గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యం..

.ఆలేరు, నవంబర్ 30,ప్రభాతవార్త

వంగపల్లి రైల్వే స్టేషన్ ఆలేరు రైల్వే స్టేషన్ మధ్యలో గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభించిందని భువనగిరి రైల్వే హెడ్ కానిస్టేబుల్ జె. కృష్ణారావు తెలిపారు. రైల్వే మార్గమధ్యలో కిలోమీటర్. 253/2224 దిగువ రైలు బండి క్రింద జారిపడి మగ వ్యక్తి వయసు 45 సంవత్సరం లు మరణించి ఉంటాడని నిర్ధారణకు వచ్చారు. అతని ఆచూకీ గురించి ఒంటిపైన వైట్ కలర్ చెక్స్ కలిగిన షర్ట్ నీలం కలర్ జీన్స్ ప్యాంటు కలిగి ఉన్నాడు. మెడలో నల్లని దారంతో తాయిత కలదు. తెల్లని నల్లని గడ్డం మీసాలు వెంట్రుకలు కలిగి ఉన్నాయని చెప్పారు. మృతదేహం భువనగిరి ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీ గదిలో భద్రపరిచామని అన్నారు. ఆచూకీ తెలిసినవారు భువనగిరి రైల్వే హెడ్ కానిస్టేబుల్ జె. కృష్ణారావు మొబైల్. 9848222169 8712568454 సంప్రదించాలని కోరారు.

# అయ్యప్ప భక్తులకు ఎన్నారై శ్రీధర్ సంధ్య దంపతుల అల్పాహార పంపిణీ

రాజాపేట, నవంబర్ 30, ప్రభాతవార్త :



ఎన్నారై నార్ల సంధ్య శ్రీధర్ దంపతులు హైదరాబాదులోని బైరామల్ గూడా అయ్యప్ప వాలధారణ భక్తులకు అల్పాహారం అందజేసి తమ భక్తిని చాటుకున్నారు. బైరామల్ గూడా పోచమ్మ తల్లి ఆలయంలో అయ్యప్ప భక్తులకు అల్పాహారం అందజేయగా ఆలయ నిర్వాహకులు మహేందర్ రెడ్డి సహకారం అందజేశారు. రావి శంకర్ నాగమణి, ఉప్పల మనీష్ కుటుంబ సభ్యులు సహకారం చేసి పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. అంతకుముందు అయ్యప్ప స్వామి వారి పూజ జరిగింది.

# కాంగ్రెస్ ప్రభుత్వం కల్లుగీత కార్మికులకు ఇచ్చిన హామీలు అమలు చెయ్యాలి

కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎం.వి రమ

సూర్యాపేట టౌన్, నవంబర్ 30, ప్రభాతవార్త:

కల్లుగీత కార్మికుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్ లో 5000 కోట్ల రూపాయలు కేటాయించాలని కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు ఎం.వి రమణ బెల్లంకొండ వెంకటేశ్వర్లు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని అంతటి విజయ్ ఫంక్షన్ హాల్( వర్రిల్లి బుచ్చి రాములు నగర్ )లో గత మూడు రోజులుగా జరుగుతున్న కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర 4వ మహా సభలు ఘనంగా ముగిశాయి. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం కల్లుగీత కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ డిసెంబర్ 20న రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన చేస్తామన్నారు. డిసెంబర్ 23న హైదరాబాద్ ఇందిరా పార్కు వద్ద వేలాదిమంది కల్లుగీత కార్మికులతో మహా ధర్నా



చేపడతామన్నారు. ప్రభుత్వం దిగి రాకుంటే అసెంబ్లీని ముట్టడి చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఎల్గూరి గోవింద్, బూడిద గోపి, మడ్డి అంజిబాబు, ఉయ్యాల నగేష్, గుణగంటి కృష్ణ, నోముల వెంకన్న, వల్లపు దాసు సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు...

## దిత్వా తుఫాన్ 1వ తేది సాయంత్రానికి జిల్లాలో ప్రభావం చూపే అవకాశం ఉంది

కష్టపడి పండించిన పంట నీటి పాలు కావొద్దు, రైతుల కష్టం వృధా కావోద్దు.వరి ధాన్యం ఆరబోసిన రైతులు టార్పాలిన్స్,పట్టాలతో,కప్పుకోవాలి.

.కె.నరసింహ,ఎస్పి.

సూర్యాపేట ,నవంబర్ 30, ప్రభాతవార్త:

దిత్వా తుఫాన్ ప్రభావంతో సూర్యాపేట జిల్లా వ్యాప్తంగా 1వ తేది సాయంత్రానికి జిల్లాలో ప్రభావం చూపి భారి వర్షాలు పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ సూచించినది ఈ మేరకు సూర్యాపేట జిల్లాకు ఆరెంజ్ అలర్ట్,ప్రకటించడం జరిగింది. కావున ప్రజలు, రైతులు అప్రమత్తంగా ఉండాలి అత్యవసరమైతే తప్ప బయటకు రాకూడదని, రైతుల కష్టం వృధా కావొద్దు ఆరుగాలం పండించిన పంట, వరి ధాన్యం తడవకుండా జాగ్రత్తలు పడాలి అని ఎస్పీ నరసింహ విజ్ఞప్తి చేశారు. జిల్లా పోలీస్ శాఖ అంత అప్రమత్తంగా ఉన్నారు, సెలవులు రద్దుచేసి విధుల్లో నియమించడం జరిగిందని తెలిపారు. ప్రమాదాలు స్థలాలు నాళాలు, వంతెనలు, కల్వర్ట ల వద్ద పికెట్ ఏర్పాటు చేశాము. వరద నీరు వంతెనలపై నుండి ప్రవహిస్తే వాహనాలతో వంతెనలు దాటవద్దు అని కోరారు. ప్రజలు పోలీసు వారి సూచనలు పాటించాలి. అత్యవసర సమయంలో డయల్ 100, సూర్యాపేట పోలీస్ కంట్రోల్ రూమ్ కు 8712686026 ఫోన్ చేయాలి, అని సూచించారు.



# మిర్యాలగూడ మండలంలో 21 సర్పంచుల నామినేషన్ దాఖలు

జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

. సూర్యాపేట, నవంబర్30, ప్రభాతవార్త:

మండల పరిధిలోని ఇమాంపేట గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన నామినేషన్ కేంద్రంలో నామినేషన్ ల ప్రొసీజర్ ని ప్రక్రియను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. తదుపరి మునగాల, నడిగూడెం గ్రామపంచాయతీ కార్యాలయంలలో ఏర్పాటు చేసిన రెండో విడత గ్రామపంచాయతీ సర్పంచులు, వార్డు మెంబర్ల ఎన్నిక నిమిత్తం ఏర్పాటు చేసిన నామినేషన్ స్వీకరణ కేంద్రాలను ఆదివారం కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పెనపహాడ్, చివ్వేంల, మోతే, మునగాల, నడిగూడెం, కోదాడ, చిలుకూరు, అనంతగిరి మండలాల్లో లోని 181 గ్రామ పంచాయతీలు, 1628 వార్డు సభ్యులకి నేటి నుండి డిసెంబర్ రెండవ తేదీ వరకు 49 నామినేషన్ కేంద్రాలలో రెండో విడత ద్వారా నామినేషన్ స్వీకరించడం జరుగుతుందని అధికారులు అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారుజిల్లాలో ఎన్నికలు పారదర్శకంగా,నిష్పక్షపాతంగా జరిగే విధంగా అధికారులు ప్రజాప్రతినిధులు



ప్రజలు సహకరించాలని కోరారు.కలెక్టర్ ఆర్డీఓ సూర్యనారాయణ, ఎంపిడిఓలు బాలకృష్ణ,రమేష్ దీన్ దయాల్, మాల్సూర్ నాయక్, ఆర్ ఓ లు తదితరులు ఉన్నారు.

## యుద్ధభేరికి తరలిన బీసీ నాయకులు

మిర్యాలగూడ, నవంబర్ 30 ప్రభాతవార్త




విద్యా ఉద్యోగ రాజకీయ రంగాల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని మిర్యాలగూడ బీసీ సంఘాల ప్రతినిధులు డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆదివారం హైదరాబాదు ఇందిరాపార్క్ వద్ద నిర్వహించిన బీసీల రాజకీయ యుద్ధభేరికి మిర్యాలగూడ పట్టణం నుండి బీసీ సంఘాల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో తరలివెళ్లారు. రాబోయే ఎన్నికల్లో బీసీలు సంఘటితమై రిజర్వేషన్ల అమల్లో మోసగించిన పాలకుల తీరును ఎండగట్టాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా మహిళా కార్యదర్శి బంటు కవిత, బీసీ జేఏసీ కో కన్వీనర్ చేగొండి మురళీ యాదవ్, బీసీ జిల్లా నాయకులు కుంచెం రాజ్ కుమార్, వద్దిరాజు, గువ్వల రామకృష్ణ, బంటు సాయి, సత్య ప్రకాష్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచిగా గెలిపిస్తే రెండుసార్లు రెఫరండం కోరుతా



మిర్యాలగూడ, నవంబర్ 30 ప్రభాతవార్త

నన్ను సర్పంచ్ గా గెలిపిస్తే తన పాలనపై తానే రెండు సార్లు రెఫరెండం జరుపుతానని వెంకటాద్రిపాలెం సర్పంచ్ అభ్యర్థి అందుగుల నాగమ్మ ప్రకటించారు. ఆదివారం నామినేషన్ దాఖలు చేసిన అనంతరం ఆమె కర పత్రాలు ప్రదర్శించి మాట్లాడారు. ప్రజల ఆమోదం మేరకు అవినీతికి పాల్పడకుండా గ్రామంలో అభివృద్ధి పనులు చేపడుతానన్నారు. నిధుల ఖర్చు సుపరి పాలనపై ఐదేళ్ల పదవీకాలంలో ప్రతి రెండేండ్లకు ఒకసారి చొప్పున రెండుసార్లురెఫరండం కోరుతానని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు వల్లంపట్ల వెంకన్న, డివిజన్ అధ్యక్షులు ఆందుల సైదులు ఉన్నారు.




## తుంగతుర్తి మండలంలో సర్పంచ్ పదవికి 222 నామినేషన్లు

తుంగతుర్తి, నవంబర్ 30. ప్రభాతవా

తుంగతుర్తి మండలం లోని 24 గ్రామపంచాయతీలలో సర్పంచుల అభ్యర్థిత్వానికి 222 మంది అభ్యర్థులు ఎన్నికల బరిలో తమ నామినేషన్లు దాఖలు చేసినట్లు ఎంపీడీవో శేషు కుమార్ తెలిపారు. అన్నారం (10) బండ రామారం (8) బాపని బావి తండా (4) దేవుని గుట్ట తండా (9) గానుగు బండ (7) గొట్టిపర్తి (6) గుడి తండా(6) కరివిరాల (8) కాశి తండా (12) కేశవపురం (12) కొత్తగూడెం (8) మానాపురం (10) మంచి తండ (11) రామన్నగూడెం తండా (16) రావులపల్లి (14) రావులపల్లి ఎక్స్ రోడ్డు తండా (7) సంగం (11) సింగారం తండా (8) సూర్య తండ (7) తుంగతుర్తి (8) తూర్పు గూడెం (8) వెలుగుపల్లి (12) వెంపటి (13) ఈనెకుంట తండా(7) చొప్పున సర్పంచ్ అభ్యర్థులు ఆయా గ్రామాల్లో తమ నామినేషన్లను దాఖలు చేశారు. చాలామంది అభ్యర్థులు తమ నామినేషన్ పత్రాలను రెండు సెట్ల కంటే ఎక్కువగా దాఖలు చేశారు. డిసెంబర్ 3 తేదీ సాయంత్రం లోపు తమ నామినేషన్లను ఉపసంహరణ కు గడువు ఇస్తున్నట్లు తెలిపారు.

## 109 మంది అభ్యర్థులు బరిలో తిరుమలగిరి



నవంబర్ 30 ప్రభాతవార్త

తిరుమలగిరి మండలంలోని రెండవ సాధారణ గ్రామపంచాయతీ ఎన్నికలకు 16 గ్రామ పంచాయతీల లో సర్పంచ్ లకు 86 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారు వార్డుల వారిగా 132 వార్డులకు 278 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారు.

## గ్రామ పంచాయితీ ఎన్నికలకు నామినేషన్ల స్వీకరణ



మోతె, నవంబర్ 30 ప్రభాత వార్త

..డిసెంబర్ 14న జరగనున్న రెండవ విడత గ్రామ పంచాయితీ ఎన్నికల కోసం ఆదివారం నామినేషన్ స్వీకరణ ప్రక్రియ ప్రారంభమైంది. మండలంలోని 29 గ్రామ పంచాయితీలకు సర్పంచ్, వార్డు సభ్యుల పదవులకు అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు.రావిపహాడ్ క్లస్టర్ లోబుర్కచర్ల గ్రామం నుండి ఒకరు సర్పంచ్ నామినేషన్ దాఖలు చేశారు. అదే గ్రామంలో వార్డు మెంబర్ పదవి కోసం ఒకరు నామినేషన్ దాఖలు చేశారు.మోతె క్లస్టర్ లోరాఘవాపురం ఎక్స్ రోడ్డు గ్రామంలో సర్పంచ్ పదవికి ఇద్దరు అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు.సిరికొండ క్లస్టర్ లోసిరికొండ గ్రామంలో సర్పంచ్ పదవికి ఒక్కరు నామినేషన్ సమర్పించారు.తుమ్మగూడెం క్లస్టర్ లోనర్సింహపురం, నేరడవాయి గ్రామాల నుంచి ఇద్దరు సర్పంచ్ అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు.గోపతండ గ్రామం నుంచి కూడా ఇద్దరు సర్పంచ్ అభ్యర్థులు నామినేషన్ దాఖలు చేశారు.ఉర్లుగొండ క్లస్టర్ లోఇక్కడ సర్పంచ్ పదవికి ఒక్కరు నామినేషన్ దాఖలు చేసినట్లు అధికారులు తెలిపారు.మొత్తంగా మండలంలోని 29 పంచాయితీలకు ఇప్పటివరకు సర్పంచ్ పదవికి 9మంది, వార్డు మెంబర్గా ఒక్కరు నామినేషన్లు దాఖలు చేసినట్లు ఎన్నికల అధికారులు తెలిపారు.

# మలి విడతలో కొనసాగుతున్న నామినేషన్ల జోరు

**తొలి రోజు 150 సర్పంచ్ స్థానాలకు 110 నామినేషన్లు**

**13 32 వార్డు స్థానాలకు 166 నామినేషన్లు**

**నేడు భారీగా దాఖల కానున్న నామినేషన్ల పర్వం**

**యాదాద్రి భువనగిరి బ్యూరో, ప్రభాతవార్త:**

పల్లె ఎన్నికల రెండో విడత నోటిఫికేషన్ వెలువడిన తర్వాత జిల్లాలో నామినేషన్ల హోరు మరింత వేగం పుంజుకుంది. తొలి రోజు నుంచే అభ్యర్థుల రద్దీ దర్శనమిస్తుండగా, మంగళవారం నాటికి ఈ జోరు మరింతగా పెరిగింది.నామినేషన్లు ఊపందుకున్న తొలి రోజు..జిల్లా వ్యాప్తంగా 150 సర్పంచ్ స్థానాలకు 110 నామినేషన్లు దాఖలయ్యాయి. గ్రామాల్లో సమీకరణాలు మారుతుండటంతో అనూహ్యంగా పలువురు కొత్త ఆశావాహులు రంగంలోకి దిగారు.ఇదే సమయంలో 2వ విడత ఎన్నికల జరుగుతున్న 5 మండలాల పరిధిలోని 150 గ్రామపంచాయతీ సర్పంచ్ లకు గాను 110 నామినేషన్లు వాటి పరిధిలోని1332 వార్డు స్థానాల గాను ఆదివారం 126 నామినేషన్లు దాఖలు అయ్యాయి. ఇందులో భువనగిరి మండల పరిధిలోని 34 సర్పంచ్ స్థానాలకుగాను 31 నామినేషన్లు, 294 వార్డు స్థానాలకు గాను 64 నామినేషన్లు, బీబీనగర్ మండలంలో 34 సర్పంచ్ స్థానాలకు గాను 24 నామినేషన్లు ,284 వార్డు స్థానాలకు గాను 53 నామినేషన్లు ,పోచంపల్లి మండలంలో 21 గ్రామపంచాయతీ సర్పంచ్ ల కుగాను 15 నామినేషన్ లు,192 వార్డు స్థానాలకుగాను 24 నామినేషన్లు ,వలిగొండ మండల పరిధిలో 37 గ్రామ పంచాయతీల కు గాను 17 సర్పంచ్ నామినేషన్ లు,330 వార్డు స్థానాలకుగాను 14 నామినేషన్లు ,రామన్నపేట మండలంలో 24 గ్రామపంచాయతీ సర్పంచ్ స్థానాలకు గాను 23 నామినేషన్లు, 232 వార్డు స్థానాలకు గాను 11 నామినేషన్ ల చొప్పున ఆదివారం అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు . రెండో విడత ఎన్నికల నిర్వహణలో భాగంగా తొలి రోజు 150 సర్పంచ్ స్థానాలకు గాను 110 నామినేషన్లు, 13 32 వార్డు స్థానాలకు గాను166 నామినేషన్లు దాఖలు అయ్యాయి .నామినేషన్లు సమర్పించబడటం రాజకీయ పార్టీలు, స్వతంత్ర అభ్యర్థుల మధ్య నెలకొన్న పోటీ తీవ్రతను వెల్లడిస్తోంది.పార్టీ పరంగా టికెట్ల కేటాయింపులో స్పష్టత రావడంతో స్థానిక నేతలు నేడు భారీగా అనుచరులతో కలిసి నామినేషన్లను దాఖలు చేసేందుకు సిద్ధమవుతున్నారు. ఎన్నికల ప్రక్రియను ప్రశాంతంగా కొనసాగేందుకు పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాట్లు పూర్తి చేశారు. నామినేషన్ ప్రక్రియలో గందరగోళం చోటుచేసుకోకుండాపోలీసుల ప్రత్యేక పహారా నడుమ కార్యాలయాల వద్ద బ్యారికేడ్లు ఏర్పాట్లు చేశారు.రాజకీయ సమీకరణాలు రోజురోజుకు జిల్లాలో వేగంగా మారుతున్నాయి.సర్పంచ్ స్థానాల్లో మహిళలు, యువత గణనీయంగా ముందుకు రావటం గమనార్హం. చాలా గ్రామాల్లో గత ఎన్నికల కంటే ఈసారి పోటీ మరింత కఠినంగా ఉండనుందనే సంకేతాలు స్పష్టంగా కన్పిస్తున్నాయి.పార్టీ నేతలు గ్రామాల్లో రోజంతా సదస్సులతో, ముఖ్య నేతలమధ్య చర్చలతో అభ్యర్థుల ఎంపికను ఖరారు చేస్తుండగా, నామినేషన్ల వేగం చివరి రెండురోజుల్లో పీక్‌కు చేరే అవకాశముంది.నేడు దాఖలు కానున్న నామినేషన్లు సంఖ్య పెరిగే అవకాశంపై అధికారులు, రాజకీయ వర్గాలు నిశితంగా గమనిస్తున్నాయి.

## స్క్రూటీలో ఒకటి సర్పంచ్ ,13 వార్డు స్థానాల నామినేషన్లు తిరస్కరణ

**153సర్పంచుల స్థానాలకు 984 ,1286వార్డు స్థానాలకు 3292 నామినేషన్లు**

**యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త:**

శనివారం సాయంత్రం తొలివిడత నామినేషన్ల ఘట్టం యాదాద్రి భువనగిరి జిల్లాలో ముగిసింది . నేడు రెండో విడత నిర్వహించనున్న గ్రామపంచాయతీలకు నామినేషన్ల స్వీకరణ షెడ్యూల్ ను విడుదల చేశారు . ఇదిలా ఉంటే తొలి విడత ఎన్నికలు జరగనున్న యాదాద్రి భువనగిరి జిల్లాలోని ఆరు మండలాల్లో నామినేషన్ల స్వీకరణ చివరిరోజు సైతం పోటీ చేయాలనుకున్న అభ్యర్థులు పోటాపోటీగా శనివారం నామినేషన్లను దాఖలు చేశారు.

**చివరి రోజు అదే జోరు....**

యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలో తొలి విడత ఆరుమండలాల్లో ఎన్నికల నిర్వహణకు ఎన్నికల నోటిఫికేషన్ షెడ్యూల్విడుదల అయింది .తొలి విడత ఆలేరు మండలంలో16 గ్రామ పంచాయతీల గాను 112నామినేషన్లు,140 వార్డు స్థానాలకు గాను 379నామినేషన్లు,రాజాపేట మండలంలో 23 గ్రామ పంచాయతీలకుగాను 123 నామినేషన్లు, 206 వార్డు స్థానాలకు గాను 531నామినేషన్లు, యాదగిరిగుట్ట మండలంలో23 గ్రామపంచాయతీ సర్పంచ్ ఎన్నికలకు గాను 162నామినేషన్లు, 198 వార్డు స్థానాల గాను 577 నామినేషన్లు, ఆత్మకూరు మండలంలో 23గ్రామపంచాయతీ సర్పంచ్ స్థానాలకు గాను157నామినేషన్లు, 192 వార్డు స్థానాల గాను 470నామినేషన్లు, బొమ్మల రామారం మండలంలో35 గ్రామపంచాయతీ సర్పంచ్ స్థానాలకు గాను 206 నామినేషన్లు, 284 వార్డు స్థానాల గాను 661 నామినేషన్లు, తుర్కపల్లి మండలంలో 33గ్రామపంచాయతీ సర్పంచి ఎన్నికల కుగాను 224నామినేషన్లు, 266 వార్డు స్థానాల గాను 674నామినేషన్ల చొప్పున మొత్తం కలిపి 153 సర్పంచ్‌స్థానాలకు 984నామినేషన్ దాఖలుగాక అదే 1286వార్డు స్థానాల కు గాను 3292 నామినేషన్లు దాఖలు అయ్యాయి. ఇదిలా ఉండగా యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలంలోని మల్కాపురం గ్రామపంచాయతీలోని ఎనిమిదో వార్డుకు ఎవరు నామినేషన్ దాఖలు చేయలేదు. సదర్ వార్డు ఎస్టి జనరల్ కు రిజర్వు అయ్యింది. ఇదిలా ఉంటే తుర్కపల్లి మండలంలో ఒకటి సర్పంచ్ నామినేషన్ ,తొమ్మిది వార్డు స్థానాల నామినేషన్లు ,బొమ్మల రామ్నారమండలంలో వార్డు స్థానానికి దాఖలు చేసిన ఒకటి, ఆత్మకూరు మండలంలో వార్డు స్థానానికి నామినేషన్ దాఖలు చేసిన 2, యాదగిరిగుట్ట మండలంలో వార్డు స్థానానికి దాఖలు చేసిన నామినేషన్ ఒకటి నిబంధనలకు ప్రకారం నామినేషన్ దాఖలు చేయనందున ఎన్నికల అధికారుల పరిశీలనలో తిరస్కరణకు గురయ్యాయి.

## పత్తి కొనుగోలులో ప్రైవేటు దందా

**యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త :**

ప్రతి ఏడాది పత్తి సీజన్ మొదలవుతూనే మార్కెట్ల దగ్గర దళారుల ట్రక్కులు ఎక్కవటం, రైతుల క్యూలు లైన్లు పెరగడం, రేట్లపై వాదోపవాదాలు మొదలవటం సహజం. అయితే ఈసారి పరిస్థితి మరింత క్లిష్టం అయ్యింది. పత్తి కొనుగోలు కేంద్రాలు ప్రారంభమవకముందే ప్రైవేటు దందా గట్టెక్కింది. కొంతమంది దళారులు, కొర్రీలు అనుమతి లేని కొనుగోళ్ల పేరుతో రైతులపై ఒత్తిడి పెంచుతుండటం వ్యవసాయ కుటుంబాలను ఆర్థికంగా నలగదీస్తోంది.

**అన్నదాతలను వేటాడుతున్న సిసిఐ కొర్రీలు..**

సాధారణంగా కనీస మద్దతు ధర ప్రకారం కొనుగోళ్లు జరగాల్సిన చోట, ఈసారి అన్నదాతలకు అడుగడుగునా సిసిఐ కొర్రీలు తప్పడం లేదు .లోపాలు ఉన్నట్టు చెప్పి రైతుల పత్తిని తిరస్కరించే ఘటనలు ఎక్కువయ్యాయి.

**తేమ శాతం 12 శాతంకు మించినా పత్తి తిరస్కరణ..**

పత్తి నాణ్యత తగ్గిందని చెప్పి ధర తగ్గింపు,తేమ శాతం రావడంలేదనేఈ కారణాలతో రైతులు గంటల తరబడి కేంద్రాల వద్ద ఎదురు చూసి చివరకు రేటు పడిపోయేలోపే అమ్మేయాలనుకుంటూ ప్రైవేటు దందాకు గురవుతున్నారు.అమ్మకానికి తెచ్చిన పత్తిలో 8 నుంచి 12 శాతం వరకు తేఉంటేనే సీసీఐ సిబ్బంది కొనుగోలు చేస్తారు. 8 శాతం తేమ ఉంటేక్వింటా పత్తికి గరిష్టంగా రూ.8,100 చెల్లిస్తుండగా 12 శాతం తేఉన్న పత్తికి కనిష్టంగా రూ.7,689 మద్దతు ధరగా నిర్ణయించారు.కపాస్ యాప్లో సూచించిన రోజున రైతులు పత్తిని విక్రయానికితీసుకొస్తున్నారు. అక్కడి సీసీఐ సిబ్బంది తమ వద్ద ఉపకరణాలతో తేమ శాతాన్ని తనిఖీ చేస్తుండగా 12 శాతం కంటేఎక్కువ ఉంటే తిరస్కరిస్తూ మరో రోజు స్లాట్ బుక్ చేసుకోవాలనిసూచిస్తున్నారు. తేమపేరుతో మరోసారి రావాలనే సీసీఐ సిబ్బంది సూచనలు రైతులపాలిట గుదిబండగా మారుతున్నాయి.

**కపాస్ తో కర్షకులకు తప్పని కష్టాలు.**

.గతంలో జిన్నింగ్ మిల్లుల దగ్గర పత్తి కొనుగోలు కేంద్రాలు ఉండేవి.తమ సమీపంలో ఉన్న మిల్లులోనే కాకుండా రాష్ట్రంలో ఏ మిల్లుదగ్గర గల కొనుగోలు కేంద్రంలోనైనా అనుకూల సమయంలో వెళ్లిరైతులు పత్తిని అమ్ముకునేవారు. కానీ, ఈసారి కపాస్ యాప్‌ద్వారా పత్తి కొనుగోళ్లను సీసీఐ చేపట్టింది. పత్తి అమ్మే రైతులు ఈయాప్లో వివరాలు నమోదు చేస్తే.. ఏ రోజు, ఏ మిల్లువద్దపత్తిఅమ్మాలనేది యాపే సూచిస్తుంది. ఉదాహరణకు యాదాద్రి భువనగిరి జిల్లాగుండాల, అడ్డగుడూర్ ,మోత్కూర్ ప్రాంతానికి చెందిన రైతులు గతంలో సమీపంలోని మోత్కూరు, జనగామ, ఆత్మకూరు ప్రాంతాల్లోని జిన్నింగ్ మిల్లుకు వెళ్లివిక్రయించేవారు. ఈసారి ఈ ప్రాంత రైతులకు అటువంటి అవకాశాలు లేకుండా పోయాయి

**పెరిగినదళారుల దూకుడు.**

.మార్కెట్ యార్డులకు వచ్చేసరికి దళారులు పత్తి గింజలను సీదా ట్రక్కుల్లో లోడింగ్ చేస్తూ, రైతులకు గంటల తరబడి రేట్లపై మభ్య పెట్టే పరిస్థితి కొట్టొస్తోంది.రైతులను తక్కువ రేటుకు అమ్మేలా మధ్య దళారి వ్యాపారులు కొంతమంది సిసిఐ నిర్వాహకులతో కుమ్మక్కై కొనుగోలు కేంద్రాల్లో సవాలక్ష కొరివిలు పెడుతూ అడ్డికిపావు షేరు అమ్ముకునేలా వేధిస్తున్నారన్న ఆరోపణలు సైతం లేకపోలేదు. రైతులను ప్రైవేట్ కొనుగోలుదారుల వైపు నెట్టేస్తున్నాయని వ్యవసాయ సంఘాల ప్రతినిధులు అభిప్రాయపడుతున్నారు .కొంతమంది చౌకగా పత్తి కొని, దర్జాగా తమ వ్యాపారాలను కొనసాగిస్తున్నారన్న ఆరోపణలుసైతం లేకపోలేదు .మా కష్టానికి తగ్గరేటు రావడమే కష్టం మారిందని,రాత్రింబగళ్లు కష్టపడి పత్తి పండించాం,ఇప్పుడు అమ్మాలంటే ఒకరు తేమ ఎక్కువ అంటారు,కూడా రైతులను బానిసలుగా మార్చే ప్రమాదం ఉంది. అందుకే పత్తి మార్కెట్లలో జరిగే ప్రైవేటు దందాపై ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని,

## చౌటుప్పల్ వార్త



## బిజెపి గిరిజన మోర్చ మండల అధ్యక్షునిగా బానోతు వెంకన్న

**మోతె నవంబర్ 30 ప్రభాత వార్త.**



.బిజెపి గిరిజన మోర్చ మోతె మండల అధ్యక్షుడుగా బానోతు వెంకన్నను ఆదివారం బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి వంగవీటి శ్రీనివాస్ ఎన్నిక చేశారు.ఈ సందర్భంగా ఆయన ఆదివారం మండల కేంద్రంలో బిజెపి మండల పార్టీ ముఖ్య కార్యర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ డిశంబర్ 14న జరుగబోయో స్థానిక ఎన్నికల్లో బిజెపి అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. ప్రతి ఒక్కరు పార్టీ బలోపేతం కోసం పనిచేయాలన్నారు. అనంతరం పలువురు కార్యకర్తలను పార్టీలో చేర్చుకొని వారికి బిజెపి కండువ కప్పారు. ఈ కార్యక్రమంలో మోతె మండల స్థానిక ఎన్నికల ఇంచార్జి బొల్లిశెట్టి కృష్ణయ్య,బిజెపి జిల్లా కార్యదర్శి బానోతు శ్రీనునాయక్, మండల పార్టీ అధ్యక్షుడు భూక్య శంకర్ నాయక్, మండల ప్రధాన కార్యదర్శి పెరుగు మధు, కార్యదర్శులు సైదానాయక్, మైనంపాటి శ్రీనివాసరెడ్డి,ఉప్పుల రామచంద్రయ్య, కొడిసె వెంకన్న ,దామిడి గోపాల్ రెడ్డి, గట్టికొప్పుల వీరారెడ్డి, నాగం వెంకటేశ్వర్లు, శ్రీకాంత్, సైదిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## జాజిరెడ్డిగూడెంలో నామినేషన్ల పరిశీలన పూర్తి

**చెల్లుబాటైన 560 నామినేషన్లు**

**జాజిరెడ్డిగూడెం నవంబర్ 30 (ప్రభాత వార్త):**

స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో జాజిరెడ్డిగూడెం మండలంలో నామినేషన్ల పరిశీలన ప్రక్రియ శనివారం పూర్తయింది..మండల వ్యాప్తంగా మొత్తం 116 మంది సర్పంచ్ అభ్యర్థులు చెల్లుబాటైన నామినేషన్లు సమర్పించగా, ఒక్క నామినేషన్ కూడా తిరస్కరణకు గురికాలేదు.వార్డు సభ్యుల స్థానాలకు మొత్తం 444 నామినేషన్లు చెల్లుబాటైనవిగా తేలగా, 4 నామినేషన్లు తిరస్కరించినట్లు సంబంధిత అధికారులు వెల్లడించారు..ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా సాగేందుకు అధికారులు అవసరమైన చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు

## హోటల్, లాడ్జ కార్మికులకు పని భద్రత కల్పించాలి కనీస వేతనాలు అమలు చేయాలి

**నవంబర్ 30, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్**

:హన్మకొండ జిల్లాలో పనిచేస్తున్న లాడ్జ, హోటల్ కార్మికులకు కనీస వేతనాల అమలయ్యే విధంగా జిల్లా కార్మిక శాఖ అధికారులు చూడాలని సిఐటియు జిల్లా కార్యదర్శి రాగుల రమేష్ డిమాండ్ చేశారు. ఆదివారం హనుమకొండ లోని సుందరయ్య భవన్ లో శనిగరపు సంపత్ అధ్యక్షతన హోటల్ లాడ్జ కార్మికుల విస్తృత సమావేశం జరిగింది. ఈ సమావేశంలో రాగుల రమేష్ పాల్గొని మాట్లాడుతూ జిల్లాలో లాడ్జ, హోటల్స్, రెస్టారెంట్స్, ధాబా, బేకరీ లలో సుమారు 15 వేల మంది కార్మికులు పనిచేస్తున్నారని వీరికి కనీస వేతనాలు, ఈఎస్ఐ, పీఎఫ్, సౌకర్యం లేదని కార్మిక చట్టాలను అమలయ్యే విధంగా పర్యవేక్షణ చేసే లేబర్ అధికారులే కరువయ్యారని విమర్శించారు.. ఎనిమిది గంటలు పని చేయాల్సిన కార్మికులతో 12గంటలు పని చేయిస్తున్నారని, ఓవర్ డ్యూటీకి అదనపు వేతనం ఇవ్వడం లేదని వారాంతపు సెలవులు అమలు చేయకుండా 30 రోజుల పనిని హోటల్, లాడ్జి యాజమానివిధంగా చూడాలని మహిళా కార్మికులకు సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు

# గుట్టలో నేడు అయ్యప్ప స్వాముల మహా గిరి ప్రదక్షిణ

## 30 వేల మంది అయ్యప్పలు పాల్గొంటారని అంచనా .. యాదగిరిగుట్ట అయ్యప్ప సేవా సమితి ఆధ్వర్యంలో గిరి ప్రదక్షణ .. భారీ ఏర్పాట్లు చేస్తున్న యాదగిరిగుట్ట దేవస్థానం .. పలుచోట్ల అయ్యప్పల వాహనాల పార్కింగ్ ఏర్పాట్లు

**యాదగిరిగుట్ట, నవంబర్ 30 ప్రభాతవార్త:**

తెలంగాణ ప్రజల కొంగుబంగారంగా యాదగిరిగుట్టలో స్వయంభువుగా కొలువైన శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వారి కొండ చుట్టూ సోమవారం ప్రత్యేకంగా అయ్యప్ప స్వాములు తండోపతండాలుగా సామూహిక గిరి ప్రదక్షణ చేయనున్నారు. యాదగిరిగుట్ట అయ్యప్ప సేవా సమితి ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ మహా గిరి ప్రదక్షణకు శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం ప్రత్యేకంగా ఏర్పాట్లు చేసింది. ఉభయ తెలుగు రాష్ట్రాల నుంచి దాదాపు 20 నుంచి 30 వేల మంది అయ్యప్ప స్వాములు గిరిప్రదక్షిణలో పాల్గొంటారని అంచనా వేస్తున్నారు. కొండ దిగువన వైకుంఠ ద్వారం వద్ద ప్రత్యేకంగా ఉదయం ఐదు గంటలకు పూజలు చేసిన అనంతరం గిరి ప్రదక్షిణ ప్రారంభం అవుతుంది. రెండున్నర కిలోమీటర్ల గిరి ప్రదక్షణ అనంతరం మెట్ల ద్వారం గుండా అయ్యప్పలు తండోపతండాలుగా కొండపైకి చేరుకుంటారు. ఉదయం 7 గంటల నుంచి 9 గంటల వరకు ప్రత్యేకంగా అయ్యప్ప లకు శ్రీ స్వామి వారి గర్భాలయ దర్శనం చేయించనున్నారు. శ్రీ స్వామివారి లడ్డు ప్రసాదం అయ్యప్పలకు పంపిణీ చేయనున్నారు. అదేవిధంగా అన్నదానం ఏర్పాట్లు భారీగా చేస్తున్నారు. భారీ ఏర్పాట్లలో పోలీసు, ట్రాఫిక్ విభాగం పోలీసులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. శ్రీ స్వామివారి జన్మ నక్షత్రమైన స్వాతి సందర్భంగా వేలాది మంది భక్తులు గిరి ప్రదక్షిణ చేయడం సాధారణంగా మారింది. అయ్యప్ప సేవ సమితి ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ ప్రత్యేక గిరిప్రదక్షిణలో గురుస్వామి బ్రహ్మశ్రీ వెంకటేశ్వర శర్మ స్వామి పాల్గొంటున్నారు. వాహన పార్కింగ్ స్థలాలు ఇవే హైదరాబాద్ ,వరంగల్ వయా రాయగిరి నుండి వచ్చే వాహనాలు పార్కింగ్ ప్రదేశాలు.. ద్విచక్ర వాహనాలకు : 1)ప్రైమరీ స్కూల్ ,లక్ష్మీ టాకీస్(గుట్ట ఫ్లైఓవర్ పక్కన) 2) ఆర్టీసీ బస్టాండ్ లోపల 3) ఆర్టీసీ డిపో ఎదురుగా 4) నల్లచెరువు కెనాల్ పక్కన త్రి, ఫోర్ వీలర్ పార్కింగ్ స్థలాలు.1) టెంపుల్ పార్కింగ్ (ఆర్టీసీ బస్టాండ్ ఎదురుగా) 2) లక్ష్మీ నరసింహ టాకీస్ గ్రౌండ్ (నల్లచెరువు పక్కన) 3) హెచ్ పి పెట్రోల్ బంక్ వెను క4)ఎస్ ఎల్ ఎన్ ఎస్ ఫంక్షన్ హాల్ కీసర ,తుర్కపల్లి ,గజ్వేల్ వయా మల్లాపూర్ గుండా వచ్చే వాహనాలు, తులసి కాటేజ్ కాంప్లెక్స్, గౌడ సత్రం రాజాపేట ,ఆలేరు వయా వంగపల్లి గుండా వచ్చే వాహనాల పార్కింగ్ ప్రెసిడెన్షియల్ షూట్ గుండా హెలిప్యాడ్, గోశాల వరకు పార్కింగ్ చేసుకో వలసి ఉంటుంది.ప్రత్యేక గమనిక. 1) యాదాద్రి జిల్లా అయ్యప్ప స్వాములకు విజ్ఞప్తి. ఆంధ్ర తెలంగాణ నుండి వచ్చే అయ్యప్ప భక్తులకు పార్కింగ్ , గిరి ప్రదక్షిణ, దర్శనానికి మొదటి ప్రాధాన్యమిచ్చి వచ్చిన అయ్యప్ప అతిధులకు క్షేమంగా పంపించే బాధ్యత తీసుకోగలరు. యాదాద్రి జిల్లా అయ్యప్ప భక్తులు వాలంటీర్ గా పనిచేయగలరు. 2)అయ్యప్ప భక్తులందరూ పోలీసులకు సహకరించినట్లయితే ఈ కార్యక్రమం మరింత విజయవంతం అవుతుంది. అయ్యప్ప సేవ సమితి విజ్ఞప్తి ఉభయ తెలుగు రాష్ట్రాల నుంచి 30 వేల మంది అయ్యప్ప భక్తులు గిరి ప్రదక్షణలో పాల్గొన నున్న నేపథ్యంలో వివిధ ప్రాంతాల నుంచి వాహనాల ద్వారా వచ్చే అయ్యప్పలు తమకు కేటాయించిన పార్కింగ్ స్థలాలలో వాహనాలను నిలిపివేయాలని.. సంపూర్ణంగా ఆధ్యాత్మిక వాతావరణంలో గిరిప్రక్షణ కొనసాగేలా ప్రతి ఒక్కరు సహకరించాలని యాదగిరిగుట్ట అయ్యప్ప సేవా సమితి గురుస్వాములు సుడుగు శ్రీనివాస్ రెడ్డి, ఎరుకల అనిల్ కుమార్, ర్యాకల రాజు విజ్ఞప్తి చేశారు.

## బంగారిగడ్డ సర్పంచ్ ఏకగ్రీవంగా ఎన్నిక..

**చండూరు రూరల్,30నవంబర్,ప్రభాతవార్త:**



చండూరు మండలంలోగల బంగారుగడ్డ గ్రామ సర్పంచ్‌గా ఇండిపెండెంట్ అభ్యర్థి మహమ్మద్ సమీర ఖాసింను ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.73లక్షల రూపాయలకు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు గ్రామ ప్రజలు తెలిపారు.

## మండలంలో 1 సర్పంచ్, 9 వార్డు సభ్యుల నామినేషన్లు తిరస్కరణ

**తుర్కపల్లి ,నవంబర్ 30 ప్రభాతవా ర్త**

తుర్కపల్లి మండలంలో 1 సర్పంచ్, 9 వార్డు సభ్యుల నామినేషన్లను తిరస్కరించినట్లు మండల ఎన్నికల అధికారి, అడిషనల్ డిఆర్డిఓ గుర్రం సురేష్ తెలిపారు.. ఈ సందర్భంగా ఆయన వివరాలు తెలుపుతూ వేల్పు పల్లి గ్రామ సర్పంచ్ నామినేషన్ను, గంధ మల్ల నాలుగో వార్డులో రెండు నామినేషన్లు, పల్లెపహాడ్ ఐదో వార్డులో ఒక్క నామినేషన్, తిరుమలాపురం ఒకటో వార్డులో ఒక్క నామినేషన్, గోపాల్పూర్ ఐదో వార్డ్ లో ఒక్క నామినేషన్, చొక్లా తండా ఆరో వార్డులో ఒక నామినేషన్, పెద్దతండ 5వ వార్డులో ఒక నామినేషన్, ధర్మారం మూడో వార్డులో ఒక నామినేషన్, చిన్న లక్ష్మాపూర్ మూడో వార్డులో ఒక నామినేషన్ తిరస్కరించినట్లు తెలిపారు

## పెద్దవూరలో మొదటి రోజు 17 నామినేషన్లు

**పెద్దవూర,నవంబర్ 30 ప్రభాత వా ర్త**


మండలంలో సర్పంచ్ పదవులకు మెదటి రోజు ఆదివారం వివిధ పార్టీలకు చెందిన నాయకులు పాల్గొని నామినేషన్లు దాఖలు చేశారు. 28 గ్రామ పంచాయితీలకు గాను 17 మంది సర్పంచ్ పదవులకు, 244 వార్డు పదవులకుగాను 24 నామినేషన్లు దాఖలు చేసినట్లు ఎంపీడీవో ఉమాదేవి తెలిపారు.

# వామ్మో..సర్పంచ్..! పోటీకి ససేమిరా అంటున్న మాజీ సర్పంచులు.

## గ్రామాలలో పోటీకి ఆసక్తి చూపని యువకులు. పోటీ చేయొవద్దని వారిస్తున్న కుటుంబీకులు. సర్పంచ్ ఎన్నికల ఖర్చు రూ. లక్షలలోనే. బయట అప్పులు చేసి కట్టలేక లబోదిబో మంటున్న మాజీ సర్పంచులు

**. ఏన్కూరు, నవంబర్ 30, ప్రభాత వార్త :**

ఒకప్పుడు గ్రామ రాజకీయాలు..ఎంతో హుందాగా ఉండేవి.గ్రామ సర్పంచ్ అంటే.. గౌరవంగా ఉండేది.ప్రజల అవసరాల పరమావధిగా..నీతి నిజాయితీతో గ్రామ పాలన జరిగేది.మంచి అభ్యర్థిని చూసి..ఎన్నుకునే సంప్రదాయం ఉండేది.సాదాసీదాగా ఎన్నికలు జరిగేవి.హంగు ఆర్భాటాలు ఉండేవి కాదు. సర్పంచ్ ఎన్నికలలో రాజకీయ పార్టీల ప్రమేయం దూరం నుంచి ఉండేది.అభ్యర్థుల ఖరారు విషయంలో పార్టీలు పట్టించుకునేది కాదు.ఓట్ల కోసం తాయిలాలు ఉండేవి కాదు.ఇలా గ్రామాలలో స్వచ్ఛమైన పారదర్శకమైన రాజకీయాలు జరిగేవి. నేడు పరిస్థితులు తారు మారయ్యాయి.గ్రామాలలో రాజకీయం రంకెలేస్తుంది.రాజకీయ పార్టీలు తమ ఆధిపత్యం కోసం గ్రామాలలో చిచ్చు రేపుతున్నాయి.ప్రశాంత మైన పల్లెల్లో మంటలు పుట్టిస్తున్నాయి.పదవుల కోసం ఎంతకైనా పోరాడుతున్నారు.ఖర్చుకు వెనుకాడడం లేదు.బయట నుంచి అప్పులు చేసి కొంప కొల్లేరు చేసుకుంటున్నారు..ఆధిపత్య ధోరణి ఆర్థిక కష్టాలని తెచ్చిపెడుతుంది.ఐదేళ్ల పదవి కోసం..ఆస్తులు అమ్ముకునే స్థాయికి చేరుకుంటున్నారు.ఇలా దాదాపు గత పదిహేను ఏళ్లుగా..పల్లె రాజకీయాలు భ్రష్టు పట్టిపోతున్నాయి.గ్రామానికి ప్రథమ పౌరునిగా దక్కాల్సిన గౌరవం..రాజకీయ కొట్లాటలతో దిగజారిపోతుంది.ఇటీవల పదవి వ్యామోహము పెరిగిపోయింది.సర్పంచ్ పదవి కోసం రూ.లక్షల్లో ఖర్చు పెడుతున్నారు.మేజ ర్ గ్రామపంచాయతీలలో రూ.కోటి రూపాయలు వరకు ఖర్చు చేస్తున్నారు. గత ఎన్నికల వరకు ఉన్న ట్రెండ్ కాస్త మారినట్లు కనిపిస్తుంది.కాస్ట్లీ ఎలక్షన్ కావడంతో పోటీచేయడానికి భయపడుతున్నారు. పోటీలో దిగితే అప్పుల పాలే...! గత పర్యాయం సర్పంచిగా పోటీ చేసి గెలుపొందిన అనేక మంది అప్పుల పా లయ్యారు.నేటికీ అప్పుల ఊబిలో నుంచి ఇంకా తీరుకోవడం లేదు.సర్పంచ్ గా గ్రామాలలో చేసిన అభివృద్ధి పనులకు నిధులురాక..బయట నుంచి తెచ్చి న అప్పులకు వడ్డీలు తోడై ఆగాధనలో కూరుకు పోయారు.జిల్లా వ్యాప్తంగా మాజీ సర్పంచులు కొందరు అప్పులు తీర్చలేక ప్రైవేటుగా పనులలో అష్ట క ష్టాలు పడుతూ లబోదిబోమంటున్నారు.ఇలా 80 శాతం పైగా మాజీ సర్పం చులు ఆర్థికంగా నష్టపోయిన వారే.దీంతో మాజీ సర్పంచులు ఈసారి ఎన్నిక లలో పోటీకి దూరంగానే ఉంటున్నారు.రిజర్వేషన్ లు కొంతమందికి కలిసి వ చ్చినప్పటికీ పాత అప్పులు ఒకవైపు..ప్రభుత్వ సహకారం లేకపోవడం మరో వైపుతో..ఇక సర్పంచ్ పదవి వద్దు బాబు..అంటూ నిట్టూర్పు నిడుస్తున్నారు. కుటుంబ సభ్యులు కూడా సర్పంచ్ పదవికి పోటీ చేయవద్దని ఒత్తిడి వారిపై తెస్తున్నారు.దీంతో మాజీ సర్పంచులు దాదాపు ఎక్కువ మంది రాజకీయాలకు స్వస్తి చెప్పి సొంత పనుల్లో పడిపోతున్నారు.సర్పంచ్ ఎన్నికలలో రూ.లక్షలలో ఖర్చు.. సర్పంచ్ ఎన్నికలు అంటే ఆషామాషి కాదు.రాజకీయ పార్టీలు తమ అస్తిత్వం కోసం గ్రామాలలోని అమాయకులను బలి పశువులుగా నిలబడుతున్నాయి. తమ మద్దతు ఉంటుందంటూ చెబుతూనే రూ.లక్షలుఖర్చు చేయిస్తున్నాయి. ఇలాంటి రాజకీయ గుర్తులు లేకుండా..పార్టీల బీఫాంలో లేకుండా స్వతంత్రు లుగా అభ్యర్థులు పోటీ చేస్తారు.తెర వెనక మాత్రం తమ పార్టీ అభ్యర్థి అం టూ ప్రచారాలు చేసుకుంటారు.రంగంలో దిగాక ఇక గెలుపు కోసం అప్పులు చేసి ఖర్చు చేస్తారు.అతి చిన్న గ్రామంలో కూడా రూ.20 లక్షల నుంచి రూ.4 0 లక్షలు



వర కు ఖర్చు చేస్తున్నారంటే.. ఎన్నికలు ఎంత కాస్ట్లీగా మారాయో స్పష్టమవుతుంది.ఇక పెద్ద మేజర్ గ్రామపంచాయతీలో రూ.కోటి రూపాయలకు పైగా వరకు ఖర్చు చేస్తున్నారని సమాచారం.వచ్చే ఆదాయం ఏమీ లేనప్పటికీ..తమ ఆర్భాటాలను ప్రదర్శించుకునేందుకు భారీ ఖర్చులు చేసి కుదేలు అవుతున్నారు.ఒక్కసారి గెలుపొందిన సర్పంచ్..మరోసారి గెలుపొందడం అనేది అరుదుగా జరుగుతుంది.సర్పంచ్ పదవి కాలం పూర్తయిన తర్వాత ఏరాజకీయ పార్టీ కూడా ప్రాధాన్యత ఇవ్వదు.అలాంటి పదవి కోసం డబ్బులు కుమ్మరిస్తున్నారు.ఇది ఇలా ఉంటే సర్పంచ్ గా గెలుపొందిన తర్వాత గ్రామంలో తమ హోదా చూపించుకునేందుకు రూ.లక్షల్లో విలువైన కారు కొనడము..రోజు విందు వినోదాలు..ఇలా లెక్కలేని ఖర్చులతో ఐదేళ్లలో లేవలేని స్థితిలో అప్పులు పెరిగిపోతుంటాయి.గ్రామాలలో ఇలా సర్పంచులుగా పోటీ చే సి నేడు పని పాట లేకుండా ఆర్థికంగా నష్టపోయిన వారిని చూసి..యువత కూడా పోటీకి ముందుగా రావడం లేదు. ఖర్చులపై నియంత్రణ రేఖ గీసిన ఎ న్నికల కమిషన్ ఆవైపు దృష్టి పెట్టడం లేదు.అభ్యర్థులు చూపే కాకి లెక్కలే ని జమని నమ్మేస్తుందని తెలుస్తోంది.ప్రజలలో చైతన్యం వస్తేనే..మళ్లీ అలనాటి స్ఫూర్తినిచ్చే రోజులు వచ్చేది..భావితరాల తలరాత మారేది..ఓటు కోసం ఇ చ్చే నోటు కోసం ఆశపడడం మానేసి..నీతి నిజాయితీ గల వ్యక్తిని ఎన్నుకుం టేనే గ్రామాలలో సామరస్యం..సత్ఫలితాలు వెల్లివిరుస్తుంటాయి.ఓటును అమ్ముకోకుండా..నిజాయితీగా ఓటు వేసి ప్రజాస్వామ్యాన్ని కాపాడవలసిన బాధ్యత ఓటర్లుగా మీదే.

## కాంగ్రెస్ పార్టీతో జనసేన పొత్తు

**దమ్మపేట రూరల్ నవంబర్ 30 ప్రభాతవార్త**

పంచాయతీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీతో జనసేన పార్టీ కలిసి పోటీ చేస్తుందని జనసేన పార్టీ మండల అధ్యక్షుడు ఎస్.కె రెహమాన్ తెలియజేశారు. జనసేన పార్టీ ఒంటరిగా పోటీ చేస్తే ప్రతిపక్ష పార్టీకి అవకాశం కల్పించినట్టు అవుతుం దని, అధికార పార్టీ కాంగ్రెస్ పార్టీ తో కలిసి ఓటు బ్యాంకు చీలకుండా పొత్తు లో వెళుతున్నామని తెలియజేశారు. జనసేన అభ్యర్థులను కాంగ్రెస్ పార్టీ సహకారంతో కలిసి గెలుపే లక్ష్యంగా పనిచేస్తామని తెలిపారు.

## నామినేషన్ సెంటర్ల పరిశీలన

**దమ్మపేట రూరల్ నవంబర్ 30 ప్రభాతవార్త :**

దమ్మపేట మండల పరిధిలోని 31 గ్రామపంచాయతీల నామినేషన్ సెంటర్లను 10 ఏర్పాటు చేశారు. వాటిని స్థానిక ఎంపీడీవో రవీందర్ రెడ్డి ,స్థానిక ఎస్సై సాయి కిషోర్ రెడ్డి ఆదివారం పరిశీలించారు. నామినేషన్ సెంటర్లలో పనిచేస్తున్న సిబ్బందికి పలు సూచనలు చేశారు.

## సర్పంచ్ అభ్యర్థిని నామినేషన్ దాఖలు

:దమ్మపేట గ్రామపంచాయతీ అభ్యర్థినిగా బిఆర్ఎస్ తరఫున పోటీ చేస్తున్న దారా రోహిణి, ఎనిమిదవ వార్డు అభ్యర్థిగా పోటీ చేస్తున్న సున్నం శ్రీను ఆదివారం తమ నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు.

# గ్రామాలలో బెల్ట్ షాపుల జోరు

.పట్టించుకోని అధికారులు
..24 గంటలు మద్యం అందుబాటులోకి



..తిరుమలగిరి నవంబర్ 30 ప్రభాతవార్త

సాధారణంగా ఎన్నికల సమయంలో రాష్ట్ర ప్రభుత్వం గ్రామాలలో ఎక్కడ కూడా బెల్ట్ షాప్ లు ఉండవద్దని ఆదేశాలు ఉన్నప్పటికీ గ్రామాలలో మాత్రం 24 గంటలు మద్యం అందుబాటులో ఉంటున్నది మద్యం అందుబాటులో ఉండడం వలన గ్రామాలలో ఘర్షణలు అవుతాయని ప్రభుత్వం నిషేధిస్తుంది. కానీ తుంగతుర్తి నియోజకవర్గం లో ఎక్సైజ్ శాఖ అధికారులు నిమ్మకు నీరెత్తినట్టుగా ఉండడంతో 24 గంటలు మద్యం అందుబాటులో ఉన్నది . బెల్ట్ షాపులు 24 గంటలు తెరిచి ఉండడంతో ఎలక్షన్ల సమయంలో విచ్చలవిడిగా మద్యాన్ని సేవించి పార్టీ నాయకులు కార్యకర్తలు ఘర్షణ పోవడానికి అవకాశం ఉంది. కొద్దిమంది అధికారులు చూసి చూడనట్టుగా వ్యవహరిస్తుండడంతో బెల్ట్ షాప్ యజమానులు విచ్చలవిడిగా మద్యం అమ్ముతున్నారు కొన్ని చోట్ల నామమాత్రంగా తనిఖీలు చేసి కేసులు చేస్తున్నారు. మద్యం దుకాణాలలో బెల్టు నిర్వాహకులు ఎంఆర్పి ధర కొనుగోలు చేసి గ్రామాలలో ఒక్కో బీరుకో 30 రూపాయలు నుండి 50 రూపాయలు ఒక్కో క్వార్టర్ కు 50 రూపాయలు చొప్పున అదనంగా వసూలు చేస్తున్నారు దీంతో మద్యం ప్రియులపై ఆర్థిక భారం పడుతోంది ఇప్పటికైనా అధికారులు ఉన్నతాధికారులు స్పందించి ఎన్నికల సమయంలో బెల్ట్ షాపులను మూసివేయించాలని నియోజకవర్గ ప్రజలు కోరుతున్నారు ఈ నియోజకవర్గంలో మంచినీళ్లు దొరకక పోయినప్పటికీ మద్యం మాత్రం ఏ సమయానికైనా మద్యం ఏరులై పారుతుంది ఒక గ్రామంలో బెల్టు షాపులు 10 నుండి 20 వరకు బెల్టు షాపులు నిర్వహిస్తున్నారు. ఇదే కాకుండా దీంతోపాటు తండాలలో నాటు సారాను కూడా తయారు చేస్తున్నారని ఇక్కడ ప్రజలు ఆరోపిస్తున్నారు. ఎక్సైజ్ అధికారులు మామ మాత్రం తనిఖీలు చేస్తూ చూసి చూడనట్టుగా వ్యవహరిస్తున్నారని ఇక్కడ ప్రజలు ఆరోపిస్తున్నారు తిరుమలగిరి మండలం నాలుగు జిల్లాలకు సరిహద్దు కావడంతో ఇక్కడ నుండి నాటు సారా దానితోపాటు మద్యం పక్క జిల్లాలకు కూడా పోతుందని ఇక్కడ ప్రజలు ఆరోపిస్తున్నారు మద్యం ఏరులై పారుతున్న ఎక్సైజ్ అధికారులకు మరియు సివిల్ పోలీసులకు ఎన్నిసార్లు విన్నవించుకున్న పట్టించుకునే అధికారులు లేరని ఈ నియోజకవర్గ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఇప్పటికైనా స్పందించి జిల్లా అధికారులు మద్యంపై కట్టడి చేయాలని అధికారులను ప్రజలు కోరుతున్నారు.

# ఎన్నికల ప్రవర్తన నియమావళి ప్రతి ఒక్కరూ పాటించాలి

జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

. సూర్యాపేట, నవంబర్30, ప్రభాతవార్త:

మండల పరిధిలోని ఇమాంపేట గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన నామినేషన్ కేంద్రంలో నామినేషన్ ల స్క్రూటి ని ప్రక్రియను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. తదుపరి మునగాల, నడిగూడెం గ్రామపంచాయతీ కార్యాలయంలలో ఏర్పాటు చేసిన రెండో విడత గ్రామపంచాయతీ సర్పంచులు, వార్డు మెంబర్ల ఎన్నిక నిమిత్తం ఏర్పాటు చేసిన నామినేషన్ స్వీకరణ కేంద్రాలను ఆదివారం కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పెనపహాడ్, చివ్వేంల, మోతే, మునగాల, నడిగూడెం, కోదాడ, చిలుకూరు, అనంతగిరి మండలాల్లో లోని 181 గ్రామ పంచాయతీలు, 1628 వార్డు సభ్యులకి నేటి నుండి డిసెంబర్ రెండవ తేదీ వరకు 49 నామినేషన్ కేంద్రాలలో రెండో విడత ద్వారా నామినేషన్ స్వీకరించడం జరుగుతుందని అధికారులు అన్ని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారుజిల్లాలో ఎన్నికలు



పారదర్శకంగా,నిష్పక్షపాతంగా జరిగే విధంగా అధికారులు ప్రజాప్రతినిధులు ప్రజలు సహకరించాలని కోరారు.కలెక్టర్ ఆర్డీఓ సూర్యనారాయణ, ఎంపిడిఓలు బాలకృష్ణ,రమేష్ దీన్ దయాల్, మాల్సుర్ నాయక్, ఆర్ ఓ లు తదితరులు ఉన్నారు.

# అభ్యర్థుల వివరాలను క్షుణ్ణంగా పరిశీలించాలి

జిల్లా కలెక్టర్ హనుమంతరావు

రామన్నపేట, నవంబర్ 30 ప్రభాతవా

నామినేషన్ల స్వీకరణ లో బాగంగా అభ్యర్థుల వివరాలను క్షుణ్ణంగా పరిశీలించాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. ఆదివారం గ్రామపంచాయతీ ఎన్నికల పేజ్2 లో భాగంగా రామన్నపేట మండలం ఇంద్రపాలనగరం క్లస్టర్, రామన్నపేట మండల కేంద్రంలో నామినేషన్ ప్రక్రియను వారు పరిశీలించారు వారు పరిశీలించి మాట్లాడారు.ఇప్పటివరకు ఎంతమంది నామినేషన్ పత్రాలు తీసుకెళ్లారని అడిగి తెలుసుకున్నారు.ఈ రోజు ఏమైనా నామినేషన్లు వచ్చాయా అని అడిగారు.నామినేషన్ వేసే ముందు హెల్ప్ డెస్క్ లో నామినేషన్ పత్రాలను పరిశీలించాలని సూచించారు. అభ్యర్థులు అన్ని వివరాలు నమోదు చేశారో లేదో ఒకటికి రెండు సార్లు చెక్ చేసుకోవాలన్నారు. నామినేషన్ల స్వీకరణలో



ఎలాంటి తప్పిదాలకు తావు లేకుండా స్వీకరించాలని, ఎన్నికల విధులు ప్రతి అధికారి బాధ్యతతో విధులు నిర్వహించాలన్నారు. నామినేషన్ స్వీకరణలో ఎటువంటి ఇబ్బందులు లేకుండా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలన్నారు.కలెక్టర్ వెంట స్థానిక తాసిల్దార్ లాల్ బహదూర్, ఎం.పీ.డీ.వో రాములు సంబంధిత అధికారులు ఉన్నారు.

## వైన్ షాప్ ఏర్పాటు నిరసిస్తూ రోడ్డు ఎక్కిన కాలనీవాసులు.

మిర్యాలగూడ,నవంబర్ 30. ప్రభాసవార్త:.

మిర్యాలగూడ పట్టణంలోని నందిపాడు బైపాస్ చౌరస్తా ( బ్లాక్ స్పాట్) జో న్ లో ఏర్పాటు చేసిన వైన్ షాప్ ని వెంటనే తొలగించాలంటూ స్థానిక శరణ్య గ్రీన్ హోమ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు ఆదివారం రోడ్డెక్కారు. వివరాలు ఇలా ఉన్నాయి. రాష్ట్రములోనే ప్రమాదాల నమోదులో రెండవ స్థానంలో ఉన్న ఈ జోన్ లో పరిధిలో శరణ్య గ్రీన్ హోమ్స్ గే టెడ్ కమ్యూనిటీ లో సుమారు 130 కుటుంబాలు నివాసం ఉంటున్నాయని అక్కడ వైన్ షాప్ ఏర్పాటు చేయడం పట్ల గతంలోని స్థానిక ఎమ్మెల్యే బి ఎల్ ఆర్ తో పాటు ఆబ్కా రి శాఖ అధికారులకు, మున్సిపల్ కమిషనర్ కు వినతి పత్రాలు అందజేసినప్పటికీ తమ విన్నపాన్ని పరిగణలోకి తీసుకోకుండా వైన్ షాప్ ఏర్పాటు చేయడం అందులో సరుకు దిగుమతి చేయడం పట్ల కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేశారు. దీనిని నిరసిస్తూ అద్దంకి నార్కట్ ప ల్లి జాతీయ రహదారిపై కాలనీకి చెందిన సుమారు వందమంది చిన్నారులు కుటుంబ సభ్యులు రోడ్డెక్కి ధర్నా చేశారు. దీంతో వందలాది వాహనాలు రోడ్డుపై నిలవడంతో ట్రాఫిక్ కు అంతరాయం ఏర్పడింది. సమాచారం అందుకున్న పోలీసులు అక్కడికి చేరుకొని నిరసనకారులకు నచ్చజెప్పడంతో ధర్నాని విరమించారు.

## 40 మంది బైండవర్




మోతె, నవంబర్ 30 ప్రభాత వార్త.

.2025 గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో మండలంలోని పలు గ్రామాలకు చెందిన ట్రబుల్ మాంగర్స్, రౌడీ షీటర్లు, సస్పెక్ట్ షీటర్లు సహా 40 మందిని ఆదివారం సిఐ రామకృష్ణారెడ్డి స్థానిక తహశీల్దార్ వెంకన్న ముందు బైండవర్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బైండోవర్ ఉల్లంఘించి చట్టానికి ఎదురు తిరిగి గ్రామాలలో గొడవలు సృష్టిస్తే వారికి 2 లక్షల రూపాయల జరిమానా లేదా 6నెలల జైలు శిక్ష విధిస్తామని హెచ్చరించారు.గ్రామాల్లో శాంతి భద్రతలకు ప్రజలు సహకరించాలని కోరారు. ఆయన వెంట ఎస్సై అజయ్ కుమార్,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

# పంచాయతీ పోరు

## లెక్కింపులో అభ్యర్థులకు సమాన ఓట్లు వస్తే?

చిట్యాల రూరల్, నవంబర్ 30, ప్రభాతవార్త

: పంచాయతీ ఎన్నికల ఓట్ల లెక్కింపులో ఇద్దరు అభ్యర్థులకు సమానంగా ఓట్లు వచ్చిన పరిస్థితి ఏర్పడినప్పుడు, రాజ్యాంగంలోని ప్రజాప్రతినిధ్య చట్టంలోని సెక్షన్ 102 ప్రకారం ఎన్నికల కమిషన్ ప్రత్యేక ప్రక్రియను చేపడుతుంది.

### లాటరీనే నిర్ణయాత్మకం..

. సరి సమాన ఓట్లు వచ్చిన ఇద్దరి అభ్యర్థుల పేర్లను సమాన పరిమాణం, రంగు కలిగిన ఐదేసి చీటీలపై ఆర్వో రాసి వాటిని మడిచి గుర్తించకుండా కలిపి లాటరీ రూపంలో ఒక చీటీని డ్రా తీస్తారు. ఆ చీటీలో ఎవరి పేరైతే వస్తుందో.. ఆ అభ్యర్థికి ఒక అదనపు ఓటు వచ్చినట్లుగా పరిగణించి గెలుపొందినట్లుగా ప్రకటిస్తారు. ముగ్గురికి సమాన ఓట్లు అయితే? ఒకవేళ ముగ్గురు లేదా అంతకంటే ఎక్కువ మంది అభ్యర్థులకు సమాన ఓట్లు వచ్చిన సంఘటనలో, దానికి సంబంధించిన ప్రక్రియపై రాజ్యాంగంలో స్పష్టంగా లేదు. స్థానిక ఎన్నికల అధికారుల మార్గదర్శకత్వంలో అప్పటి పరిస్థితులకు అనుగుణంగా నిర్ణయం తీసుకునే అవకాశం ఉంటుంది.

విలేకరులు కావలెను

ప్రముఖ తెలుగు జాతీయ దిన పత్రిక వార్త లో
పనిచేయుటకు ఈ కింది సెంటర్‌లో
అనుభవం కలిగిన విలేకరులు కావలెను.
అనుభవం కలిగిన వారికి మొదటి ప్రాధాన్యత

నల్లగొండ జిల్లా : దేవరకొండ, మునుగోడు, కేతుపల్లి, శాలిగౌరారం, నల్లగొండ, కన్నెగల్,
సూర్యాపేట జిల్లా : పెన్‌పహాడ్, అనంతగిరి, పాలకవీడు, ఆత్మకూర్ ఎస్

వార్త

సంప్రదించ వలసిన చిరునామా
జె. వెంకట రత్నం
రీజినల్ మేనేజర్
సెల్ : 8008003364